ANDHRA JYOTI Vijayawada, Regd. No. H. 543

ఉదయం ★★ Telephone 1343

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

120980

చందా రేట్లు

| | ఏజెంట్ ద్వారా రు. న.పై. | పోస్టుద్వారా రు. న.పై |
|---|---|---|
| ఒక మాసానికి | 3-25 | 3-75 |
| మూడు మాసాలకు | 9-50 | 11-25 |
| ఆరు మాసాలకు | 19-00 | 22-50 |
| సంవత్సరానికి | 38-00 | 45-00 |

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ.2.

సంపుటి 6 :: సంచిక 194 || విజయవాడ, జనవరి 16, 1966 ఆదివారం || 8 పేజీలు :: 15 పైసలు

### దొంగను పట్టియిచ్చిన రేడియో

న్యూకాజిల్, జనవరి 15—
ఇక్కడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారంపై ఒక వ్యక్తి తీసుకువెడుతున్న చేతి పెట్టెలో నుంచి ఆకస్మికంగా సంగీతం విన వచ్చింది. అతడు వెంటనే దాన్ని అక్కడే పారవేసి, కాలికిబుద్ధిచెప్పాడు తీరా విచారిస్తే, అతడు పెట్టెను ఒకషాపులో తస్కరించాడని, దానిలో నిర్ణీత వేళ కాలానికిపాటలు పాడే రేడియో వున్నదని తెలిసింది తర్వాత అతడిని పట్టుకున్నారు

## కాంగ్రెసు పార్లమెంటరీపార్టీకి కొత్త నాయకత్వం

# శ్రీమతి ఇందిరాగాంధీ తప్పక ఎన్నిక కాగల సూచన

## తాను పోటీనుంచి విరమించబోవడంలేదని శ్రీ మురార్జీ ప్రకటన

శాంతివనంవద్ద శ్మశానవాటికలో శ్రీ శాస్త్రి చితివద్ద నిలబడి ఆయన పెద్ద కుమారుడు శ్రీ హరికిషన్ అంతిమ సంస్కారం చేస్తున్న దృశ్యం

## శ్రీమతి ఇందిరను సమర్థించడానికి పెక్కు రాష్ట్రాల నిర్ణయం

### 19వ తేదీ ఉదయం 11 గంటలకు పార్టీ సభ్యుల సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 15—
పెక్కు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నేడిక్కడ సమావేశమై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి అభ్యర్థిగా నిలబడాలని శ్రీమతి ఇందిరా గాంధీని కోరాలనిపించేదిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు సూచించాలని నిర్ణయించారు.

ముఖ్యమంత్రుల పనుపున తనతో చర్చలకు వచ్చిన శ్రీ అతుల్యఘోష్‌తో మంతనాల అనంతరం శ్రీ మురార్జీదేశాయ్ నేడు విలేకరులతో ప్రసంగిస్తూ పోటీచేయాలన్న తన నిర్ణయంలో ఎటువంటి మార్పు రాకపోగా తన నిర్ణయం పరిపక్వత బలపడిందని అన్నారు

శ్రీ శాస్త్రి సానంలో కొత్తనాయకుని ఎన్నికకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఈ నెల 19 వ తేదీన జరగాలని కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ నిన్న నిర్ణయించింది.

ఏకగ్రీవంగా కొత్త నాయకుని ఎన్నికకు కృషి జరుగుతున్నా, ఇప్పటి సూచనలనుబట్టి మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయీకీ, శ్రీమతి ఇందిరా గాంధీకీ మధ్య పోట జరగవచ్చునని పార్టీవర్గాలవారు భావిస్తున్నారు.

నేడు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో శ్రీయుతులు వి. వి. నాయక్, కాను బ్రహ్మానందరెడ్డి, నిజలింగప్ప, డి. పి. మిశ్రా, సాదిక్, మోహన్‌లాల్ సుఖాడియా, భక్తవత్సలం వున్నారు.

అస్సాం తరఫున శ్రీ డి. కె. దామువా, పశ్చిమబెంగాల్ అహమ్మద్‌లు పాల్గొన్నారు. శ్రీ కె. బి. సాహే సమావేశంలో కొంతసేపు వున్నారు.

సమావేశానంతరం తమ నిర్ణయాన్ని తెలపనిదై ముఖ్యమంత్రులు కాంగ్రెస్ అధ్యక్షుని ఇంటికి వెళ్ళారు.

కేంద్ర ఆహార, వ్యవసాయపు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, పంజాబు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా నాయకుని ఎన్నిక విషయమై నిన్న శ్రీ డి. పి. మిశ్రాతో చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది

అయితే వారు నేటి ముఖ్యమంత్రుల సమావేశానికి రాలేదు. వారు రాజధానిలో లేరు.

### పార్లమెంటరీ పార్టీ సమావేశం

స్వర్గీయ శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి స్థానంలో కొత్త నాయకుని ఎన్నుకొనడానికై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ప్రత్యేక సమావేశం ఈ నెల 19వ తేదీ బుధవారంనాడు జరుగుతుంది. ఈ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అధ్యక్షత వహిస్తారు.

నిన్న యిక్కడ కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశమై ఈ నిర్ణయం తీసుకుంది.

ఈ లోగా పార్టీ సభ్యులతోను, రాష్ట్రాల ముఖ్య మంత్రులతోను సంప్రతింపులు జరపడం ద్వారా ఏకగ్రీవంగా నాయకుని ఎన్నిక జరిపించడానికి కాంగ్రెసు అధిష్ఠానవర్గం కృషి చేయాలని కూడా వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

నిన్నటి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశానికి శ్రీ కామరాజ్‌తో పాటు ప్రధాన మంత్రి శ్రీ నందా, ఇతర వర్కింగ్‌కమిటీ సభ్యులు, రాష్ట్రాల ముఖ్య మంత్రులు, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్‌విప్ శ్రీ సత్యనారాయణ సిన్హా, పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ సురేంద్ర మోహన్‌ఘోష్, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, పార్టీ కార్యదర్శులు శ్రీ విభూతి మిశ్రా, శ్రీ కె. సి. పంత్, శ్రీ శ్రీరామిరెడ్డి మరియు హాజరైనారు.

ప్రత్యేకాహ్వానితులుగా శ్రీయుతులు యు. ఎన్. ఢేబర్, సి. సుబ్రహ్మణ్యం, పి. కె. కృష్ణమేనన్, టి. టి. కృష్ణమాచారి హాజరయ్యారు.

సుమారు గంటసేపు జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశం తర్వాత శ్రీ కామరాజ్ పత్రికలవారితో మాట్లాడుతూ ఏకగ్రీవంగా నాయకుని ఎన్నిక జరిపించడానికి తమ శక్తి మేరకు యత్నించగలమన్నారు.

నాయకత్వానికి అభ్యర్థులలో ఒకరుగా పేరు వినవస్తున్న శ్రీ మురార్జీదేశాయీతో మాట్లాడుతూ, ఏకగ్రీవంగా నాయకుని ఎన్నికకు కాకుండా కృషిచేయగలమని, అయినా పోటీ తప్పనిసరిగా కనిపిస్తున్నదని అన్నారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. యస్. ఎన్ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నిక జరిపించడానికి కాంగ్రెస్ (మిగతా 7 వ పేజీలో)

### వ్యాఖ్యానానికి శ్రీమతి ఇందిర వైముఖ్యం

న్యూఢిల్లీ, జనవరి 16— కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి తనపేరు ప్రతిపాదించాలని ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయించినట్లు తాను విన్నానని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి సాయంత్రం ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

ఈ దశలో తాను వ్యాఖ్యానించలేనని ఆమె అన్నారు.

ముఖ్యమంత్రుల నిర్ణయాన్ని మీకు ఎవరు తెలియజేశారని ప్రశ్నించగా "పి. టి. ఐ." అని శ్రీమతి ఇందిర పైకనే సమాధానమిచ్చారు.

మరికొన్ని ప్రశ్నలకు ఆమె సమాధానమిస్తూ ప్రధాని నందా టెలిఫోన్‌లో తనతో మాట్లాడుతూ సందేశాలు తెలియజేశారని కూడా అన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధీని నేడు శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ వై. బి. చవాన్‌లు కలుసుకుని సంభాషణలు జరిపారు.

శ్రీమతి ఇందిరాగాంధీ అభ్యర్థిత్వాన్ని గట్టిగా బలపరుచుతున్న వారిలో శ్రీ చవాన్ ముఖ్యులు.

### ఢిల్లీలో ఆఫ్ఘన్ రాయబారి నిర్యాణం

#### హృద్రోగంతో శుక్రవారం ఉదయం

న్యూఢిల్లీ, జనవరి 15— ఇండియాలో ఆఫ్ఘన్ రాయబారి శ్రీ మహ్మద్ కబీర్‌లుదిన్ నిన్న ఉదయం ఇక్కడ ఎయిమ్స్ భారత వైద్య శాస్త్ర అధ్యయన సంస్థలో హృద్రోగంతో మరణించారు.

ఆయన వయస్సు 55 సంవత్సరాలు. 12 రోజుల క్రితం ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. ఆయనకు భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలున్నారు సంవత్సరం పైగా ఇక్కడ రాయబారిగా వున్నారు.

## శ్రీత్యాగి రాజీనామా: రాష్ట్రపతి ఆమోదం

### తాష్కెంట్ ఒప్పందం మంచిచెడ్డలపై తనకు సందేహాలున్నట్టు మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 15—
తాష్కెంట్‌లో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం మంచిచెడ్డల పట్ల తనకు గల సందేహాలను పురస్కరించుకుని కేంద్ర పునరావాసశాఖ మంత్రిపదవికి శ్రీ మహావీర త్యాగి నిన్న రాజీనామా చేశారు.

శ్రీ త్యాగి రాజీనామాను రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు విచారణతో ఆమోదించారు.

అంతకుముందు రాజీనామా ఆమోదాన్ని గురించి పట్టుపట్టవలదని శ్రీ నందా శ్రీ త్యాగికి ఒక లేఖలో కోరారు.

ఇప్పటి కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక ప్రభుత్వమని, తాష్కెంట్ ఒప్పందంపై అది ఆమోదముద్ర వేయడాన్ని శ్రీ త్యాగి వ్యతిరేకించారని తెలుస్తున్నది.

తాష్కెంట్ ఒప్పందం మంచి చెడ్డల పట్లనే త్యాగికి తీవ్రమైన సందేహాలున్నవనీ, ఈ దశలో ప్రస్తుత ప్రభుత్వం దానిని పరిశీలించరాదని ఆయన అభిప్రాయ పడుతున్నారని తెలియవచ్చింది.

కేంద్ర మంత్రివర్గం మొన్న, నిన్న రెండుసార్లు సమావేశమై చర్చల అనంతరం తాష్కెంట్ ఒప్పందానికి తన ఆమోదం తెలిపింది.

దానిపై శ్రీ త్యాగి నిన్న ప్రధాని నందాకు తన రాజీనామా సమర్పించారు

#### శ్రీ త్యాగికి నందా లేఖ

కేంద్రమంత్రిపదవికి శ్రీ మహావీరత్యాగి రాజీనామా చేయడం పట్ల ప్రధాని శ్రీ నందా శ్రీ తన అభ్యర్థాన్ని వెలిబుచ్చారు.

శ్రీ నందా త్యాగికి ఒకలేఖ వ్రాస్తూ రాజీనామాను ఆమోదించవలసిందని త్యాగి పట్టుపట్టరాదన్న అభావాన్ని వ్యక్తం చేసినట్టు నిన్న ప్రధాని మంత్రి సెక్రటేరియెట్ నుంచి వెలువడిన పత్రికా ప్రకటన పేర్కొన్నది.

తాష్కెంట్ ఒప్పందం జాతీయశ్రేయస్సు దృష్ట్యా జరిగినదని, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి కేంద్ర మంత్రివర్గం ఏకగ్రీవంగా యిచ్చిన సూచనలకు ఇది అనుగుణంగానే వున్నదని మంత్రి వర్గంలోని ఇతర సభ్యులందరు గుర్తించినట్లే శ్రీ త్యాగి కూడా గుర్తించగలరని తాను ఆశిస్తున్నట్టు నందా తన లేఖలో పేర్కొన్నారు.

తాష్కెంట్ ఒప్పందంలోని మంచి చెడ్డలను గురించి పూర్తిగా పరిశీలించకుండానే శ్రీ త్యాగి రాజీనామా చేశారన్న అభిప్రాయాన్ని నందా వెలిబుచ్చారు.

తన రాజీనామా పత్రాన్ని అందజేయడానికి ముందు శ్రీ త్యాగి ప్రధానమంత్రిని కలుసుకొని ఈ అంశంపై చర్చించారు.

తొందరపడి ఏ చర్యను గైకొనవలదని సందేహాల నివారణకై ఇంకా తనతో చర్చలు జరపవచ్చునని నందా శ్రీ త్యాగి సూచించినట్టు తెలుస్తున్నది

#### శ్రీ త్యాగి ప్రకటన

కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేసిన శ్రీ మహావీర త్యాగి నేడొక ప్రకటనచేస్తూ (మిగతా 1 వ పేజీలో)

### పైసా నిల్వచేయని లాల్ బహదూర్

న్యూఢిల్లీ, జనవరి 15 — శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఒక్క పైసా కూడా నిల్వచేసుకుండానే నిర్యాణం చెందారు.

ఆయనకు బ్యాంకులో ఏమీ డబ్బు లేదు సొంత ఇల్లుగాని, స్థలంగాని లేవు. అంటే అక్షరాల ఆయన తన కుటుంబ సభ్యులకు తల దాచుకొనడానికి ఆశ్రయంలేని వానిగా మిగిల్చి వెళ్ళిపోయారన్నమాట.

ఆయన పెద్దకుమారుడు శ్రీ హరికిషన్ ఒక్కడే ఆ కుటుంబంలో అర్జన పరుడు. ఆయన ఒక ఆటోమొబైల్ సంస్థలో సేల్సు మేనేజరుగా పనిచేస్తున్నారు.

శ్రీ శాస్త్రి కుటుంబంలో శ్రీమతి లలితా శాస్త్రి, ఆమె ముగ్గురు చిన్న కుమారులు, శ్రీ శాస్త్రి తల్లి, ఆయన వినతండ్రి కూడా వున్నారు.

## చిత్తశుద్ధితో తాష్కెంట్ ప్రకటన అమలుకు కృషి సాగించాలి"

### —పాక్ ప్రజలకు అయూబ్ ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 15—
తాష్కెంట్ ప్రకటనను అమలు జరిపే విషయంలో పాకిస్తాన్ ప్రజలు చిత్తశుద్ధితో పూర్తిగా అవసరమైనచర్యలు గైకొనాలని పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ విన్నకోరారు.

రేడియో పాకిస్తాన్‌నుంచి ఆయన ప్రసంగిస్తూ ఇండియా పాకిస్తాన్‌ల మధ్య సమస్యలు న్యాయసమ్మతమైన పద్ధతిలో పరిష్కారం కావడానికి కృషి జరగగలదన్న హామీ తనకు ఇవ్వబడినదని, ఈ కృషిని తాము పూర్తిగా సద్వినియోగం చేసుకొనడం అవసరమని అన్నారు.

తాష్కెంట్ ప్రకటన అమలుకు చిత్తశుద్ధితో చర్యదాలైగైకొంటే ఈ కృషి సత్ఫలితాల దీయగలదన్నారు

పాకిస్తాన్ ప్రజల నుద్దేశించి అయూబ్ ఖాన్ ఇంకా యిలా అన్నారు :

"తాష్కెంట్ సమావేశంలో కాశ్మీర్ సమస్య పరిష్కారమైనా పుంటే మీరంతా ఆ సమావేశ ఫలితాల పట్ల చాలా సంతోషించి వుండేవారు.

"అయితే ఇలాంటి చిక్కు సమస్యల అంత సులభంగా పరిష్కారం కాకూడవు. పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వం తగు చర్యలు గైకొనవలసివుంది.

"ప్రస్తుత పరిస్థితిని ఆసరాగా చూసుకొని దేశాన్ని తప్పుదారి పట్టించడానికి కొందరు యత్నిస్తున్నారు. అలాంటి వారి చర్యలపట్ల ప్రజలు అప్రమత్తంగావుండాలి.

"కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ అభిప్రాయానికి తాష్కెంట్ ప్రకటన ఏ విధంగాను అవరోధం కాదు. పైగా ఆ సమస్యా పరిష్కారానికి అది కొత్త అవకాశాలు కల్పిస్తుంది.

"తరతో కలసి నిర్యుద్ధసంధిపై సంతకం చేయవలసిందిగా భారత ప్రధాని నన్ను కోరారు. కాని కాశ్మీర్ సమస్య గౌరవ ప్రదంగాను, న్యాయసమ్మతంగాను పరిష్కారమైతే గాని శాశ్వతమైన నిర్యుద్ధ సంధిపై సంతకాలు చేయజాలమని స్పష్టంచేశాము.

"అయితే సమితి ప్రణాళికననుసరించి అంగీకరించిన ప్రకారం శాంతిని పరిరక్షించే తన బాధ్యతను నెరవేర్చడానికి పాకిస్తాన్ సిద్ధంగా వున్నదని మనం భారత ప్రధానికి తెలిపాము

ఈ బాధ్యతకు అర్థం జాతీయతంగా సమస్యల పరిష్కారానికి అవకాశాలున్నంత కాలం బలప్రయోగానికి దిగరాదన దే.

"కాశ్మీర్ సమస్య న్యాయసమ్మతంగా పరిష్కారమయితేనే శాంతి నెలకొనగలదని కూడా మనం ఆయనకు చెప్పాము.

"కాశ్మీర్ సమస్య పరిష్కారం కాకపోతే ఉభయదేశాలు యుద్ధ సన్నాహాలు చేసుకుంటూనే వుంటాయని, ఇందుకోసం వాటి వనరులన్నీ వృథాకాగలవని కూడా మనం వివరించాము.

"నా అభిప్రాయాలతో భారతప్రధాని ఏకీభవించారని నేను వ్యక్తిగతంగా భావిస్తున్నాను.

"అయితే ముందు ఉభయ దేశాల మధ్య మామూలు సంబంధాలు నెలకొల్పాలని. తర్వాత ముఖ్య సమస్యలనుగురించి చర్చించవచ్చునని భారతప్రధాని అన్నారు. ఉభయపక్షాలు (మిగతా 2 వ పేజీలో)

## నైజీరియాలో తిరుగుబాటు

### అధికారం సైన్యం హస్తగతం

లాగోస్, లాగోస్, జనవరి 16 — నైజీరియా రాజధాని లేగాస్‌లో సైన్యం నిన్న తిరుగుబాటు చేసి అధికారాన్ని హస్తగతం చేసుకున్నట్టు విశ్వసనీయంగా నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

నైజీరియా ప్రధాని సర్ అబూబకర్ తఫవాబలేవాను అరెస్టు చేశారని. ఒక ప్రభుత్వోన్నతాధికారిని హత్యచేశారని కూడా సమాచారం చేరింది.

దేశంలో ప్రాంతీయ ఎన్నికల సందర్భంలో అల్లర్లు చెలరేగి మొత్తం 150మంది మరణించారని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ప్రతినిధులు సభలో గత గురువారం నాడు ప్రకటించారు.

## ఉత్తరవియత్నాంకు మరింతగా రష్యా సహాయం

### శాంతి చర్చలపై హానోయ్‌కు పూర్తిసమర్థన

మాస్కో, నవరి 15—
అమెరికా "దురాక్రమణ"కు వ్యతిరేకంగా ఉత్తరవియత్నామ్‌ను పూర్తిగా బలపరచడానికి, అవసరమైన సహాయాన్ని అందించడానికి సోవియెట్ యూనియన్ నిశ్చయించినట్టు నిన్న రాత్రి సోవియెట్ ప్రభుత్వం ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది

శాంతి చర్చలకు ముందు వలెనే దక్షిణవియత్నాం నుంచి అమెరికా సేనలను ఉపసంహరించుకోవాలన్న సూచన సమేతంగా ఉత్తరవియత్నాం చతుస్సూత్ర ప్రణాళిక సమస్యా పరిష్కారానికి సరియైన ప్రాతిపదిక అని ఈ ప్రకటన వివరిస్తున్నది.

సోవియెట్‌యూనియన్ నుంచి ఉత్తరవియత్నామ్‌కు అవసరమైన సహాయ సహకారాలు అందించగలమని సోవియెట్ ప్రతినిధివర్గం హామీనిచ్చింది, క్రెమ్లిన్ అగ్రనాయకుడైన అలెగ్జాండర్ షెలిపిన్ నాయకత్వం వహించిన ఈ ప్రతినిధివర్గం హానోయ్ పర్యటన మొన్ననే సమాప్తమైనది.

పరస్పరగౌరవం వియత్నాం శాంతి చర్చలు ప్రారంభించడానికి ప్రెసిడెంట్ జాన్సన్ చేసిన సూచనలను సోవియెట్‌యూనియన్ బలపరుస్తున్న సూచన అధికార ప్రకటనలో కానరాలేదని మాస్కోపరిశీలకులు వ్యాఖ్యానించారు.

ఉత్తరవియత్నాం నాయకులతో జరిపిన చర్చలలో శ్రీ షెలిపిన్ మనవిజయాన్ని (మిగతా 7 వ పేజీలో)

1966 జనవరి 16 ఆదివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
పుష్య బహుళ దశమి
దశమి: మ॥ 1-04 విశాఖ : మ॥ 2-56
వర్జ్యం : రా॥ 7-10 నుంచి 8-23 వరకు

1966 జనవరి 17 సోమవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
పుష్య బహుళ ఏకాదశి
ఏకాదశి : మ॥ 1-56 అనూరాధ : సా॥ 4-22
వర్జ్యం : రా॥ 10-25 నుంచి 12-09 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

## అపశ్రుతి

ఏదో ఒక విశ్వాసాన్ని పురస్కరించుకుని మంత్రి పదవిని చేజేతులా వదలుకొనడం ఒక విశేషమే! అర్థించి, ఆశ్రయించి, ఆత్మాభిమానాన్ని చంపుకొని, మరి ఏమైనా సరే చేసి, మంత్రి పదవిని దక్కించుకొనడంకోసం ఎంత రెండరో తాపత్రయపడుతున్న ఈ రోజులలో ఒక విశ్వాసంకోసం దాన్ని త్యజించడం నిజంగానే ఒక పెద్ద విశేషం.

అయినా, శ్రీ మహావీర్ త్యాగి చర్యను మేము హర్షించలేము. మొత్తం ప్రపంచమే తాష్కెంట్‌నుంచి శాస్త్రి-అయూబ్‌లు చేసిన సంయుక్త ప్రకటనను ప్రశంసిస్తున్నది. అది వెళ్ళవలసిన మేరకు వెళ్ళలేదనడం నిజమే కావచ్చు. దాని ప్రకారం హాజీపీర్ కనుమ ప్రాంతంనుంచికూడా మన సేనలను ఉపసంహరించవలె ననడంకూడా నిజమే కావచ్చు. కాశ్మీర్‌లో ప్రవేశించిన దుండగులను పాకిస్తాన్ వెనుకకు రప్పించుకొనవలెనన్న షరతు దానిలో లేకపోవచ్చు.

అయినా, అంతర్జాతీయ రాయబారాల సందర్భంలో ఏ పక్షమైనా తాను కోరిన సమస్తాన్ని సాధించగలుగుతుందా? పట్టు పట్టవలసిన చోట పట్టు, విడుపు చూపవలసిన చోట విడుపు—ఈ వైఖరి అవలంబిస్తేనే ఈ రాయబారాలకు సాఫల్యం.

పాకిస్తాన్‌పై సైనిక విజయాన్ని మనం కోరడంలేదు; దాన్ని జయించాలనే వాంఛ మనకు ఏ కోశానా లేదు. దానితో శాంతిగా, సామరస్యపూర్వకంగా బ్రతకాలనే మనం అభిలషిస్తున్నాము. అయినప్పుడు మన దేశాల మధ్యగల వివాదాల పరిష్కారానికి బలప్రయోగాన్ని విసర్జించగలమన్న సంయుక్త ప్రకటన జరగడం మనం సంతోషించదగు విషయమే కాదా?

చిత్తశుద్ధితో పాకిస్తాన్ ఈ ప్రకటన చేసిందా? అయితే, నిర్యుద్ధ సంధికి సమ్మతించడానికి దానికి అభ్యంతరమేమిటి?—ఈ ప్రశ్నలను వేయవచ్చుననుకోండి. కాని, చిత్తశుద్ధి లేనప్పుడు అది నిర్యుద్ధ సంధినైనా ఉల్లంఘించలేదా? అయినప్పుడు తాష్కెంట్ ప్రకటన సందర్భంలో పాకిస్తాన్ చిత్తశుద్ధిని శంకించడం వల్ల కలిగే ప్రయోజన మేమిటి?

యుద్ధం ద్వారా కాశ్మీర్‌ను కబళించడానికి పాకిస్తాన్ రెండుసార్లు ప్రయత్నం చేసింది. కచ్ సరిహద్దు ప్రాంతాన్ని కైవసం చేసుకొనడానికి అది మరొక ప్రయత్నం జరిపింది. ఈ మూడింటిని నిరోధించగలిగిన మనం అవసరమైతే మరొకసారి మన సరిహద్దులను రక్షించుకొనలేమా? తిరిగి పాకిస్తాన్ సవాల్ చేయడమే జరిగితే ఎన్నటికీ మరపురాని గుణపాఠాన్ని దానికి నేర్పలేమా? ఈపాటి ఆత్మవిశ్వాసం మనకు లేకపోతే, మన స్వాతంత్ర్యాన్ని ఎంత కాలం మనం రక్షించుకోగలము?

పైగా, తాష్కెంట్ సంయుక్త ప్రకటన జరిగిన వెంటనే శ్రీ లాల్ బహదూర్ నిర్యాణం దానికి ఒక పవిత్రతను కూర్చిందనే చెప్పవచ్చు. ఈ పరిస్థితిలో దానికి వ్యతిరేకంగా సంచరించడం పాకిస్తాన్‌కైనా సాధ్యమా? చిత్తశుద్ధితో దాన్ని అమలుపరచడానికి పాక్ ప్రజలు కృషిచేయాలని నేడు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఒక ప్రత్యేక సందేశంద్వారా హెచ్చరించలేదా?

ఈ విషయాలన్నింటిని విడిచిపెట్టినా, తాష్కెంట్ ప్రకటన విషయమై తన కేవో గట్టి సందేహాలు కలవని చెప్పి, శ్రీ త్యాగి రాజీనామా చేయడం శ్రీ లాల్‌బహదూర్‌ను ఒక విధంగా అభిశంసన చేయడమే కాదా? సమస్త ప్రపంచం ఆ నాయకునికి నేడు అర్పిస్తున్న జోహారులమధ్య ఇది అపశ్రుతి కాదా?

శ్రీ త్యాగి రాజీనామా లేఖ వివరాలు ఈ సంపాదకీయాన్ని వ్రాస్తున్న వేళకు మాకు అందలేదుగాని, తాష్కెంట్ ప్రకటనను ఆమోదించడానికి ఇప్పటి భారత ప్రభుత్వానికి—ఇది తాత్కాలిక ప్రభుత్వమైనందున—హక్కులేదని ఆయన వాదమట. అయితే, ఈ తాత్కాలిక ప్రభుత్వం తర్వాత వచ్చేది తాష్కెంట్ ప్రకటనను త్రోసిపుచ్చుతుందని ఆయన విశ్వాసమా? అది తాత్కాలిక ప్రభుత్వమైనా, మరొకటైనా, దాని ప్రధాని మారినంతనే పాత ప్రకటనలకు, ఒడంబడికలకు స్వస్తిచెబితే, అంతర్జాతీయ రంగంలో మిగిలేది అరాజకమే కాదా?

ప్రాసెస్
బ్లాకులు
హాఫ్‌టోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసి యివ్వగలము
వివరాలకు క్రింది చిరునామా వ్రాయండి;
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 2334, విజయవాడ-2.

# శ్రీ లాల్ బహదూర్ గురుత్రయం

మహావ్యక్తి అందే మన ఉద్దేశ్యంలో ఏమిటి? అసంఖ్యాకులైన ప్రజలను ప్రభావితులను చేయగలవాడు, వారిని ఒక ఉద్యమంలోకి ఆకర్షించి, వారిపై దాని ముద్రను వేయగలవాడు. అయితే ఈ అభిప్రాయాలకు విరుద్ధమైన జాతికి చెందిన మహా వ్యక్తులుకూడా వున్నారు. వీరు మానవజాతి వ్యవహారాలలో కీలకమైన పాత్రను నిర్వహించవలసినట్టివారు.

కొందరు మేధావులలో సృజనాత్మకమైనశక్తివుంటుంది. వారికొందరిలో అలాంటిశక్తి వుండకపోవచ్చు. అయితే, వీరిలో ఒక ప్రత్యేకశక్తి మాత్రం వుంటుంది. తాము కలుసుకున్న, తమకువరిచయంవున్న మహా వ్యక్తులలోని ఉత్తమగుణసంపదను వీరు పుణికి పుచ్చుకుంటారు. వీరు తమకు తెలిసిన మహావ్యక్తులనుంచి నేర్చుకుంటారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఈ కోవకు చెందినవారని నా వ్యక్తిగతాభిప్రాయం.

సర్వెంట్స్ ఆఫ్ ది పీపుల్స్ సొసైటీ సభ్యులముగా శ్రీ శాస్త్రికి, నాకు దాని స్థాపకులు లాలాలజపత్‌రాయ్ పద సన్నిధిలో కొంతకాలం గడిపే అవకాశం లభించింది. లాలాజీతోనా సంబంధం దీర్ఘమైనది. నన్ను

శ్రీ
## ఫిరోజ్ చంద్

హితమైనది. అయితే నేను ముందేచెప్పినట్టు ఉత్తమ గుణగణాలను పుణికి పుచ్చుకొనడంలో శ్రీ శాస్త్రి చాలా నేర్పరి. స్వర్గీయ పురుషోత్తమదాస్ టాండన్‌తో శ్రీ శాస్త్రి సంబంధం అతి సన్నిహితమైనది, సుదీర్ఘమైనది. లాలాజీ దేశభక్తి, స్వాతంత్ర్య పిపాస, పేద ప్రజాసేవానురక్తి, ఆయన కరుణా హృదయం, ఉన్నత ప్రమాణ బద్ధమైన ఆయన రాజకీయ జీవితం, టాండన్‌జీ హిందీ భాషానురక్తి, మన సాంస్కృతిక విలువలపట్ల ఆయనకు గల ప్రేమ, ప్రతి విషయాన్ని నైతిక ప్రమాణాలతో కొలిచే ఆయన స్వభావం, తన కష్టంకంటె ఇతరుల బాధకు ప్రాధాన్యమిచ్చే ఆయన ప్రవృత్తి-ఇవన్నీ కలిపే శ్రీ లాల్‌బహదూర్.

కాశీ విద్యాపీఠంలో ఆయన విద్యాభ్యాసాన్నిగురించి నాకెక్కువగా తెలియదు. ఆయన పేరుగానే చెలామణి అవుతున్న డిగ్రీ (శాస్త్రిని లయనకు ప్రసాదించిన ఆ విద్యా సంస్థప్రభావం ఆయనపైహెచ్చుగానేలేదనిచెప్పాలి. ఆయనను లాల్‌బహదూర్‌గా వ్యవహరి చాలేగాని, శ్రీ శాస్త్రిగా వ్యవహరించడం సరికాదని రాజాజీ స్పష్టం చేశారు.

అదే సరైన పద్ధతి. ఈ సందర్భంలో నాకు జ్ఞాపకం వున్న ఒక ఉదంతాన్ని మనవిచేస్తాను.

శ్రీ లాల్‌బహదూర్ కేంద్రంలో మంత్రిగా ప్రమాణస్వీకరించిన రోజున శ్రీ గోపాలస్వామి అయ్యంగార్‌కూడా ఆ ఉత్సవానికి హాజరైనారు. కొత్తగా కేంద్రంలో చేరుతున్న శ్రీ "శాస్త్రి"పట్ల అయ్యంగార్ అమితమైన ప్రేమాభిమానాలు ప్రదర్శించసాగాడు. కాని, ప్రమాణ స్వీకరణ సమయంలో శ్రీ శాస్త్రి "లాల్‌బహదూర్ శాస్త్రి" అనికాక, "లాల్‌బహదూర్" అని మాత్రమే తన పేరును ఉచ్చరించినందున, శ్రీ అయ్యంగార్‌కు ఆశ్చర్యం కలిగింది. శ్రీ అయ్యంగార్ వాకబుచేయగా, శ్రీ లాల్‌బహదూర్ యు.పి.కి చెందిన కాయస్థ కులజుడని తేలింది. ఆరెబ్బతో అయ్యంగార్‌కు అపూర్వపు అభిమానం సన్నగిలింది.

కాశీ విద్యాపీఠంలో వుండగా, శ్రీ శాస్త్రిపై బాబు భగవాన్‌దాస్, ఆచార్య నరేంద్రదేవ్‌ల ప్రభావం బాగాపడింది. ఆచార్య నరేంద్రదేవ్‌తో పరిచయం వున్నవారెవైనా ఆయన వినమ్రతకు ముగ్ధులుకాకుండా వుండలేరు. శ్రీలాల్‌బహదూర్‌లో కూడా అదే గుణం మూర్తీభవించింది.

బాబూ భగవాన్‌దాస్ మేధావి. తత్వశాస్త్రంలో ఆయన ప్రతిపాదించిన "సమన్వయవాదం" అందరికీ తెలుసు. లాల్ బహదూర్ తత్వశాస్త్రం చదివివుంటే, ఆయన భగవాన్‌దాస్ తరగతులకు కూడా హాజరై వుండేవాడు. శ్రీ లాల్‌బహదూర్‌లోకూడా ఆ "సమన్వయవాదం" కనిపిస్తుంది.

ఆ తర్వాత అలహాబాద్‌లో శ్రీ జవహర్‌లాల్, శ్రీ టాండన్‌ల విశ్వాసాన్ని లాల్‌బహదూర్ చూరగొన్నాడు. అయితే, లాల్ బహదూర్ జీవితాన్ని ఎక్కువగా ప్రభావితం చేసింది శ్రీ జవహర్‌లాల్ నెహ్రూయేనని చెప్పాలి. ఆ విస్మృత ఈ నాయకుల ఇద్దరికీ అభిప్రాయ భేదాలు ఏర్పడినప్పుడు ఉభయులకు శ్రీ లాల్ బహదూర్ ప్రేమ పాత్రుడుగానే వుండగలిగారు.

వినమ్రత, నిజాయితీలుగల శ్రీ లాల్‌బహదూర్ ఈమహా వహుల పాదసన్నిధిలో అనేక విషయాలు నేర్చుకున్నాడు.

# తాష్కెంట్‌లో కోసిగిన్ రాజనీతి కౌశల్యం

ఇటీవల తాష్కెంట్ నగరంలో సమావేశానికి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీ అయూబ్‌ఖాన్‌లు వెళ్ళినపుడు రష్యన్‌లు అక్కరాల (ఆ మాటకువస్తే "అంకెలా") తటస్థ విధానాన్ని అనుసరించారు. అది చదివితేనే వింతగా వుంటుంది.

శాస్త్రి, అయూబ్‌లు తాష్కెంట్ రాకముందే ఆ నగరంలో వారికి స్వాగతం చెబుతూ "బ్యానర్లు" కట్టారు. "భారతదేశపు మిత్రులకు స్వాగతం" అని హిందీలో సరిగా ఎన్ని బ్యానర్లున్నాయో, ఉర్దూలో సరిగా అన్నే బ్యానర్లమీద "పాకిస్తాన్ మిత్రులకు స్వాగతం" అని వ్రాసికట్టారు. రష్యన్ భాషలో మాత్రం ఇద్దరికీకలిపి స్వాగతం చెబుతూ బ్యానర్లు వ్రాశారు.

శాస్త్రికన్నా అయూబ్ ముందుగా తాష్కెంట్ చేరుకున్నారు. ఇద్దరికీ కూడా విమానాశ్రయంలో సోవియెట్ నౌకా, విమాన, పదాతి దళాల ప్రతినిధులతో కూడిన సైనిక వందనం, ఒకేరకమైన స్వాగతం అర్పించబడినాయి. విమానాశ్రయంలో అయూబ్ లేనప్పుడు రష్యన్, ఉర్దూ భాషలలో స్వాగతంవున్న బ్యానర్లువున్నాయి. కొన్నిగంటల తర్వాత శాస్త్రి వస్తేసరికి ఉర్దూ బ్యానర్‌స్థానే హిందీ బ్యానర్ సిద్ధంగా వుంది.

శాస్త్రికి తాష్కెంట్ నగరంబయట ఒక భవనంలో విడిది ఏర్పరచారు. అయూబ్‌కు అలాగే ఇంకొకభవనం ఇచ్చారు. ఉభయులకు చెందిన ప్రతినిధివర్గాలకు రెండు వేర్వేరు హోటళ్ళలో సరినమానమైన సౌకర్యాలనిచ్చారు. ఎటువచ్చి భారత, పాకిస్తాన్ల పత్రికా విలేకర్లకు మాత్రం ఒక హోటల్‌లో బస ఏర్పరచారు.

తాష్కెంట్ నగరవీధులలో అక్కడక్కడ వేలాడదీసిన శాస్త్రి, అయూబ్‌ల చిత్రపటాలు ఒకే సైజులో వున్నాయి. వారినిగురించిన వివరాలకు అరోజు దిన పత్రికలలో సరినమానమైన చోటు ఇచ్చారు. అంతేకాదు, శాస్త్రి అయూబ్‌లిద్దరు కూడా శాంతికాముకతలో ఒకరికొకరు ఏమాత్రం తీసిపోరనికూడా "ప్రావ్దా" పత్రిక వ్రాసింది!

అయూబ్ తాష్కెంట్ చేరినరాత్రి రష్యా ప్రధాని కోసిగిన్ అయూబ్ బసకువెళ్ళి 75 నిమిషాలు అక్కడవున్నారు. అలాగే శాస్త్రి బసకువెళ్ళి అక్కడా సరిగ్గా 75 నిమిషాలే వున్నారు. రష్యా వంటి దేశంచేత - ఈ తటస్థవిధానం చేయిస్తున్న సాము చాలా రంజుగానే వుందనిచెప్పాలి.

### ఢిల్లీపోలీసుల సామర్థ్యం

ఢిల్లీ పోలీసు వారు ఏనుగులకన్న గుర్రాలను అదుపులోకి తీసుకురావడంలో సమర్థులని ఇటీవల ఋజువయింది.

ఇకేమిటి, ఢిల్లీలో ఏనుగులకు గుర్రాలకు కూడా పోలీసులుంటారేమిటి అనుకుంటారేమో! అబ్బే, అదికాదు.

అనుదిన ఢిల్లీలో రెడ్డెల్లపాటోళ్ళ సర్కసు కంపెనీవారు మకాం వేశారు. ఆ సర్కసు తలూకు ఏనుగొకటి - ఒక ప్రాతఃకాలాన్నే తప్పించుకొని వెళ్ళి వెళ్ళి ఒక మైలు అవతల

## యమునాతీరే
—శ్రీ ఎ. రామసంజీవి

వున్న పోస్టల్ సార్టింగ్ ఆఫీసులోకి చేరింది. ఒకానొక టైప్‌రైటింగ్ గుమాస్తా టేబుల్‌మీద పెద్ద స్తంభంలాంటి పాదంకనపడింది. "కలయో వైష్ణవమాయో!" అని ఆ అబ్బాయి తలఎత్తిచూస్తే అంత ఎత్తుదాకా కిరి రాజు కనుపించాడు, అగుమాస్తాకిది బొత్తిగా నచ్చలేదు. అతడి ఆలోచన సహకరించడం మానేసింది. ఇలాంటి పరిస్థితిలో నెలకు 200 రూపాయల కన్న తక్కువ వేతం తెచ్చుకొనేవారు ఏమి చేయాలన్ని ఎక్కడా సర్కులర్ లేదాయె! కనక అతడు వెనక్కు నక్కి నక్కి పారిపోయి పోలీసులను దోనమీద పిలిచాడు. వాళ్ళు వచ్చారు. కాని, గజేంద్రుడు అరగజంకూడా కదలలేదు. లక్షలాది జనులను-అదుపులోకి తేగల సమర్థులు ఢిల్లీ పోలీసులు - చేసేదేమిలేక సర్కసుకు పోన్ చేశారు. మావటీవాడు వచ్చాడు. అతడిని చూడగానే ఆ ఏనుగు - హెడ్‌మాష్టారును చూచిన కుర్రవాడివలె-భయభక్తులతో తలవంచుకుపోయింది.

కాని మొన్న అరవతారీకునాడు మధ్యాహ్నం మూడింటికి ఒక పిచ్చిగుర్రం కర్జన్‌రోడ్‌లోని ఒక ఆఫీసులోకి వెళ్ళి నానారభసాచేసింది. కుర్చీలను, సైకిళ్ళను, ఒక స్కూటర్‌ను పొడుచేసింది. అక్కడి ఉద్యోగులను బెదరగొట్టింది. పోలీసువారికి కబురుచేయగానే వారు ని మిషాలమీద వచ్చి ఆ గుర్రాన్ని ఇట్టేపట్టేసిపక్కనే వున్నవేపచెట్టుకు కట్టేశారు. కాసేపటికి ఆ గుర్రం చచ్చిపోయింది. అది ఎవరిగుర్రమో తెలియలేదింకా!

ఏమయితేనేం దేశంలోని మిగతా నగరపోలీసులకన్న ఢిల్లీపోలీసుల విద్యుక్త ధర్మాలలో బొలెడంత వైవిధ్యం మాత్రం వుందనితెలుస్తుంది!

* * *

ఢిల్లీ కార్పొరేషన్ సమావేశాలు చాలా సరదాగా వుంటుంటాయి. ఒక వైపు నగరంలో మంచినీరు దొరక్క ప్రజలేడుస్తుంటే ఈ కార్పొరేషన్‌వారు తీరికగా కూర్చుని-వియత్నాం సమస్యను కూలంకషంగా చర్చించి తీర్మానాలు చేస్తుంటారు.

ఇలాంటి వారిటీవల ఇహ పరాలకు సంబంధించిన ఒక ముఖ్య సమస్యమీద జుట్టూ జుట్టూ పట్టుకున్నారు.

నారపు శ్మశానాలలో కట్టెలుండడంలేదు. ఇందువలన చచ్చినవారిని దహనం చెయ్యలేక బ్రతికిన వారు దస్తున్నారు, అని ఒక జనసంఘ సభ్యుడు ఏర్యాదు చేశాడు. ఇంకేకాడు-శ్మశానాలలో అవసరమైన వసతులు లేవు అన్నారొక కాంగ్రెసు సభ్యుడు.

"పోనీ, ఛూర్చోవేదన్నా ఒక్క శ్మశానంలో నన్నా కట్టెలుంటే చెప్పండి. అందరిని అక్కడికే పొమ్మందాము" అన్న ఆలోచన వరో సభ్యుడికి తోచింది.

"ఇలా కట్టెలు లేకపోవడానికి కారణం డబ్బు ఇవ్వందే గనుక అయితే కార్పొరేషన్ ఉద్యోగుల జీతాలు ఇవ్వడం మానేయండి-" అన్న హెచ్చరిక కూడా చేశారొకాయన.

అన్నిటికన్న మిన్నయైన ప్రశ్న ఒకరు వేశారు. ఆ మధ్య ఢిల్లీలో ఒక పిడుగు దహనశాలకు కేంద్ర మంత్రివర్యులొకరు ప్రారంభోత్సవం చేశారు. కాని ప్రజలెక్కువగా ఆ దహనశాలను వాడడం లేదు.

"కనక-ఇలా మిగతాచోట్ల కట్టెలు లేకుండా చేస్తే జనమంతా వచ్చినట్టు ఆ విద్యుత్ దహనశాలకు వెళతారనా, ఏమిటి మీ ఉద్దేశం?" అని నిలదీసి అడిగారొక సభ్యుడు.

ఇదంతా విన్న కమిషనర్‌గారు మరొకరోజు నుంచి అన్నిచోట్ల కావలసినంత కట్టెలుండగలవని హామీ ఇచ్చారు. అమ్మయ్య! వచ్చినవాళ్ళు బ్రతికినంత పనయింది!

## మాతృభూమిపై శ్రీ శాస్త్రి యుద్ధపల్లులు

న్యూఢిల్లీ, జనవరి 15— "ఇది మనకు కఠిన పరీక్ష. మనం ఎదుర్కొంటున్న సమస్యలను తీవ్రంగా ఆలోచించగలమన్న విశ్వాసం నాకు ఉన్నది" అని తాష్కెంట్ వెళ్ళేముందు విమానం ఎక్కుతూ శ్రీ శాస్త్రి అన్న తుది మాటలు. దీనిని ఆల్ ఇండియా రేడియోవారు రికార్డుచేశారు.

గతరాత్రి ఢిల్లీ రేడియో కేంద్రంవారు ప్రధాని ప్రసంగం రికార్డును ప్రసారంచేశారు.

"ఒక మహోత్కృష్ట కార్యసాధనకు మేము అక్కడికి (తాష్కెంట్) వెడుతున్నందుకు నాకు చాలా ఉల్లాసంగావుంది. ఒక పరిష్కార మార్గాన్ని అన్వేషించడంలో మేము సఫలీకృతులం కావాలన్నదే నా ఆశ. సమావేశాన్ని గురించి మనం ఆశాభావం కలిగివుండాలి. సమావేశం ఫలప్రదం కావడానికి దేశ ప్రజలందరి శుభాకాంక్షలతో వెడుతున్నాను. అదే నాకు బలం" అని నాడు శ్రీ శాస్త్రి ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు.

## సైనికదళాల ఉపసంహరణపై లాహోర్‌లో చర్చలు

### సమితి ఆధ్వర్యాన ఇండో-పాక్ ప్రతినిధుల సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 15— సమితి కార్యదర్శి ప్రతినిధి జనరల్ మదాంబో అధ్యక్షతనలాహోర్‌లో ఇండియా పాకిస్తాన్ల సైనిక ప్రతినిధులనేడు సమావేశమయ్యారు.

సైనికదళాల ఉపసంహరణ విషయం చర్చించారు. ఇది మూడవ సమావేశం.

మరొక సమావేశం అమృతసర్‌లో జరుగుతుంది, తేదీని అ తరువాత ప్రకటిస్తారు.

ఈ నెల 16 వ తేదీన అస్సాం వెళ్ళవలసిన కేంద్రమంత్రి శ్రీ చాగ్లా తన పర్యటనను వాస్తుతానికి వాయిదా వేస్తున్నారు.

# "శాంతియోధుడు, ప్రముఖ రాజనీతిజ్ఞుడు శ్రీ శాస్త్రి"

## ప్రపంచంలో వివిధ ప్రాంతాలలోని భారతీయుల అశ్రుతర్పణం

న్యూఢిల్లీ, జనవరి 15—

శాంతి యోధుడు, ప్రజాసేవా ధురంధరుడు, ప్రముఖ రాజనీతిజ్ఞుడు శ్రీ శాస్త్రి అని ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలోగల భారతీయులు ఆయన మరణానికి తమ సంతాపాన్ని వెల్లడించారు.

ప్రపంచ కార్మికసంస్థలు శ్రీ శాస్త్రి మరణానికి సంతాపాన్ని వెల్లడించినట్టు ఇక్కడకు చేరినవార్తలననుసరించి తెలుస్తున్నది.

ప్రజాస్వామిక భారతదేశం తమ ప్రియతమ నాయకుని కోల్పోయింది అని శ్రీ శాస్త్రి మరణానికి అంతర్జాతీయ కార్మికసంస్థ తన సంతాపాన్ని వెల్లడించింది.

జనరల్ కౌన్సిల్ అధ్యక్షతన ఆస్ట్రేలియాలోని భారతీయుల ఆక్కడి రాయబార కార్యాలయంలో సమావేశమయి తమ శ్రద్ధాంజలిని పటించారు.

లావోస్‌లోని మంత్రులు, అధికారులు, దౌత్య ప్రతినిధులు, వివిధ సంస్థలవారు దౌత్య కార్యాలయానికి వచ్చి శ్రీ శాస్త్రి మరణం పట్ల తమ సంతాపాన్ని వెల్లడించారు.

కంబోడియాలోని అన్ని భారతీయ దుకాణాలను, వాణిజ్య, వ్యాపార సంస్థలను మూసివేశారు. భారతీయ వాణిజ్య మండలి ఆధ్వర్యాన శ్రీ శాస్త్రి మరణానికి సంతాప సభ జరిగింది, భారత రాయబారి అధ్యక్షత వహించారు.

కాన్ ఫ్రాన్సిస్కోలో ప్రముఖ భారతీయులు, ఇండియా పట్లమిత్రభావంకల వారు గత 12 వ తేదీన సమావేశమయి శ్రీ శాస్త్రి మరణానికి తమ సంతాపాన్ని వెల్లడించారు.

బియన్‌టియన్ బౌద్ధ దేవాలయంలో శ్రీ శాస్త్రికి స్మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రార్థనలు జరిపారు.

లావోస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ప్రిన్స్ సువర్ణ ఫామా, ప్రధాని మంత్రులు, తదితర ప్రముఖులు హాజరయినారు.

### మహారాష్ట్ర

బొంబాయి, జనవరి 15 — మహారాష్ట్ర మంత్రివర్గం నిన్న సమావేశమయి శ్రీ శాస్త్రి మరణానికి సంతాపాన్ని వెల్లడించింది.

### అండమాన్

పోర్ట్‌బ్లయర్, జనవరి 15— శ్రీ లాల్ బహదూర్ మరణవార్త అండమాన్‌నికోబార్ ప్రజలకు దిగ్భ్రాంతి కలిగించింది. పునరావాస శాఖ మంత్రి శ్రీ మహావీర్‌త్యాగి అధ్యక్షతన సంతాపసభ జరిగింది.

### సింహళం

శ్రీ శాస్త్రి మరణానికి సంతాపం తెలుపుతూ జరిపిన రెండు సభలలోను పాకిస్తాన్ ప్రతినిధులు ప్రసంగించారు. శ్రీ శాస్త్రి మరణానికి పాకిస్తాన్ మిక్కిలి విచారిస్తున్నదని పాక్ ప్రతినిధి శ్రీ భాట్టీ అన్నాడు.

భారత రాయబార కార్యాలయానికి పలువురు ప్రముఖులు వచ్చి తమ సంతాపాన్ని వెల్లడించారు.

శ్రీ లాల్‌బహదూర్ మరణానికి సంతాపాన్ని వెల్లడిస్తూ అసంఖ్యాకంగా సందేశాలు వస్తున్నాయి.

### లూథియానా

శ్రీ శాస్త్రికి తగిన స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని స్థానిక మునిసిపాల్టీ భావించింది.

శ్రీ ఎస్. వి. గాడ్గిల్, శ్రీ ఉద్దంసింగ్ నగోకేల మరణానికి కూడా సంతాపాన్ని వెల్లడించింది.

న్యూఢిల్లీలో శ్రీ శాస్త్రి అస్థికలు ఉంచిన పాత్రలనుఅసంఖ్యాక ప్రజానీకం సందర్శించి తమ శ్రద్ధాంజలిని ఘటిస్తున్నారు.

### న్యూయార్క్‌లో సమితి పతాకం అవనతం

న్యూయార్క్, జనవరి 13— భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిర్యాణానికి సంతాప సూచకంగా నేడు సమితి ప్రధాన కార్యాలయ భవనంపైగల సమితి పతాకాన్ని అవనతం చేశారు.

### జపాన్‌లో విషాదఛాయలు

కోబెలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి వేలాది ప్రజలు వెళ్ళి లాల్‌బహదూర్‌శాస్త్రి నిర్యాణంపట్ల తమ సంతాపాన్ని తెలియజేశారు.

జపాన్‌లో పలువురు ప్రముఖులు శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి శ్రద్ధాంజలి ఘటించారు.

సాయంకాలం వెలువడే పత్రికలన్నీ శ్రీ శాస్త్రి మృతవార్తను ప్రముఖంగా ప్రచురించాయి.

జపాన్ ప్రధాని ఇసాకుసాటో తన కార్యాలయానికి వచ్చిన వెంటనే తన ఉన్నత సహాయకార్లను, అనియన్ వ్యవహారాల నిపుణులను సమావేశపరిచారు.

### కామన్వెల్తుసభ సంతాపం

శ్రీ శాస్త్రి నిర్యాణంపట్ల సంతాపం తెలియజేస్తూ లేగాలో జరుగుతున్న కామన్వెల్తుసభ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు ఒక సందేశం పంపింది.

### నైరోబీలో సంతాపసభ

నైరోబీ పౌరులు నిన్న సాయంత్రం సమావేశమై శ్రీ శాస్త్రి మృతి పట్ల సంతాపాన్ని తెలియజేస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

## రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్‌గా శ్రీ కె. సుబ్బారావు

### నియామకం సంభవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15— సాధారణ పరిపాలనశాఖలో అదనపు కార్యదర్శి శ్రీ కె. సుబ్బారావు పబ్లిక్‌సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా నియమితులు కానున్నట్టు నేటికీ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పదవి రేపటినుంచి ఖాళీ అవుతుంది. ప్రస్తుత చైర్మన్ శ్రీ మూలాం హైదర్ పదవి కాలపరిమితి రేపటితోసమాప్తం కానున్నది.

రేపుమారం నుంచి శ్రీ సుబ్బారావు నియామకం అమలులోకి రాగలదని కూడ తెలియవచ్చింది.

## ఆరోగ్యాభివృద్ధి కృషిలో భాగంగా కుష్ఠురోగ నివారణ

### అఖిలభారత సలహా సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 15—అఖిలభారత కుష్ఠురోగ నివారణ సలహాసంఘం 11వ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగినది. పునర్వ్యవస్థీకరించిన ప్రాథమిక ఆరోగ్య సర్వీసుతో కుష్ఠురోగనివారణ కార్యక్రమాన్ని విలీనం చేయడం వివేకవంతమయినదని అని సమావేశం సిఫారసు చేసింది.

ఈ పథకం ప్రకారం ప్రతి పదివేల జనాభాను అన్ని స్థాయిలలోను పర్యవేక్షించడానికి ఒక పురుష హెల్త్ వర్కర్, ఇంకొక మహిళా హెల్త్ వర్కర్ వుంటారు.

కుష్ఠువ్యాధి తక్కువగా వ్యాప్తిచెందిన రాష్ట్రాలలో కుష్ఠువ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని ప్రస్తుత మున్న ఆరోగ్య కార్యక్రమాలలో విలీనం చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలకు సలహానివ్వడానికి సంఘం నిర్ణయించింది.

కుష్ఠువ్యాధి బాగా వ్యాప్తిచెందిన ప్రాంతాలలో కుష్ఠువ్యాధి సర్వే, దాని పరిశీలన, నివారణ మున్నగు సాధారణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

# తాష్కెంట్ ప్రకటన ముఖ్యాంశాలు

## కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశంలో నందా ప్రభృతుల వివరణ

న్యూఢిల్లీ, జనవరి 15—

తాష్కెంట్ ఒప్పందం వివరాలను ప్రధాని నందా, విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్, రక్షణ మంత్రి శ్రీ చవాన్ నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో విపులీకరించారు.

సైనిక ఫ్యూహానికి సంబంధించిన అంశాలపై శ్రీ చవాన్ మొత్తంమీద సంతృప్తిని వ్యక్తపరచినట్టు తెలుస్తున్నది.

శ్రీ మహావీర్ త్యాగి శాస్త్రి మంత్రివర్గం నుంచి రాజీనామా చేయడానికి దారితీసిన పరిస్థితిని శ్రీ నందా వివరించారు.

సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన ఒక అంశానికి శ్రీ నందా జవాబు చెబుతూ ప్రధాని శ్రీ శాస్త్రి, తాష్కెంట్‌కు బయలుదేరడానికి పూర్వం ప్రభుత్వంలోని తన సహచరులతో సమగ్ర సంప్రతింపులు జరిపారని తెలిపారు. తాష్కెంట్ సమావేశంలో తలఎత్తిన వివిధ అంశాలు, దృక్పథాలు, వాటిపూర్వాపరాలనుగురించి తమతో శ్రీ శాస్త్రి సమగ్రంగా చర్చలు జరిపినట్టు శ్రీ నందా వెల్లడించారు.

శ్రీ శాస్త్రికి తన సహచరుల అభిప్రాయాలు పూర్తిగా తెలుసునని అన్నారు.

శ్రీ స్వర్ణసింగ్ మాట్లాడుతూ ఒప్పందంలో ప్రధానాంశం బలప్రయోగానికి స్వస్తి పలకడం అని అన్నారు. కాశ్మీర్‌లో యుద్ధ విరమణను గౌరవించడం, అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగచేసుకొనకపోవడంకూడా ప్రధాన అంశాలుగా అయన అభివర్ణించారు.

మరొకచోట ఒప్పందంపై చర్చజరపాలని కార్యవర్గం సభ్యులఅభిప్రాయం వ్యక్తపరచారు.

# ఆంధ్రజ్యోతి

## ఆదివారం అనుబంధం


# తాష్కెంట్‌లో తెరవెనుక పనిచేసిన వివిధ ప్రేరణలు, శక్తులు

తాష్కెంట్ చర్చల ఫలితంగా శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తాను గొప్ప శాంతి దూతనని నిరూపించుకున్నారు. ప్రధానిగా వున్న సంవత్సరమ్మిది మాసాలలోను ఆయనకీర్తి శిఖరాలను అందుకున్నారు.

నిజానికి, యుద్ధం కంటె శాంతి సాధనే కష్టతరం. యుద్ధం విషయంలోను, శాంతి విషయంలోను కూడా ఎదుర్కొనవలసిన చిక్కులను ఎదుర్కొనడానికి శ్రీ శాస్త్రి ఎప్పుడు వెనుదీయ లేదు.

పాకిస్తాన్‌కు ఎక్కువ ఆయుధ సంపత్తి వున్నదని తెలిసికూడా, పట్టిమ పాకిస్తాన్‌లో ద్వితీయరంగాన్ని ప్రారంభించడానికి ఆయన చేసిన నిర్ణయం చాలాచిక్కులతో కూడినట్టిది.

తాష్కెంట్‌లో పాక్ ప్రెసిడెంట్ అయూబ్‌తో కలిసి ఆయన సంతకం చేసిన సంయుక్త ప్రకటన కూడా చిక్కులతోకూడి నట్టిదే. పాకిస్తాన్‌తో సంబంధాలను యథాస్థితికి తేవడానికి, ఇండో-పాక్ వివాదాలను బలప్రయోగం ద్వారా కాక, శాంతియుతంగా పరిష్కరించ వచ్చునని నిరూపించడానికి శ్రీ శాస్త్రి తాష్కెంట్ వెళ్ళారు. "ఈ ప్రకటనవల్ల ఇండియాకు ఏమి లభిస్తుందని" ఆయన తనకు తాను పదే పదే ప్రశ్నించుకున్నారు.

కాశ్మీర్‌లోని పర్వత కనుమలలో నుంచి ఇండియా సైన్యాలను ఉపసంహరించడానికి తాను అంగీకరించడం ఇండియాలో విమర్శలకు గురికాగలదని ఆయనకు తెలియక పోలేదు. అందుకు బదులుగా భారతీయ ప్రజలకు నచ్చచెప్పడానికి ఆయన ఏమి సాధించగలిగారు? పాకిస్తాన్ చేసినందల్లా ఇండియాతో విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనగలనని సమితి ప్రణాళిక ప్రకారం అంగీకరించడమే కాదా? కేవలం పాకిస్తాన్ చేసే పట్టిప్రకటనను ఆశ్వసించడానికి ఆయన ఎందుకు అంగీకరించారు? సమితి ప్రణాళిక గతంలో పాకిస్తాన్ ఎన్నిసార్లు ఉల్లంఘించ లేదు?

### ప్రతిపాదనలు, ప్రత్యామ్నాయాల

సమితి ప్రణాళికలో పేర్కొన్న దానికంటె స్పష్టంగా, నిర్దిష్టంగా పాకిస్తాన్ పట్టబడేటట్టు చేయడానికి శ్రీ శాస్త్రి యత్నించారు. ఆయన శాంతి, మిత్రత్వాల సందేశం పాకిస్తాన్‌కు ప్రతిపాదించారు. కాశ్మీర్‌సమస్య పరిష్కారమన్యోన్యకరకు దాన్ని చూడడానికైనా పాక్ ప్రెసిడెంట్ నిరాకరించారు. యుద్ధవిరమణ రేఖ అనుల్లంఘనీయమని ప్రకటించాలని శ్రీ శాస్త్రి మరొకసారి ప్రతిపాదించా . దీన్నికూడా అయూబ్ తిరస్కరించాడు. ఎందువల్లనంటే, అందుకు అంగీకరిస్తే, యుద్ధవిరమణ రేఖనే అంతర్జాతీయ సరిహద్దుగా అంగీకరించినట్టు కాలదు. ఏ పరిస్థితులలోను ఇండియాపై బలప్రయోగానికి దిగబోమని పాకిస్తాన్ ప్రకటించాలని శ్రీ శాస్త్రి తిరిగి ప్రతిపాదించారు.

అయితే, ఈ ప్రతిపాదన సయితం పాకిస్తాన్‌కు నచించలేదు. ఆ దశలో సోవియెట్ ప్రధాని కోసిగిన్ చర్చలలో ప్రత్యక్షజోక్యం కల్పించుకున్నారు.

రెండు అంశాలపై శ్రీ శాస్త్రి తన వైఖరిని శ్రీ కోసిగిన్‌కు నిర్ద్వంద్వంగా వివరించారు. కాశ్మీర్ విషయంలో చర్చించవలసిందీ ఏమీలేదని ఆయన స్పష్టంచేశారు. ఇండియాతో విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి పాకిస్తాన్ అంగీకరించకుండా, ఇండియా తన సైన్యాలను పర్వత కనుమల నుంచి ఉపసంహరించుకొనడానికి అంగీకరించడంలో అర్థంలేదని శ్రీ శాస్త్రి స్పష్టంచేశారు. శ్రీ శాస్త్రి, శ్రీ అయూబ్‌ల అభిప్రాయభేదాల వైఖరులవల్ల ప్రతిష్టంభన ఏర్పడింది.

ఈ ప్రతిష్టంభనకు పరిష్కారమార్గంగా సమితి ప్రణాళిక ప్రస్తావిని తీసుకువచ్చారు కోసిగిన్. శ్రీ శాస్త్రి ఉద్దేశ్యం నెరవేరి నట్లయినా, సంయుక్త ప్రకటన పదజాలం విషయమై అభిప్రాయభేదాలు ఏర్పడ్డాయి.

అదివరలోనాడు రాత్రి తీవ్రమయిన చర్చోపచర్చలు జరిగినప్పటికీ "ఇరు పక్షాలు పాకిస్తాన్‌లు తమ వివాదాలను శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించుకొనడానికి" అన్న పదజాలంపై ఒప్పందం కుదిరింది. అయితే, గతంలో జరిగిన సంఘటనలదృష్ట్యా ఇది చాలుతుందా? అన్నప్రశ్న శ్రీ శాస్త్రిని వేధించింది.

తాను తీసుకొనబోయే ధైర్య కల్పించే చిక్కులు శ్రీ శాస్త్రికి తెలుసు, ఈ ప్రకటన మంచి చెడ్డల విషయం అలా వుంచి. ఈ సందర్భంలో వ్యక్తిగత విషయం కూడా ఒకటి వుంది.

గత సెప్టెంబర్ 20 వ తేదీన భద్రతా సంఘం చేసిన తీర్మానంలోని "యుద్ధవిరమణ"కు సంబంధించిన భాగాన్ని మాత్రమే ఇండియా ఆమోదించినట్టు అయన లోగడ చేసిన అనేక ప్రసంగాలలో స్పష్టంచేశారు.

అంతేకాక, పర్వతాల కనుమల నుంచి ఇండియా తన సైన్యాలను ఉపసంహరించుకొనబోదని, ఉపసంహరించుకున్నా, తిరిగి దుర్మార్గమణ ఇరవబోదని పాకిస్తాన్ "హామీ" యిచ్చినప్పుడే సాధ్యమని అయన లోగడ పెక్కు సార్లు స్పష్టంచేశారు.

సమితి ప్రణాళికను పాకిస్తాన్ పునరుద్ఘాటించినంత మాత్రాన అలాంటి "హామీ" లభించగలదా? నిజానికి అసలు తమ వారెవ్వరు కాశ్మీర్‌లోకి దొంగచాటు వెళ్ళలేదని అయూబ్ వాదించారు. మొదటినుంచి ఇండియా ప్రాధాన్యమిస్తున్న "అక్రమ ప్రవేశకుల" విషయం తాష్కెంట్ చర్చలలో మరుగున పడిపోయింది.

### ఆగస్టు అయిదునాటి స్థావరాల

ఆగస్టు అయిదవ తేదీ నాటి స్థావరాలకు ఇండియా సైన్యాలు ఉపసంహరించబడడం అవసరమని శ్రీ శాస్త్రి గుర్తించారు. భద్రతా సంఘం తీర్మానంలో "సేనల ఉపసంహరణ" భాగానికి ఇండియా అంత ఇష్టపడలేదన్నమాట నిజమే. అయితే, భద్రతా సంఘం సమావేశంలో ఈ విషయమై చర్చ జరిగినప్పుడు ఇండియా దృక్పథం స్పష్టపరచేయబడలేదు. ఈ విషయమై ఇండియా వైఖరిని గురించి భద్రతాసంఘం సభ్యులకు కూడా వ్యక్తిగతంగా వివరించబడలేదు. ఇండియాపై బలప్రయోగానికి దిగబోమని పాకిస్తాన్ అంగీకరించింది కనుక, ఆగస్టు అయిదవ తేదీ నాటి స్థావరాలకు ఇండియా ఉపసంహరించుకున్నా పరవాలేదని శ్రీ శాస్త్రి భావించారు. తాష్కెంట్ ప్రకటనలోని ప్రధానమైన ప్రయోజనాలివే.

పోతే, శ్రీ శాస్త్రికి కలిగిన రెండవ అభిప్రాయమేమంటే, ఇప్పుడు చేయబడిన సంయుక్త ప్రకటనకంటె మెరుగైన ప్రకటన రావడం కష్టమని. ఎలాంటి ప్రకటన చేయకుండా ఆయన వూరుకుని వుండవచ్చు. అప్పుడు ఏమి జరిగివుండేది? ఇండో-పాక్ సరిహద్దు వెంట ఇప్పటికి ఉద్రిక్త కొనసాగి ఉండేకాక, ఈ సమస్య తిరిగి భద్రతాసంఘానికి వెళ్ళివుండేది.

కాశ్మీర్ విషయంలో ఇండియాను సమర్థించిన రాజ్యాంగ సోవియెట్ యూనియన్, అది కూడా ఆగస్టు అయిదవ తేదీ స్థావరాలకు ఇండియా ఉపసంహరించుకొనాలన్న తీర్మానానికి కట్టుబడివుంది. ఇందుకు మనం అంగీకరించకపోతే, రష్యా కూడా కాశ్మీర్ సమస్యపై మనలను సమర్థించదు అది భద్రతాసంఘంలో మన తరపున వీటో చేయడానికి ముందుకు వచ్చేదికాదు.

అంతే కాక, అయూబ్‌తో చర్చలలో శ్రీ శాస్త్రికి మరొక విషయం స్పష్టమైన. పర్వతపుకనుమలనుంచి ఇండియా ఉపసంహరించుకొనడమే అయూబ్ ప్రధాన లక్ష్యంగా కనపించింది. పర్వతపు కనుమల నుంచి ఇండియా ఉపసంహరించు కొనకపోతే, కాశ్మీర్‌రంగంనుంచి తాము వైదొలగబోమని అయూబ్ స్పష్టం చేశారు. అలా అయితే, లాహోర్, సియాల్‌కోటరంగాల నుంచి ఇండియా ఉపసంహరించుకొనబోదని శ్రీ శాస్త్రి సమాధానమిచ్చారు.

లాహోర్, సియాల్‌కోట సమీపంలో భారతీయ సైనికులుండడం పాకిస్తాన్‌కు తీవ్ర సమస్యగా తయారైంది. ఎంతబుజాయించినా, ఇది నిజం. స్వదేశంలో చిక్కులురాకుండా చేసుకొనడానికి ఇండియా సైన్యాలను లాహోర్ సియాల్‌కోట రంగాలనుంచి ఎంత త్వరగా ఉపసంహరింపజేస్తే అయూబ్‌కు అంత మంచిది.

### అయూబ్ ఆంతర్యం

అయూబ్ స్వయంగా సైనికుడు; తన దేశరక్షణ బాధ్యత అన్నిటికంటే ఎక్కువగా ఏమీ ఎరుగనివాడు; ఇండియాపై పాకిస్తాన్ సైనికం విజయం సాధించడం అసంభవమని అయూబ్‌ఖాన్ గ్రహించాడన్న సంగతి శ్రీ శాస్త్రికి అవగతమైంది. ఇండియా సైనికంగా బలవత్తరమైనదేశం కనుక పాకిస్తాన్‌ను నాశనం చేయగల ప్రమాదం కలదనికూడా ఒకప్పుడు అయూబ్‌ఖాన్ ఆందోళన వెల్లడించాడు. ఈ ఆందోళన నిజంకావచ్చు; నటనకావచ్చు. అయితే, తన దేశాన్ని సాధ్యమైనంత స్వల్ప నష్టంతో బయటపడవేయడానికి ఆగస్టు అయిదవ తేదీ పరిస్థితి పునరుద్ధరణ ఒక్కటే మార్గమని అయూబ్‌ఖాన్ ఆమోదించుకున్నట్టు శ్రీ శాస్త్రి గ్రహించారు.

ఇండో-పాకిస్తాన్ సంబంధాలను చర్చించడానికి తనతో ఎవరిని తీసుకురాదలచలేదని కూడా ఒక సందర్భంలో అయూబ్‌ఖాన్ తన భావాన్ని శ్రీ శాస్త్రికి సూచనగా తెలియజేశారు. ఇది భుట్టో కూడా కనిపెట్టే వుంటాడు. బహుశా తన విదేశాంగ మంత్రిని చర్చలకు దూరంగా వుంచాలని పాకిస్తాన్ ప్రెసిడెంట్ ఉద్దేశం కావచ్చు. ఏమైనా, భుట్టోవంటి తీవ్రవాదుల మూర్ఖ విధానాలవల్ల ఏర్పడే ప్రమాదకరపరిస్థితి నుంచి పాకిస్తాన్‌ను తప్పించినట్టు అయూబ్‌ఖాన్ ఇప్పుడు సంతృప్తి పడవచ్చు.

కాని ఒక విషయం గుర్తించాలి. పాకిస్తాన్ పొందిన అదనపు లాభం ఒకటున్నది సైన్యాలను ఉపసంహరించడానికి అంగీకారాల అత్యల్ప వ్యవధిని మాత్రమే తాష్కెంట్ ప్రకటన నిర్దేశించింది. ఇది సోవియెట్ ప్రధాని అభీష్టానుసారమే జరిగింది. శ్రీ శాస్త్రి మరి తన నైమ్మదినెమ్మదిగా, అంటే మూడు నెలల వ్యవధిలో-పాకిస్తాన్ తాష్కెంట్ ప్రకటనలోని సూత్రాలను సమ్మతంగా అమలుపరుస్తుందో చూసేటట్ట వ్యవధినిస్తే-ఉపసంహరణ జరపాలని భావించినట్టు కనబడుతుంది, కాగా ఆగస్టు అయిదవ తేదీ స్థావరాలకు ఉపసంహరించడం అవసరమనే విషయాన్ని ఒకసారి అంగీకరించిన తరువాత, అది ఎంత తరగా జరిగితే అంత మంచిదని కోసిగిన్ ఆశించినట్టున్నారు. భారత సైనిక సలహా వాస్తు కూడా ఉపసంహరణను ఆరు వారాలు చాలునని అంగీకరించారు.

### శ్రీ శాస్త్రి చేసిన సాహసం

చివరకి తేలిన పర్యవసానమిది: శ్రీ శాస్త్రి సాహసంతో పాకిస్తాన్ ప్రెసిడెంట్ చూపిన పట్టుదలను సడలించాడు. శాంతియుతంగా వివాదాలను పరిష్కరించుకోవాలని అయూబ్‌ఖాన్ చేసిన వాగ్దానాన్ని నమ్మాడు. ఏవాగ్దానమైన అది అమలు జరగడంపై ఆధారపడి వుంటుంది. పాకిస్తాన్ ప్రెసిడెంట్ కూడా పూర్వపు వివాదాలను తాను ఎలా మార్చివేసింది, కాశ్మీర్ పరిష్కారం కావడానికి ముందు మిగతా వివాదాలన్నిటిని శాంతియుతంగా పరిష్కరించి తన ప్రజలకు నచ్చ చెప్పవలసి వుంటుంది. ఉభయపక్షాలకు ఈ విధంగా తమ ప్రజలకు సర్దిచెప్పవలసిన బాధ్యత తప్పదు.

పాకిస్తాన్ కనుక ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే రంగంలోకి సోవియెట్ యూనియన్ కూడా రాక తప్పదని శ్రీ శాస్త్రి అనుకున్నారు. నిజానికి, ప్రకటనపై సాక్షి సంతకం పెట్టవలసిందిగా శ్రీ శాస్త్రి కోసిగిన్‌ను అడిగారు.

అది జరిగితే సోవియెట్ యూనియన్ కూడా ప్రకటనలో భాగస్వామిని అయ్యేది. కాని పాకిస్తాన్ ఈ కూడికకు సమ్మతించలేదు. అందుకే ప్రకటనలో సాక్షి సంతకానికి వదలిపెట్టిన భాగీస్థలాన్ని ఆఖరి నిమిషంలో తొలగించి వేయవలసివచ్చింది. ఏమైనా సంతకాలు సోవియెట్ ప్రధాని సమక్షంలో జరిగాయి కనుక సోవియెట్ ప్రభుత్వంపై ప్రత్యేక బాధ్యత వుంటుందని శ్రీ శాస్త్రి సంతృప్తి చెందారు.

దీన్నిబట్టి శ్రీ శాస్త్రి ఎంత మానసిక భారక శ్రమ పడ్డారో ఊహించుకోవచ్చు. మామూలు వ్యక్తికికూడా ఈ శ్రమ భరించరానిదిగా వుండివుండేదే. శ్రీ శాస్త్రివంటి ఇదివరకొకసారి హృద్రోగానికి లోనైన వ్యక్తికి మరింత దుర్భరమై వుంటుందో ఆలోచించుకోవచ్చు.

### కాశ్మీర్ సమస్య ఎక్కడ?

ఇంతకీ కాశ్మీర్ సమస్య ఇప్పటికెక్కడ వున్నట్టు? శ్రీ శాస్త్రి, అయూబ్‌ఖాన్‌లు తాష్కెంట్‌లో తమ తమ దృక్పథాలను పునర్విశదం చేశారు. సమస్య అక్కడే మిగిలిపోయిందా; ఎల్లకాలానికీ అది అక్కడే వుండి పోతుందా! కాశ్మీర్ సమస్య రాజకీయ పరిష్కార విషయాన్ని చర్చించాలా అక్కరలేదా అనేది భద్రతాసంఘమే నిర్ణయించుకోవాలని, లేదా ఉభయపక్షాల మధ్య చర్చలు జరుపుకోవచ్చని ఒక నాన్ ప్రతిపాదిని మొన్న ప్రకటించాడు వీలైతే సోవియెట్ ప్రభుత్వం కూడా ఈ విషయమై శ్రద్ధ తీసుకోవచ్చునని ఆశపడుతూ వుంటాడు. కాని తాష్కెంట్ వెళ్ళినప్పటి నుంచి శ్రీ శాస్త్రి కాశ్మీర్ గురించి చర్చించడం తన మీటింగ్‌ని కోసిగిన్‌కు, అయూబ్‌కు కూడా స్పష్టంచేశారు. కాశ్మీర్‌లో భారత సార్వభౌమ్య సమస్య ఇమిడి వుందని తెలుసు, దాని దృష్ట్యా ఒక దేశపు అంతరంగికి విషయాలలో మరొక దేశం కలగజేసుకోవాదన్న సూత్రాన్ని ప్రకటనలో శ్రీ శాస్త్రి చొప్పించవలసారు.

ఇండియా నుంచి కాశ్మీర్‌లో తానేమీ దక్కించుకోలేనని అయూబ్‌ఖాన్ గ్రహించారు. ఆగస్టు 5 వ తేదీ స్థావరాలను తిరిగి సంపాదించుకోవడమే మహద్భాగ్యంగా అయన భావించారు. కాశ్మీర్‌ను కలగంచ

(మిగతా 6 వ పేజీలో)



ఆఖరి ఛాయాచిత్రం

తాష్కెంట్‌లో తాను బసచేసిన భవనంలో కిటికీవద్ద నిలబడి చూస్తున్న శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి

## శ్రీ కె. రంగస్వామి

లకు నచ్చచెప్పడానికి ఆయన ఏమి సాధించగలిగారు? పాకిస్తాన్ చేసినందల్లా ఇండియాతో విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనగలనని సమితి ప్రణాళిక ప్రకారం అంగీకరించడమే కాదా? కేవలం పాకిస్తాన్ చేసే పట్టిప్రకటనను విశ్వసించడానికి ఆయన ఎందుకు అంగీకరించారు? సమితి ప్రణాళిక గతంలో పాకిస్తాన్ ఎన్నిసార్లు ఉల్లంఘించ లేదు?

### ప్రతిపాదనలు, ప్రత్యామ్నాయాల

సమితి ప్రణాళికలో పేర్కొన్న దానికంటె స్పష్టంగా, నిర్దిష్టంగా పాకిస్తాన్ పట్టబడేటట్టు చేయడానికి శ్రీ శాస్త్రి యత్నించారు. ఆయన శాంతి, మిత్రత్వాల సందేశం పాకిస్తాన్‌కు ప్రతిపాదించారు. కాశ్మీర్‌సమస్య పరిష్కారమన్యోన్యకరకు దాన్ని చూడడానికైనా పాక్ ప్రెసిడెంట్ నిరాకరించారు. యుద్ధవిరమణ రేఖ అనుల్లంఘనీయమని ప్రకటించాలని శ్రీ శాస్త్రి మరొకసారి ప్రతిపాదించా . దీన్నికూడా అయూబ్ తిరస్కరించాడు. ఎందువల్లనంటే, అందుకు అంగీకరిస్తే, యుద్ధవిరమణ రేఖనే అంతర్జాతీయ సరిహద్దుగా అంగీకరించినట్టు కాలదు. ఏ పరిస్థితులలోను ఇండియాపై బలప్రయోగానికి దిగబోమని పాకిస్తాన్ ప్రకటించాలని శ్రీ శాస్త్రి తిరిగి ప్రతిపాదించారు.

అయితే, ఈ ప్రతిపాదన సయితం పాకిస్తాన్‌కు నచించలేదు. ఆ దశలో సోవియెట్ ప్రధాని కోసిగిన్ చర్చలలో ప్రత్యక్షజోక్యం కల్పించుకున్నారు.

రెండు అంశాలపై శ్రీ శాస్త్రి తన వైఖరిని శ్రీ కోసిగిన్‌కు నిర్ద్వంద్వంగా వివరించారు. కాశ్మీర్ విషయంలో చర్చించవలసిందీ ఏమీలేదని ఆయన స్పష్టంచేశారు. ఇండియాతో విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి పాకిస్తాన్ అంగీకరించకుండా, ఇండియా తన సైన్యాలను పర్వత కనుమల నుంచి ఉపసంహరించుకొనడానికి అంగీకరించడంలో అర్థంలేదని శ్రీ శాస్త్రి స్పష్టంచేశారు. శ్రీ శాస్త్రి, శ్రీ అయూబ్‌ల అభిప్రాయభేదాల వైఖరులవల్ల ప్రతిష్టంభన ఏర్పడింది.

ఈ ప్రతిష్టంభనకు పరిష్కారమార్గంగా సమితి ప్రణాళిక ప్రస్తావిని తీసుకువచ్చారు కోసిగిన్. శ్రీ శాస్త్రి ఉద్దేశ్యం నెరవేరినట్లయినా, సంయుక్త ప్రకటన పదజాలం విషయమై అభిప్రాయభేదాలు ఏర్పడ్డాయి.

అదివరలోనాడు రాత్రి తీవ్రమయిన చర్చోపచర్చలు జరిగినప్పటికీ "ఇరు పక్షాలు పాకిస్తాన్‌లు తమ వివాదాలను శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించుకొనడానికి" అన్న పదజాలంపై ఒప్పందం కుదిరింది. అయితే, గతంలో జరిగిన సంఘటనలదృష్ట్యా ఇది చాలుతుందా? అన్నప్రశ్న శ్రీ శాస్త్రిని వేధించింది.

తాను తీసుకొనబోయే ధైర్య కల్పించే చిక్కులు శ్రీ శాస్త్రికి తెలుసు, ఈ ప్రకటన మంచి చెడ్డల విషయం అలా వుంచి. ఈ సందర్భంలో వ్యక్తిగత విషయం కూడా ఒకటి వుంది.

గత సెప్టెంబర్ 20 వ తేదీన భద్రతా సంఘం చేసిన తీర్మానంలోని "యుద్ధవిరమణ"కు సంబంధించిన భాగాన్ని మాత్రమే ఇండియా ఆమోదించినట్టు అయన లోగడ చేసిన అనేక ప్రసంగాలలో స్పష్టంచేశారు.

అంతేకాక, పర్వతాల కనుమల నుంచి ఇండియా తన సైన్యాలను ఉపసంహరించుకొనబోదని, ఉపసంహరించుకున్నా, తిరిగి దుర్మార్గమణ ఇరవబోదని పాకిస్తాన్ "హామీ" యిచ్చినప్పుడే సాధ్యమని అయన లోగడ పెక్కు సార్లు స్పష్టంచేశారు.

సమితి ప్రణాళికను పాకిస్తాన్ పునరుద్ఘాటించినంత మాత్రాన అలాంటి "హామీ" లభించగలదా? నిజానికి అసలు తమ వారెవ్వరు కాశ్మీర్‌లోకి దొంగచాటు వెళ్ళలేదని అయూబ్ వాదించారు. మొదటినుంచి ఇండియా ప్రాధాన్యమిస్తున్న "అక్రమ ప్రవేశకుల" విషయం తాష్కెంట్ చర్చలలో మరుగున పడిపోయింది.

### ఆగస్టు అయిదునాటి స్థావరాల

ఆగస్టు అయిదవ తేదీ నాటి స్థావరాలకు ఇండియా సైన్యాలు ఉపసంహరించబడడం అవసరమని శ్రీ శాస్త్రి గుర్తించారు. భద్రతా సంఘం తీర్మానంలో "సేనల ఉపసంహరణ" భాగానికి ఇండియా అంత ఇష్టపడలేదన్నమాట నిజమే. అయితే, భద్రతా సంఘం సమావేశంలో ఈ విషయమై చర్చ జరిగినప్పుడు ఇండియా దృక్పథం స్పష్టపరచేయబడలేదు. ఈ విషయమై ఇండియా వైఖరిని గురించి భద్రతాసంఘం సభ్యులకు కూడా వ్యక్తిగతంగా వివరించబడలేదు. ఇండియాపై బలప్రయోగానికి దిగబోమని పాకిస్తాన్ అంగీకరించింది కనుక, ఆగస్టు అయిదవ తేదీ నాటి స్థావరాలకు ఇండియా ఉపసంహరించుకున్నా పరవాలేదని శ్రీ శాస్త్రి భావించారు. తాష్కెంట్ ప్రకటనలోని ప్రధానమైన ప్రయోజనాలివే.

పోతే, శ్రీ శాస్త్రికి కలిగిన రెండవ అభిప్రాయమేమంటే, ఇప్పుడు చేయబడిన సంయుక్త ప్రకటనకంటె మెరుగైన ప్రకటన రావడం కష్టమని. ఎలాంటి ప్రకటన చేయకుండా ఆయన వూరుకుని వుండవచ్చు. అప్పుడు ఏమి జరిగివుండేది? ఇండో-పాక్ సరిహద్దు వెంట ఇప్పటికి ఉద్రిక్త కొనసాగి ఉండేకాక, ఈ సమస్య తిరిగి భద్రతాసంఘానికి వెళ్ళివుండేది.

కాశ్మీర్ విషయంలో ఇండియాను సమర్థించిన రాజ్యాంగ సోవియెట్ యూనియన్, అది కూడా ఆగస్టు అయిదవ తేదీ స్థావరాలకు ఇండియా ఉపసంహరించుకొనాలన్న తీర్మానానికి కట్టుబడివుంది. ఇందుకు మనం అంగీకరించకపోతే, రష్యా కూడా కాశ్మీర్ సమస్యపై మనలను సమర్థించదు అది భద్రతాసంఘంలో మన తరపున వీటో చేయడానికి ముందుకు వచ్చేదికాదు.

అంతే కాక, అయూబ్‌తో చర్చలలో శ్రీ శాస్త్రికి మరొక విషయం స్పష్టమైన. పర్వతపుకనుమలనుంచి ఇండియా ఉపసంహరించుకొనడమే అయూబ్ ప్రధాన లక్ష్యంగా కనపించింది. పర్వతపు కనుమల నుంచి ఇండియా ఉపసంహరించు కొనకపోతే, కాశ్మీర్‌రంగంనుంచి తాము వైదొలగబోమని అయూబ్ స్పష్టం చేశారు. అలా అయితే, లాహోర్, సియాల్‌కోటరంగాల నుంచి ఇండియా ఉపసంహరించుకొనబోదని శ్రీ శాస్త్రి సమాధానమిచ్చారు.

లాహోర్, సియాల్‌కోట సమీపంలో భారతీయ సైనికులుండడం పాకిస్తాన్‌కు తీవ్ర సమస్యగా తయారైంది. ఎంతబుజాయించినా, ఇది నిజం. స్వదేశంలో చిక్కులురాకుండా చేసుకొనడానికి ఇండియా సైన్యాలను లాహోర్ సియాల్‌కోట రంగాలనుంచి ఎంత త్వరగా ఉపసంహరింపజేస్తే అయూబ్‌కు అంత మంచిది.

### అయూబ్ ఆంతర్యం

అయూబ్ స్వయంగా సైనికుడు; తన దేశరక్షణ బాధ్యత అన్నిటికంటే ఎక్కువగా ఏమీ ఎరుగనివాడు; ఇండియాపై పాకిస్తాన్ సైనికం విజయం సాధించడం అసంభవమని అయూబ్‌ఖాన్ గ్రహించాడన్న సంగతి శ్రీ శాస్త్రికి అవగతమైంది. ఇండియా సైనికంగా బలవత్తరమైనదేశం కనుక పాకిస్తాన్‌ను నాశనం చేయగల ప్రమాదం కలదనికూడా ఒకప్పుడు అయూబ్‌ఖాన్ ఆందోళన వెల్లడించాడు. ఈ ఆందోళన నిజంకావచ్చు; నటనకావచ్చు. అయితే, తన దేశాన్ని సాధ్యమైనంత స్వల్ప నష్టంతో బయటపడవేయడానికి ఆగస్టు అయిదవ తేదీ పరిస్థితి పునరుద్ధరణ ఒక్కటే మార్గమని అయూబ్‌ఖాన్ ఆమోదించుకున్నట్టు శ్రీ శాస్త్రి గ్రహించారు.

ఇండో-పాకిస్తాన్ సంబంధాలను చర్చించడానికి తనతో ఎవరిని తీసుకురాదలచలేదని కూడా ఒక సందర్భంలో అయూబ్‌ఖాన్ తన భావాన్ని శ్రీ శాస్త్రికి సూచనగా తెలియజేశారు. ఇది భుట్టో కూడా కనిపెట్టే వుంటాడు. బహుశా తన విదేశాంగ మంత్రిని చర్చలకు దూరంగా వుంచాలని పాకిస్తాన్ ప్రెసిడెంట్ ఉద్దేశం కావచ్చు. ఏమైనా, భుట్టోవంటి తీవ్రవాదుల మూర్ఖ విధానాలవల్ల ఏర్పడే ప్రమాదకరపరిస్థితి నుంచి పాకిస్తాన్‌ను తప్పించినట్టు అయూబ్‌ఖాన్ ఇప్పుడు సంతృప్తి పడవచ్చు.

కాని ఒక విషయం గుర్తించాలి. పాకిస్తాన్ పొందిన అదనపు లాభం ఒకటున్నది సైన్యాలను ఉపసంహరించడానికి అరవారాల అత్యల్ప వ్యవధిని మాత్రమే తాష్కెంట్ ప్రకటన నిర్దేశించింది. ఇది సోవియెట్ ప్రధాని అభీష్టానుసారమే జరిగింది. శ్రీ శాస్త్రి మరి తన నెమ్మదినెమ్మదిగా, అంటే మూడు నెలల వ్యవధిలో-పాకిస్తాన్ తాష్కెంట్ ప్రకటనలోని సూత్రాలను సమ్మతంగా అమలుపరుస్తుందో చూసేటట్ట వ్యవధినిస్తే-ఉపసంహరణ జరపాలని భావించినట్టు కనబడుతుంది, కాగా ఆగస్టు అయిదవ తేదీ స్థావరాలకు ఉపసంహరించడం అవసరమనే విషయాన్ని ఒకసారి అంగీకరించిన తరువాత, అది ఎంత తరగా జరిగితే అంత మంచిదని కోసిగిన్ ఆశించినట్టున్నారు. భారత సైనిక సలహా వాస్తు కూడా ఉపసంహరణకు ఆరు వారాలు చాలునని అంగీకరించారు.

### శ్రీ శాస్త్రి చేసిన సాహసం

చివరకి తేలిన పర్యవసానమిది: శ్రీ శాస్త్రి సాహసంతో పాకిస్తాన్ ప్రెసిడెంట్ చూపిన పట్టుదలను సడలించాడు. శాంతియుతంగా వివాదాలను పరిష్కరించుకోవాలని అయూబ్‌ఖాన్ చేసిన వాగ్దానాన్ని నమ్మాడు. ఏవాగ్దానమైన అది అమలు జరగడంపై ఆధారపడి వుంటుంది. పాకిస్తాన్ ప్రెసిడెంట్ కూడా పూర్వపు వివాదాలను తాను ఎలా మార్చివేసింది, కాశ్మీర్ పరిష్కారం కావడానికి ముందు మిగతా వివాదాలన్నిటిని శాంతియుతంగా పరిష్కరించి తన ప్రజలకు నచ్చ చెప్పవలసి వుంటుంది. ఉభయపక్షాలకు ఈ విధంగా తమ ప్రజలకు సర్దిచెప్పవలసిన బాధ్యత తప్పదు.

పాకిస్తాన్ కనుక ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే రంగంలోకి సోవియెట్ యూనియన్ కూడా రాక తప్పదని శ్రీ శాస్త్రి అనుకున్నారు. నిజానికి, ప్రకటనపై సాక్షి సంతకం పెట్టవలసిందిగా శ్రీ శాస్త్రి కోసిగిన్‌ను అడిగారు.

అది జరిగితే సోవియెట్ యూనియన్ కూడా ప్రకటనలో భాగస్వామిని అయ్యేది. కాని పాకిస్తాన్ ఈ కూడికకు సమ్మతించలేదు. అందుకే ప్రకటనలో సాక్షి సంతకానికి వదలిపెట్టిన భాగీస్థలాన్ని ఆఖరి నిమిషంలో తొలగించి వేయవలసివచ్చింది. ఏమైనా సంతకాలు సోవియెట్ ప్రధాని సమక్షంలో జరిగాయి కనుక సోవియెట్ ప్రభుత్వంపై ప్రత్యేక బాధ్యత వుంటుందని శ్రీ శాస్త్రి సంతృప్తి చెందారు.

దీన్నిబట్టి శ్రీ శాస్త్రి ఎంత మానసిక, శారీరక శ్రమ పడ్డారో ఊహించుకోవచ్చు. మామూలు వ్యక్తికికూడా ఈ శ్రమ భరించరానిదిగా వుండివుండేదే. శ్రీ శాస్త్రివంటి ఇదివరకొకసారి హృద్రోగానికి లోనైన వ్యక్తికి మరింత దుర్భరమై వుంటుందో ఆలోచించుకోవచ్చు.

### కాశ్మీర్ సమస్య ఎక్కడ?

ఇంతకీ కాశ్మీర్ సమస్య ఇప్పటికెక్కడ వున్నట్టు? శ్రీ శాస్త్రి, అయూబ్‌ఖాన్‌లు తాష్కెంట్‌లో తమ తమ దృక్పథాలను పునర్విశదం చేశారు. సమస్య అక్కడే మిగిలిపోయిందా; ఎల్లకాలానికీ అది అక్కడే వుండి పోతుందా! కాశ్మీర్ సమస్య రాజకీయ పరిష్కార విషయాన్ని చర్చించాలా అక్కరలేదా అనేది భద్రతాసంఘమే నిర్ణయించుకోవాలని, లేదా ఉభయపక్షాల మధ్య చర్చలు జరుపుకోవచ్చని ఒక నాన్ ప్రతిపాదిని మొన్న ప్రకటించాడు వీలైతే సోవియెట్ ప్రభుత్వం కూడా ఈ విషయమై శ్రద్ధ తీసుకోవచ్చునని ఆశపడుతూ వుంటాడు. కాని తాష్కెంట్ వెళ్ళినప్పటి నుంచి శ్రీ శాస్త్రి కాశ్మీర్ గురించి చర్చించడం తన మీటింగ్‌ని కోసిగిన్‌కు, అయూబ్‌కు కూడా స్పష్టంచేశారు. కాశ్మీర్‌లో భారత సార్వభౌమ్య సమస్య ఇమిడి వుందని తెలుసు, దాని దృష్ట్యా ఒక దేశపు అంతరంగికి విషయాలలో మరొక దేశం కలగజేసుకోవాదన్న సూత్రాన్ని ప్రకటనలో శ్రీ శాస్త్రి చొప్పించవలసారు.

ఇండియా నుంచి కాశ్మీర్‌లో తానేమీ దక్కించుకోలేనని అయూబ్‌ఖాన్ గ్రహించారు. ఆగస్టు 5 వ తేదీ స్థావరాలను తిరిగి సంపాదించుకోవడమే మహద్భాగ్యంగా అయన భావించారు. కాశ్మీర్‌ను కలగంచ

(మిగతా 6 వ పేజీలో)

## * మృత్యుంజయుడు *

అప్పుడే కన్నుమూశావా శాస్త్రీజీ!
చెప్పకుండా వెళ్లిపోయావా నాయకమణీ

# "ఎంత సాత్త్వికుడో అంత వజ్రసంకల్పుడు"

## శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి బ్రిటిష్ పత్రికల జోహార్లు

శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ఆకస్మిక నిర్యాణ వార్త బ్రిటిష్ పాఠకులను ఎంతగా కదిలించి వేసిందో లండన్ పత్రికలు ప్రచురించిన వార్తలనేమి, వ్యాఖ్యలనేమి ఏమాత్రంగా పరికిస్తే అవగతమౌతుంది.

"ఇండియాకు చెప్పుమీద దెబ్బతగులుతున్నది. ఒక సంక్షోభం తరువాత మరొకటి సంభవిస్తున్న ఈ సమయంలో మరణించాలా శ్రీ శాస్త్రి?" అని "గార్డియన్" పత్రిక సంపాదకీయంలో వాపోయింది.

ఏ పత్రికను చూచినా ఇండియాకు సంభవించిన తీరనిలోటును గురించిన విచారమే, భవితవ్యాన్ని గురించిన ఆందోళనే సంపాదకీయ వ్యాసాలలో వ్యక్తమైంది.

"లాజీ కుదర్చడంలో, మధ్యవర్తిత్వం వహించడంలో, భిన్నవర్గాలను ఒక తాటిపైకి తీసుకురావడంలో ఆయన నేర్పును బట్టే శ్రీ శాస్త్రిని నాయకుడుగా ఎన్నుకోవడం జరిగింది కాని, ప్రెసిడెంట్ ట్రూమన్, లార్డ్ అట్లీలవలె పైకి నిర్లిప్తంగా వున్నట్టు కనిపిస్తూనే, ఆయన తనపై పడిన గురుతర బాధ్యతల నిర్వహణకు వలసిన సామర్థ్యం తనకు కలదని నిరూపించుకున్నాడు." అని "గార్డియన్" వ్రాసింది.

### "టైమ్స్" వ్యాఖ్య

లండన్ "టైమ్స్" పత్రిక సాధారణంగా మొదటిపేజీని అడ్వర్టయిజ్‌మెంట్లతో నింపివేస్తుందే తప్ప వార్తలు ప్రచురించదు. కాని ఈ సంప్రదాయాన్ని అది మొన్న ఉల్లంఘించి, మొదటిపేజీ పైభాగంలో 'మిస్టర్ శాస్త్రి డైస్" (శ్రీ శాస్త్రి నిర్యాణం) అని ప్రచురించింది. ఈ వార్తను ఎంత ప్రధానంగా అది పరిగణించిందో దీన్ని బట్టే గ్రహించవచ్చు.

శ్రీ శాస్త్రి జీవితచరిత్రను సుదీర్ఘ వ్యాసంగా ప్రచురిస్తూ శ్రీ నెహ్రూ స్థానంలో శ్రీ శాస్త్రి ప్రధానమంత్రిగా ఎన్నిక కావడం ఆయన పరిపాలనా సామర్థ్యం వల్లనే, రాజకీయ దక్షత, ప్రజాదరం, సహచరుల పట్ల గౌరవభావం వల్లనే" అని "టైమ్స్" పేర్కొన్నది.

శ్రీ శాస్త్రి వీరయానికి ఒక ఉదాహరణగా 1956లో ఒక రైల్వే ప్రమాదం జరిగినప్పుడు రైల్వే శాఖామంత్రి పదవికి ఆయన ఇచ్చిన రాజీనామాను లండన్ పత్రికలన్నీ పేర్కొన్నాయి.

"శ్రీ శాస్త్రి తరువాత ఏమిటి?' అనేది ఇక్కడ బహళంగా చర్చించబడుతున్న ప్రశ్నలలో ఒకటి.

"తాష్కెంట్ సభ ఫలితాన్ని శ్రీ శాస్త్రి నిర్యాణం వృథా చేస్తే అది మరింత హైమైన విషాద సంఘటన కాగలదు. కొత్త పరిపాలనలో, క్లిష్ట చర్చలు జరిపి ఆయన వ్యక్తిగత విజయాన్ని సాధించిన క్షణంలోనే ఆయన మృతి సంభవించింది. ఆయన ఎంత నిరాడంబరుడో అంత ఉజ్జ్వలంగా ఆయన మరణం తటస్థించింది. అదిహాడా పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాలు నెలకొనగలవని పలువురు ఆశిస్తున్న సమయంలో జరిగింది... ఇండియా తన ఇరుగు పొరుగున గల చిన్న రాజ్యాలతో సంబంధాలను అభివృద్ధి చేసుకోవడం శ్రీ శాస్త్రి కృషివల్లనే జరిగింది. ఆయనవల్లనే నేపాల్, బర్మా, సింహళం అన్నీ ఇండియాతో ఈనాడు మైత్రీభావంతో వ్యవహరిస్తున్నాయి. అదేవిధంగా పాకిస్తాన్‌తో సంబంధాలను అభివృద్ధి చేయడానికికూడా ఆయనొక్కడే తగినవాడని అనిపించింది . " అని "టైమ్స్" పత్రిక తన సంపాదకీయంలో వ్రాసింది.

### డెయిలీ టెలిగ్రాఫ్

"మున్ముందు ఎన్నో సవరకాలాలకు దారితీయగల దౌత్య విజయం, ప్రజాస్వామిక దేశాలు, కమ్యూనిస్టు రాజ్యాల (చైనా మినహా) కూడా ముక్తకంఠంతో ప్రశంసించిన దౌత్య విజయం ఈ విషాద సంఘటనతో కుంఠితమైపోయింది.

కాశ్మీర్ సమస్యకు బలియైపోయిన పెక్కుమంది వ్యక్తుల జాబితాకు శ్రీ శాస్త్రి పేరును కూడా చేర్చాలి. అర్భకునివలె కనిపించినా ఆయనలో ధీరత్వం, రాజకీయ చాతుర్యం, పట్టుదల, నాయకత్వ లక్షణాలు ప్రస్ఫుటమైనాయి.

తాష్కెంట్ ప్రకటన చేయడంలో ఉభయపక్షాలు కొన్ని త్యాగాలుచేశాయి. అన్నిటికంటె పేర్కొనవదగిన అంశం ఫిబ్రవరి 25వ తేదీనాటికి ఉభయసేనలు ఖచ్చితంగా ఉపసంహరించుకోవలన్నది. మిగతా అంశాలన్నీ ఉభయదేశాల సంబంధాలను పూర్వపు స్థాయికే కాక, ఇంకా అభివృద్ధి పరచగలవని ఆశించవచ్చు.

శ్రీ శాస్త్రి నిర్యాణదుఃఖంనుంచితేరుకున్న తరువాత అంతా సవ్యంగా జరిగితే, రష్యా కూడా పూర్వం వలె ప్రతిబంధకంగా కాక దోహదకరంగావున్నందున, కాశ్మీర్ సమస్య పరిష్కారం కాగల అవకాశాలను సృష్టించే పరిస్థితులు క్రమంగా ఏర్పడతాయని కూడా ఆశించవచ్చు. శ్రీ శాస్త్రి ఏ ఒప్పందంకోసం కృషి చేసి ప్రాణాలర్పించారో దాన్ని చిత్తశుద్ధితో అమలుపరచడమే ఉభయపక్షాలు ఆయన స్మృతిని గౌరవించడం కాగలదు" అని "డెయిలీ టెలిగ్రాఫ్" సంపాదకీయం వ్రాసింది

### "సన్"

"శాంతిని సాధిస్తూ శాస్త్రి మరణం" అని "సన్" పత్రిక శీర్షిక పెట్టింది, విసుగు, విరతి లేకుండా ఆయన క్రమించారని అది పేర్కొన్నది.

"డెయిలీ ఎక్స్‌ప్రెస్" విలేకరి రాబిన్ స్టార్జ్ తాను శ్రీ శాస్త్రి భౌతిక దేహాన్ని పుంచిన గదిలోకి భారతీయ విలేకరులతో పాటు వెళ్ళాని, భారత త్రివర్ణ పతాకంతో అచ్ఛాదించిన శ్రీ శాస్త్రి దేహంపై పుష్పగుచ్ఛాలు అలంకృతమై వున్నాయని వర్ణించారు. ఒక నౌకరు ప్రధాని తలక్రింద దిండుపెట్టి గొల్లున విలపించాడని, అలాగే శ్రీ శాస్త్రి వద్ద 25 ఏళ్ళు పనిచేసిన రామనాథ్ అనే నౌకరుకూడా ఆయన తలనిమురుతూ రోది చాడని అతడు వ్రాశాడు.

అపార ప్రచారం కలిగిన 'డెయిలీ మిర్రర్" పత్రిక శ్రీ శాస్త్రి, అయూబ్‌ఖాన్, కోసిగిన్‌ల ఫొటోలను ప్రచురిస్తూ "చిన్న చిమ్మచీకటి అంతిమ విజయం" అని వ్రాసింది

"శ్రీ శాస్త్రి అకృతికోసే పొట్టివాడు. వ్యక్తిత్వంలో, ఆయన శ్రీ నెహ్రూ విస్మృత అధికారం స్వీకరించిన నాటినుంచి క్రమక్రమంగా ఉన్నతుడవుకూ వచ్చాడు. ఇండియా, పాకిస్తాన్‌లమధ్య శాశ్వత శాంతికి తాష్కెంట్ ప్రకటన ప్రోది చేయగలిగితే అంతకన్న ఆయనకు మరి లభించగల ప్రశంస లేదు," అనికూడా "డెయిలీ మిర్రర్" వ్రాసింది.

విశేష ప్రచారం కలిగిన మరొక పత్రిక "డెయిలీస్కెచ్" ఇలావ్రాసింది: "సామాన్య ప్రజలను ఆయన ఎంత గాఢంగా ప్రేమించాడో అంత గాఢంగా సామాన్య ప్రజలాయనను ప్రేమించారు. అధికారాన్ని ఆయన చాలామంది పెద్దగా చెబుకూ వుండేవారు. కాని ఎన్నడు కోరలేదు. అదే ఆయనను వరించింది."

### ఫైనాన్షియల్ టైమ్స్

"శాంత స్వభావం, వినయం, దృఢత్వం- శ్రీ శాస్త్రిలో బ్రిటిష్ ప్రజలు చూసినవి, గౌరవించినవి ఈ గుణాలే"నని "ఫైనాన్షియల్ టైమ్స్" వ్రాసింది.

"శ్రీ శాస్త్రి సంస్కృత విద్వాంసుడు, మహాత్మాగాంధి దక్షిణాఫ్రికాలో యౌవన కాలం గడిపాడు; శ్రీ నెహ్రూ బ్రిటిష్ సంస్కృతిని పూర్తిగా విడనాడలేదు. కాగా శ్రీ శాస్త్రి నూటికి నూరు పాళ్ళు "భారతీయుడైన" మొదటి ప్రధాని" అని ఆ పత్రిక వ్రాసింది.

బ్రిటన్‌లో ఉదయం పత్రికలన్నీ శ్రీ శాస్త్రి మరణవార్తకు చాలా ప్రాధాన్యమిచ్చి ప్రచురించాయి. సాధారణ రాజకీయ నాయకునిగా కాక, బ్రిటిష్ ప్రజలకు ప్రేమాస్పదుడుగా ఆయనను పత్రికలు వర్ణించాయి. మరణానికి సంబంధించిన వార్తలను వివరంగా ఇవ్వడం, ప్రపంచ ప్రముఖుల జోహార్లను ప్రచురించడమే కాక, ఆయన జీవితచరిత్రను ప్రచురించాయి. దీర్ఘ సంపాదకీయాలు వ్రాశాయి. తాష్కెంట్ నుంచి వచ్చిన ఫొటోలను, శ్రీ శాస్త్రి తన కుటుంబీకులతో తీయించుకున్న ఫొటోలను కూడా ప్రచురించాయి.

### "డెయిలీ మెయిల్"

"ఆధ్యాత్మికంగా ఎంత ఉన్నతుడు! మానసికంగా ఎంత మహనీయుడు!"అని "డెయిలీ మెయిల్" వ్యాఖ్యానించింది. "శాంతిని ప్రేమించిన ఈ రాజకీయవేత్త,యుద్ధానికి వెనుదీయని ఈ ధీరోదాత్తునికి పాకిస్తాన్‌తో సామరస్యం కుదిర్చిన ఆ అంతిమ ప్రకటనే సముచితమైన ప్రశంసావాక్యం" అని కూడా ఆ పత్రిక వ్రాసింది.

### కింగ్‌స్లే మార్టిన్

ఈ నెల 22వ తేదీన ఇండియాలో మూడు వారాలపాటు పర్యటనకు రానున్న ప్రముఖ చిత్రకారుడయిన కింగ్‌స్లే మార్టిన్ శ్రీ శాస్త్రి నిర్యాణం ఇండియాకు అశనిపాతం వంటిదని వ్యాఖ్యానించారు.

"ఆయన సామర్థ్యాన్ని గురించి నాతో తొలి రోజులలో ఇంత చిన్న మనిషి అంత పెద్ద బాధ్యతను నిర్వర్తించగలడా అనిపించింది, ఆ తరువాత ఆయనను నేను లండన్‌లో కలుసుకున్నాను ఆయన ఎంత మెత్తనివాడో అంత దృఢమనస్కుడని నాకనిపించింది. శ్రీ శాస్త్రివంటి ఉదాత్తుడు మరొకడు లభిస్తే ఇండియా అదృష్టమే." అనికూడా కింగ్‌స్లే మార్టిన్ అన్నారు.

### బ్రిటిష్ ప్రజల సానుతాపం

తన సానుతాపాన్ని వ్యక్తీకరిస్తూ బ్రిటిష్ రాణి ఎలిజబెత్ పంపిన సంతాప సందేశం బ్రిటిష్ ప్రజల మనోభావాలను కూడా ప్రతిధ్వనించినదని చెప్పవచ్చు. మహాత్మా గాంధి తరువాత అంతటి మానవిక, నైతిక, రాజకీయ విజయాలను సాధించిన ఉన్నతవ్యక్తిగా శ్రీ శాస్త్రి బ్రిటిష్ ప్రజల హృదయాలను చూరగొన్నారు.

పాశ్చాత్య భావాలను తనవి చేసుకున్న శ్రీ నెహ్రూకు భిన్నంగా శ్రీ శాస్త్రి తన సిరాడంబరత, సరళమనస్కత, మానవిక దార్శ్యంతో ప్రజలను ఆకర్షించారు.

శ్రీ శాస్త్రి మరణంతో తాష్కెంట్ శాంతి ప్రకటన భగ్నంకాగలదని లండన్‌లో ఎవరూ భావించడంలేదు. తనతో సంధిచేసుకున్న వ్యక్తి మరణించినా, ఆయన తరువాత ప్రధాని పదవికి ఎవరు వస్తారో అయూబ్‌ఖాన్ వేచిచూడగలడని పలువురు భావిస్తున్నారు.

శ్రీ నందా తాత్కాలిక ప్రధానిగా పదవీ స్వీకారం చేసినా, అసలు ప్రధాని కాగల అవకాశాలున్నవారిలో శ్రీ వై. బి. చవాన్, శ్రీమతి గాంధి, శ్రీ మొరార్జీ దేశాయిల పేర్లు బాగా వినిపిస్తున్నాయి.

### టెలివిజన్ కార్యక్రమం

శ్రీ శాస్త్రి మరణవార్త చేరిన ఒక గంటలో బ్రిటిష్ టెలివిజన్ సంస్థ ఆయనకు సంబంధించిన డాక్యుమెంటరీ చిత్రాలను, జోహార్లను ప్రసారంచేసింది వ్యాఖ్యాతలు శ్రీ శాస్త్రి గుణగణాలను వర్ణిస్తూ "ఇండియాకు లభించిన అత్యుత్తమ ప్రధాని శ్రీ శాస్త్రి' అని పేర్కొన్నారు. కాలం గడిచినకొద్దీ ఆయన ఆత్మవిశ్వాసం ప్రస్ఫుటమైందని వారు ప్రశంసించారు. వాస్తవికదృష్టితో, శాంతంగా, ఆచ్ఛాదం లేకుండా ఆయన నిర్ణయాలు తీసుకునేవారని వ్యాఖ్యాతలు ప్రస్తుతించారు.

శ్రీ శాస్త్రి నిరాడంబరమైన బ్రహ్మాండమైన బాధ్యతలను ఒక్కొక్కటిగా నిర్వర్తిస్తుంటే లక్షలాది టెలివిజన్ ప్రేక్షకులు విస్మయులైనారు. ఆయన ఎదుర్కొన్న సమస్యలలో 48 కోట్ల మంది ప్రజల ఆహార సమస్య యుద్ధ సమయంలో నాయకత్వం, చైనా ప్రమాదం మొదలైన వాటిని పేర్కొంటూ ఒక బి.బి.సి. వ్యాఖ్యాత "వీటన్నికంటె మిన్న అయినది శ్రీ నెహ్రూ తరువాత ప్రధాని కావడమే"నని అన్నాడు. "అయినా శ్రీ శాస్త్రి కరకుగానే వ్యవహరించారు ఇండియా పరిపాలనలో ఆయన ఒక కొత్త శైలిని ప్రవేశపెట్టారు. దుర్బలంగా కనిపిస్తూనే దృఢంగా పరిపాలించాడు" అని ఆ వ్యాఖ్యాత వాక్రుచ్చాడు.

గత సంవత్సరం శ్రీ శాస్త్రి బ్రిటన్ సందర్శన టెలివిజన్‌లో చూపబడే సందర్భంలో ఆయనతో జరిగిన ఒక ఇంటర్వ్యూ ప్రసారం చేయబడింది. దానిలో శ్రీ శాస్త్రి ఇలా అన్నారు

"నేను పేదబ్రతుకు గడిపాను. నేనెన్నడూ ధనికుడినికాదు. మేము తీసుకోవలసిన శ్రద్ధ


## శ్రీ లాల్ బహదూర్ నిర్యాణ వార్తవిని యువకుని మృతి

### మంగళగిరిలో సంఘటన

మంగళగిరి, జనవరి 15— శ్రీ లాల్‌బహదూర్ నిర్యాణ వార్త విని వెంటనే ఇక్కడి సుప్రసిద్ధ కాంగ్రెసు సేవకుడు శ్రీ అంబటి రాంజనేయులు అనే యువకుడు మొన్న తెల్లవారుజామున హఠాత్తుగా మృతి చెందారు.

ఇతని అంత్యక్రియల సందర్భంలో పౌరులు జాతీయ పతాకాలు చేబూని పురవీధులలో ఊరేగారు.


అంతా సామాన్య మానవులగుపించే. వారిని నిర్లక్ష్యం చేస్తే మా దేశం మేమే చూశాస్తున్నదిగా రూపొందదోడు."

స్వాతంత్ర్య సమర కాలంనుంచి ఇండియాకు, భారతీయ నాయకులకు మిత్రుడైన లార్డ్ సోరెన్‌సన్ ఇలా అన్నారు "శ్రీ శాస్త్రి నిర్యాణంలో ఒక గొప్ప ఉజ్జ్వలత్వం వున్నది. ఎడుకంటే ఆయన తనజీవితంలో చేసిన చివరిపని శాంతి సాధన. ఇది గాంధీజీ సంప్రదాయానికి చెందిన చర్యకావడం ఒక్కటే ఈ దుఃఖసమయంలో నాకు ఊరట కలిగిస్తున్నది."

(నాఫెర్)

# బాలజ్యోతి

## శ్రీ లాల్ బహదూర్

బాలలూ! ఈ వారం మనం ఒక సూర్యవిన్యాసం మన ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి రష్యా దేశంలోని తాష్కెంట్‌లో ఆకస్మికంగా మరణించారు.

'చాచా శాస్త్రి' చిన్నప్పుడు చాలా దీనుడు. ఆయన తండ్రి ఒక ఉపాధ్యాయుడు. పాపం, శ్రీ శాస్త్రి దాదుడుగా వుండగానే ఆయన తండ్రి చనిపోయాడు. శ్రీ శాస్త్రి చాలా కష్టపడి చదువుకున్నాడు.

చిన్నప్పుడు ఆయన జీవితం కష్టాలతోనే గడిచింది. ఆయన పసివాడుగా వుండగా తల్లి ఆయనను ఎత్తుకొని అలహాబాద్‌లో జరుగుతున్న "కుంభమేళా"ను చూడడానికి వెళ్ళింది. ఆ ఉత్సవానికి లక్షలాది ప్రజలు వస్తారు. ఆ జనం రద్దీలో తల్లి చేతులలో వున్న పసిబిడ్డ క్రిందపడిపోయాడు. ఎంత వెతికినా కనిపించలేదు. చివరికి పోలీసులు కూడా వెతికారు. చివరికి ఆ పిల్లవాడు ఒక గంపలో కనిపించాడు. గంపలో దొరికిన ఆ బిడ్డ ఒకనాటికి ఇండియా ప్రధానమంత్రి అవుతారని ఎవరనుకున్నారు?

చిన్నప్పుడు ఆయన ప్రతిరోజు కొన్ని మైళ్ళదూరం నడచి, పాఠశాలకు వెళ్లేవారు. దారిలో ఒక నది వుండేది. బోటుకు అణా ఇచ్చి, దాన్ని దాటేవారు. ఒకరోజున బోటువాడు కిష్టవాడికి ఆయనవద్ద అణా కూడా లేదు. బోటు మనిషి బ్రతిమాలితే, డబ్బు లేకుండా నది దాటించడానికి ఒప్పుకోలేదు. అయినా, శాస్త్రి వెనక్కి వెళ్ళలేదు. పుస్తకాలపంచి నీటిలో తడిసిపోకుండా తలకుచుట్టి, నదిని ఈది, అవతలిఒడ్డుకు వెళ్ళారు! ఎంత పట్టుదలో చూశారా! పాఠశాలకు వెళ్ళడం ఒక రోజైనా ఆయన మానేసారుకారు.

పెద్దవారైన తరువాత కూడా ఆయన ఆ పట్టుదలను, దీక్షను వదిలిపెట్టలేదు. అందువల్లనే, పేదవాడుగా పుట్టినా, ఆయన స్వయం కృషితో, క్రమశిక్షణతో పైకి వచ్చారు. మన దేశపు ప్రధాన మంత్రి అయినారు. ప్రపంచ ప్రజలందరి మన్ననలను పొందారు.

## రాశిచక్రం

| | | | |
|---|---|---|---|
| | | గురు రాహు | |
| శని | రాశిచక్రం | | |
| రవి శుక్ర కుజ | | | |
| | కేతు | | |
| బుధ | | | |

**16-1-66 మొదలు 22-1-66 వరకు**

**గ్రహస్థితి :** వృషభంలో గురు, రాహువులు, వృశ్చికంలో కేతువు, ధనుస్సులో బుధుడు మకరంలో రవి, శుక్రులు కజుడు. 21 వ తేదీ వరకు మకరంలో, తరువాత కుంభంలో. కుభంలో శని, చంద్రుడు వృశ్చిక ధనుర్మకరాలలో.

* * *

వేయశనగ పప్పు నూనె ధరలు ఈ వారం పెరుగుతవి.

**మేషం :** (అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

వృత్తి విషయంలో ఈ వారంనుంచి అనుకూలంగా ఉంటుంది. గడచిన రెండు మాసాలలో వృత్తి ధోరణిలో గౌరవ మర్యాదలెక్కువగా ఉన్నా ధనరూపంలో ఎక్కువ అనుకూలత ఉండదు ఈ వారం నుంచి ధనలాభం బాగుంటుంది. ముఖ్యంగా వ్యాపారస్తుల బాగా ప్రోత్సాహదాయకంగా ఉంటుంది. కార్యకలాపాలు నిర్వహించే విషయంలోను, వ్యాపార నిర్వహణకు కావాలసిన ధనం విషయంలోను ఇతరుల పైన ఆధారపడవలసిన అవసరం ఉండదు ఉద్యోగంలో స్థానం మార్పు వస్తుంది. ఈ సంబంధంలో బాధ్యతలను నిర్వర్తించడంలో క్రమ కనబడినా గౌరవ, ధనాల విషయంలో లోటు ఉండదు. ఆస్తి, వస్తువులు కొనగలుగుతారు. కోర్టు వ్యవహారాలు అనుకూలం అయ్యే సూచనలు కనబడుతవి. 16,17,18 తేదీలలో ప్రయాణాలు, ధర్మకార్యాలకై పెద్ద ఖర్చులు.

**వృషభం :** (కృత్తిక 3 పా. రోహిణి మృగశిర 2 1, 2 పా.)

లౌకిక వ్యవహార కార్యకలాపాలలో ఈ వారం అనుకూలంగా ఉంటుంది ఇతరులు మీకు కొన్ని ఇబ్బందులు కలిగిస్తున్నా మీలో సమానమయిన ప్రజ్ఞ, హోదా, పలుకుబడి గలవారు మీమీద అభిమానంతో, అవసరమయిన సందర్భాలలో సహాయపడుతూ ఉంటారు. ఈవారం కుటుంబంలో ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం, సంతోషం కోసం పెద్దగా డబ్బు ఖర్చుఅవుతుంది వ్యాపారాలలో కొత్తదారులు తొక్కే అవకాశాలున్నవి. ఈ మార్పువల్ల మీ ఆదాయం క్రమంగా తగ్గినట్టు కనబడుతుంది. ఉద్యోగంలో బాధ్యతలు బాగా ఎక్కువ అవుతవి. ఆర్థికంగా బాగుంటుంది. స్థిరాస్తికి సంబంధించిన చిక్కు వ్యవహారాలు పరిష్కారం అవుతవి. పిల్లల చదువు సంధ్యలవంటి విషయాలలో కొన్ని చికాకులు ఉంటవి 21, 22 తేదీలలో సంతోష ప్రయాణాలు, అధికారులవల్ల అనుకూలత,

**మిథునం :** (మృగశిర 3, 4 పా ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈ వారం మీకు ప్రతివిషయంలోను, సహనంతో మెలగడం చాలా అవసరం. కుటుంబంలోని పనులను నిర్వర్తించేటప్పుడు మిగతావారి ఇష్ట, అయిష్టాలను తెలుసుకొని మెలగడం అవసరం. ఎదుటవారిని గురించి మీ ఇష్టానుసారం పోవద్దు. శుభకార్యాలు, పిల్లల ఆరోగ్యం, వస్తువులు, వస్త్రాలు మొదలయిన వి కొనడంవంటి సందర్భాలు ఈ చిక్కుసమస్యలు ఎదురౌతవి ఆటువంటి సమయాలలో పూర్తి బాధ్యత మీదు పైన పెట్టుకొంటే తరువాత నిందలు పైనవేసుకొనవలసి వుంటుంది. తలపెట్టిన పనులు తలచినట్టుగా నెరవేరడం లేదు అన్న వివారం పెట్టుకొనవద్దు. ఈ వారం స్థిరాస్తి కొనగలుగుతారు. ఈ సంబంధంలో డబ్బు చిక్కులు ఎదురయినా, ఆప్తమిత్రుల సహాయంతో ఆ చిక్కులను తప్పించుకొనగలుగుతారు. ఉద్యోగంలో సుఖంకన్నా కష్టం ఎక్కువ లాభంకన్నా నష్టంఎక్కువ, 20, 21 తేదీలలో కోర్టు వ్యవహారాలను గురించి త్రిప్పట, దండగఖర్చులు.

**కర్కాటకం :** (పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

ఈ వారం డబ్బును గురించిన చిక్కులు ఎక్కువగా వుంటవి చేతిలోంచి ఖర్చుపెట్టవలసిన మొత్తాలు ఎక్కువగా వుంటవి. చేతిలోకి వచ్చే మొత్తాలు తక్కువ. రావలసిన డబ్బు చేతిలోకి రావడానికి ఎన్నో ఇబ్బందులు అడ్డు వస్తవి వివాదాలకుకూడా దిగవలసి వస్తుంది. స్థిరాస్తి, వస్తు వాహనాలు మొదలయినవి కొనాలని ఆలోచనలు చేస్తారు గాని, ఈ ఆలోచనలు వారం మొదటి రోజులలో కొంచెంకూడా అనుకూలించే సూచనలు కూడా కనబడవు. వారం చివర రోజులలో పరిస్థితులు కొంతవరకు మెరుగుపడుతవి. ఐ ధువులలో మీకు డబ్బు ఈయవలసి వున్నవారు ఈయరు. మీకు సహాయం చేయగలవారు చేయరు. కుటుంబంలోని అప్తుల యోగక్షేమాల విషయంలో ఎక్కువగా శ్రద్ధ తీసుకొనవలసిన అవసరాలు వస్తవి. వృత్తులు- ఉద్యోగంకాని. వ్యాపారంకాని. లోగడ వున్నంత ప్రోత్సాహవంతంగా వుండవు. 18, 19, 20 తేదీలలో దుబారా ఖర్చులు, త్రిప్పట, వివాదాలు.

**సింహం :** (మఖ, పుబ్బ, ఉత్తర 1పా.)

మీ వల్ల ఉపయోగం పొందేవారు మీ ప్రజ్ఞను, శ్రద్ధను మెచ్చుకొనరు సరికదా పనికట్టుకొని నిరసిస్తూవుంటారు కొన్ని సమయాలలో మీరు ఎదురుతిరిగి దిక్కరించే సందర్భాలుకూడా వస్తవి. కొందరుమాత్రం మీ సమర్థతను తెలుసుకొంటారు. మీ పట్ల మామూలు గౌరవాభిమానాలు కలిగి ఉంటారు వారు ఈ సమయంలో సాంఘిక ధర్మకార్యాలలో బాధ్యతతైన వేసుకొని వ్యవహరించడం జరుగుతుంది. వ్యాపారాలలో లోగడ ఏర్పడిన చిక్కులు పరిష్కారం అవుతవి ఈ సంబంధంలో అంటే వ్యాపార సంబంధంలో కొత్త పథకాలు ప్రారంభించగలుగుతారు. ఈ మార్పులవల్ల మొదట్లో పెద్ద ప్రయోజనం కనబడకపోయినా క్రమంగా అనుకూలిస్తవి. ఉద్యోగంలో అధికారం, హోదా పెద్దగాఉంటవి ఆదాయంలో పెంపు దలకనబడదు. కోర్టు వ్యవహారాలలో అనుకూల సూచనలు కనబడుతవి. స్థిరాస్తి క్రయవిక్రయాలకు ఈ వారం అనుకూలంగానే ఉంటుంది. 17, 18 19 తేదీలలో సుఖలోపం విద్యా వ్యాసంగాలకు విఘ్నాలు, బండపులకై పెద్దఖర్చులు.

**కన్య :** (ఉత్తర 2, 3 4 పా. హస్త, చిత్త 1, 2 పా.)

కొందరితో మీరు వివాదాలాడుతుంటారు. వారివల్ల మీకు, మీవల్ల వారు మీమీ పనులు గడుపుకొంటూనే వుంటారు. ఈ వారంలో ఇదొక ప్రత్యేక విశేషం. మీరే ఎక్కువ పుంయోగం పొందగలుగుతారు. వ్యవహారాలకు సంబంధించిన ఆ దోరనలు, ఆలోచనలు ఎక్కువగా ఉంటవి. అయితే, మీరు ప్రతి అడుగునా జాగ్రత్తగా ఉంటూ, చిక్కులు, నష్టాలు ఏర్పడకుండా చూచుకొన గలుగితే స్థిరాస్తికి సంబంధించిన కార్యకలాపాలలో ఈ వారం విఘ్నాలు ఏర్పడవవి, కొంచెంకూడా ముందుకు సాగవు. మనస్సులో అనేక రకాల ఆందోళనలు నుత్పత్తిఅగుతూ ఉండడంవల్ల దేహారోగ్యంలో చిక్కులు ఏర్పడుతవి. ఈ చిక్కులకు మీరు ఔషధసేవచేయడంకన్నా, మనస్సును స్థిమితంగా ఉంచుకోడానికి శ్రద్ధచూపడం మంచిది. వ్యాపారాలలో లోగడకన్నా ప్రోత్సాహకంగా ఉంటుంది: తోటివారివల్ల తగిన సహాయం ఉంటుంది. ఉద్యోగంలో అశాంతి గా ఉంటుంది 21,22 తేదీలలో ఏర్పకార్యాలు, వ్యవహారాలను గురించి ప్రయాణాలు.

**తుల :** (చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

డబ్బువిషయంలో చిక్కుఎక్కువ. రావలసిన డబ్బుచేతికిరాదు. తప్పనిసరిగా చేయవలసిన ఖర్చుల మొత్తాలు పెరిగిపోతూ ఉంటవి. పిల్లల క్షేమారోగ్యాల విషయంలో బాగా జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా వారం మొదటి సగంలో ఎక్కువశ్రద్ధ చూపవలసిఉంటుంది. భూములు, ఇళ్లు మొదలయిన స్థిరరూప ధనాన్ని వృద్ధిపరిచుకొనడానికి, దానివల్ల తగిన లాభ ప్రయోజనం పొందడానికి అవకాశాలు ఏర్పడుతవి. వ్యవహార సందర్భాలలో ఏ రూపంలోనూ, మీరు తొందరపడవద్దు. ప్రతి విషయంలోనూ, నిదానంగా ఆలోచించుకొని, నిర్ణయాలు కావడం, వ్యవహరించడం చాలాఅవసరం కుటుంబంలోని వ్యక్తులమధ్య తలయెత్తిన సమస్యలు సర్దుబాటు అవుతవి. ఉద్యోగంలో గౌరవం, లాభం వృద్ధిఅవుతవి. మెప్పు పొందగలుగుతారు. వ్యాపారాలలో లోగడ కన్నా స్థిమితం కనబడుతుంది. 18, 19, 20 తేదీలలో ధనాదాయం. పుణ్యకార్యాలకై ఖర్చులు.

**వృశ్చికం :** (విశాఖ 4 పా. అనూరాధ జ్యేష్ఠ)

చాలా రోజులనుంచి మీరు అనుభవిస్తూ ఉన్న స్వాతంత్ర్యానికి భంగం వస్తుంది మీకు తరచు మీతోటి వారి యిష్టాయిష్టాలను తెలుసుకొంటూ, వారి అభిప్రాయాలకు కొంత అనుగుణంగా, మీ అభిప్రాయాలకున్న కొంత అనుకూలంగా ఉండేటట్టు చూచుకొంటూ వ్యవహరించాలి. కొన్ని సందర్భాలలో ఈ తీరు మీకు చిక్కుగా కోస్తూ ఉంటుంది. అయినా, మరి కొంత కాలంపాటు ఈ ధోరణి తప్పదు. ఈవారం లౌకిక వ్యవహారాలను గురించి ప్రయాణాలు చేయవలసివస్తుంది. ఈ ప్రయాణాల వల్ల కొంత ప్రయోజనం ఉంటుంది స్థిరాస్తికి విషయమైన లేదా దేనాలలో చిన్న వివాదాలు తలయెత్తవచ్చు. అయితే ఈ వివాదాలలో మీరు తొందరపడకుండా ఉండడం మంచిది వ్యాపారాలలో ఈ వారం బాగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. తగిన వ్యక్తులతో కలిసి అనేక రకాలుగా వృద్ధి చేయగలుగుతారు ఉద్యోగంలో పెరుగుటకన్నా స్థిమితం ఏర్పడుతుంది 21,22 తేదీలలో వ్యవహారాలు, పుణ్యకార్యాలనుగురించి డబ్బుఖర్చు

**ధనుస్సు:** (మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 పా.)

ఈ వారం మీ వృత్తి మార్గంలో కొన్ని చిక్కు సమస్యలు తలయెత్తుతవి మీరు ధనదాయానికి ప్రాధాన్యమిస్తారో, హోదాకు ప్రాధాన్యమిస్తారో నిర్ణయించుకోవలసిన సందర్భాలు వస్తవి కొంత తర్జన భర్జన అయిన మీదట మీరు హోదావైపే మొగ్గు మార్పడం జరగుతుంది. దీని ఫలితంగా చేతికి అందడానికి సిద్ధంగా ఉన్న లాభాన్ని కొంత వదులుకొన్నట్టే కనబడుతుంది. దీనిని మీ అంతర్యంగాను, తెలివితక్కువ గాను మీ ముఖ్యులలోనే కొందరు అనవచ్చు. దీనిని మీరు అంతగా పట్టించుకోకుండా ఉండడంవల్ల, మనశ్శాంతిని కాపాడుకొనగలుగుతారు. తద్వారా, కొంత కాలం తరువాత విశేషంగా లాభమున్ను పొందగలుగుతారు. కుటుంబంలో ధర్మకార్యాలు నిర్వహిస్తారు. విద్యావ్యాసంగాలలో ఈ వారం అనుకూలంగా ఉంటుంది వ్యవహారపు చికాకులు తగ్గుతవి. 16, 17 తేదీలలో సంతోష ఖర్చులు కారణంలేని తగాదాలు.

**మకరం :** (ఉత్తరాషాఢ 2, 3, 4 పా శ్రవణం, ధనిష్ఠ 1,2 పా).

లౌకిక కార్యకలాపాలలో మీ ప్రయత్నం ఎక్కువ అవసరం లేకుండా మంచి అనుకూలత సాధించుకొనగలుగుతారు. కుటుంబంలో అన్ని విధాలా ప్రశాంతంగా ఉంటుంది. ఈ వారం ముఖ్యబంధువులొకరు మీవల్ల తమకుటుంబసంబంధమయిన వ్యవహారాలలో సహాయం పొందడం కోసం వస్తారు. ఎన్నోఏండ్ల నుంచి సర్దుబాటు కాకుండా ఉన్న స్థిరాస్తి సంబంధమయిన మార్పులు, చేర్పులు, ఈ సమయంలో అమలులోకి వస్త

# కొత్త చిత్రం ప్రారంభం

హైదరాబాద్ మూవీస్‌వారు వారితాజా "అద్భుతరస" ప్రధాన చిత్రానికి మొన్న 13 వ తేదీన విజయా స్టూడియోలోని తొమ్మిదో నెంబరు ఫ్లోరులో ఉదయం 10-31 నిమిషాలకు "ప్రారంభోత్సవం" చేశారు. ఈ "మిస్టరీ" చిత్రంపేరు "అర్ధరాత్రి"

ఈ చిత్రంలో నాయికగా నటిస్తున్న కొత్త నటి "భారతి" మొదటి షాట్‌లో పాల్గొన్నది. పెరుమాళ్ళు, నిర్మల కూడా మొదటిరోజు షూటింగ్‌లో పాల్గొనడానికి "మేకప్"లో కనిపించారు. వేదోక్తంగా జరిగిన పూజానంతరం, "పూజామందిరంలో నాయిక, "హారతి" ఇవ్వడం మొదటిషాటుగా తీశారు.

ఈ ప్రారంభోత్సవానికి శ్రీయుతులు కె.ఎస్. ప్రకాశరావు, పి. రామానాయుడు, వి. ఎస్. రావు, పాలగుమ్మి పద్మరాజు, లింగమూర్తి, బి. ఆర్. నాయుడు, కె. వెంకటేశ్వరరావు, కోదండపాణి, ఆరుద్ర, జగ్గయ్య మున్నగు ప్రముఖులు అనేకులు విచ్చేసి, నిర్మాత గంగాధరరావుకు, "కొత్త" దర్శకుడు సాంబశివరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రథమంగా దర్శకత్వం చేపట్టిన శ్రీ సాంబశివరావు, నిర్మాత శ్రీ గంగాధరరావు సోదరులు. అనేక చిత్రాలకు సహాయ, సహకార దర్శకునిగాను, చిత్ర నిర్మాణ కార్యకర్తగాను, శ్రీ సాంబశివరావు అనుభవం గడించారు.

# వర్గీకృత ప్రకటనలు

## కోర్టు నోటీసు

శ్రీ విజయవాడ డి॥ మునసబ్ కోర్టులో

OS 376/1960 EP 77/62

DHRS :- శ్రీ రామ బరన్ అండ్ హార్ట్‌వేర్ కంపెనీ వగయిరాలు.

J. D. R :- ఎలోడ్ సోరాబ్జి షినాయ్.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని హైకోర్టువారి ఎదుట 17-1-66 తేదీ ఉదయం 10-30 లగాయతు బహిరంగ వేలం వేయబడును. కొనదలచినవారు పాటలో పాల్గొనగలరు.

షెడ్యూలు: కృష్ణా డి॥ విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా విజయవాడ తాలూకాలోని ప్రతివాదికి సర్వసంపూర్ణ స్వాధీన హక్కుగల క్రయములు గలిగినటువంటి ఈ దిగ్రీ బాకీ క్రింద సైల్ జప్తు కాబడి వేలం కాబోవు స్థిరాస్తి వివరం.

ము. వార్డు నె 12 రు బ్లాకు 6 రు రి. వార్డు నె 7రు N.T.S 222 రు డో. నె 12-15-7 (డో. నె 12-15-7/1; 12-15-7/2; నె 12-15-7/3 and 12-15-7/4 ల్లు గల భాగములతో కూడిన) ప్రస్తుతం డో. నె 13-9-853 రు గల చ. గ 330 ల స్థలం అందులోని రెండంతస్థుల మేడకు హద్దులు.

తూర్పు: స్టేషన్ రోడ్డు (నెహ్రూరోడ్డు) దక్షిణం: Khawaja Abdul Majid. పడమర: House of Reena Mohammad Mahamood. ఉత్తరం: I. Abdul Rashid.

ఈ హద్దుల మధ్య చ. గ 330 ల స్థలం అందులోని రెండంతస్థుల మేడ అందలి తల్పులు, దర్వాజాలు, కిటికీలు, ఎలెక్ట్రిక్ ఫిట్టింగ్సు సహా.

1. ఈ ఆస్తి మీద ది 5-12-56 గల రు 12,500/ ల్కు ది 21-11-61 గల రు 11,000/ ల్కున్నూగల తనఖా బాకీలు కున్నూ. రు 3170-64 లు మునిసిపల్ టాక్సుకున్నూ లోబడి సర్కారు పాట రు 30,000/-

2. ది 21-11-61 న రు 3500/-లు గల తనఖా ఈ దావాలో జప్తుకు దరిమిలా జరిగినందున లోబడనక్కరలేదు.

D. R. S. పూర్ణచంద్రరావు,
DHR అడ్వకేటు.

## కోర్టు నోటీసు

మ. రా. రా. శ్రీ విజయవాడ 2 వ అ॥ డి॥ ము॥ కోర్టువారి దివ్యసముఖమునకు

O. S. No 11 of 1962
E. P. No. 253 of 1965

Between:-
Maddula Kotiratnam...వాది, డిక్రీహోల్డరు
And
1. N. A. Shariff. S/o Azijulla Shariff Saheb
2. Saleha Begam alias sahensha Begum Saheba w/o. N.A. Shariff Saheb.

సాకిన్. 9/208, పేట, యెర్రమటీడు యెదుట, కర్నూలు, కర్నూలు DMC... ప్రతివాద్లు JDRS.

ఈ నెంబరు తనఖా డిక్రీ బాకీ షెడ్యూలు 1, 2 అయిటముల స్థిరాస్తిని వేలము వేయుటకు ఈ ప్రతివాద్లు JDRS.కు, సేల్‌నోటీసులను చేయించినను JDRS తీసుకొననందున కోర్టువారి పుత్తర్వులప్రకారం పేరు పట్టి కేషను నిమిత్తమయి ది. 19-1-1966వ తేదీ అయివున్నది. వాయిదా రోజు వుదయము 10 గంటలకు మీరు యీ పైకోర్టువారి యెదుట హాజరై మీ అక్షేపణలు తెల్పని యెడల మిమ్ములను Exparty చేయబడునని యిందుమూలముగా మీకు తెలియచేయడమయినది.

వాయిదా: ది. 19-1-1966

(Sd) K. Govinda Rao,
Advocate for the plaintiff,
Decree-holder.

## సవరణ

ది. 9-9-65 తేదీ "ఆంధ్రజ్యోతి" 3 వ పేజీలో మొదటి కాలంలోని వర్గీకృత ప్రకటనలలో, 2 వ ప్రకటనలోని 16, 17, 18 లైనులు అనగా 3, సంధ్యారాణి ఖాదీ అండ్ విలేజ్ యిండస్ట్రీస్ అసోసియేషన్, భీమవరం, ప॥గో॥ జిల్లా. అను ప్రకటన 3, సైంధారాణి ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, భీమవరం, ప॥గో॥ జిల్లా అని సవరించి చదువుకొనవలయును.

3, సం॥ కన్నీడి హేమకుమార్,
చీఫ్ ప్రమోటర్.

మోడరన్ థియేటర్స్‌వారి "మొనగాళ్ళకు మొనగాడు"లో నాయికా నాయకులు కృష్ణకుమారి, హరనాథ్

# మొనగాళ్లకు మొనగాడు

"పచ్చనెత్తురు" లేదా "వెచ్చనినెత్తురు" సునాయాసంగా బొపోసన చేయగల రాక్షస ప్రవృత్తికి మానవుడు దిగజారితే దాని పర్యవసానం మానవతకు అవసాన కాలం; మృగత్వానికి పట్టాభిషేకం. స్వార్థం హృదయంలో గూడుకట్టుకొంటే ఎంతటి దుస్సాహసానికైనా వెనుకాడబోడు. వెరవు. వెనకచూపు తలపుకైనా రానేరదు.

"మొనగాళ్ళకు మొనగాడు" చిత్రంలో అమాయకుడు స్వార్థపరుల, కత్తుల బోనులో చిక్కుకొనడం సంభవిస్తే ఇక దురవస్థకు అంతుచిక్కదు సరికదా ప్రాణాలు నయితం వదిలింగా వుండబోవని నిరూపించే పాత్ర చుట్టూ పెనవేసుకొని మిగిలిన ఉపపాత్రలు పరిభ్రమిస్తాయి.

చిత్రంలో బ్యాంకి దోపిడి, చిన్న, పెద్ద ముష్టియుద్ధాలు, పిస్టల్స్, కత్తులు, భూగృహాలు అమెరికా మున్నగు దేశాలలోని "క్లుక్లక్స్" ముఠాల పోకడలు, నృత్యాలు, నాట్యకత్తె చేజిక్కిన రహస్యాలు అడగకపోయినా మిమ్ము పలుకరిస్తాయి.

ఆ సంఘటనలు మిమ్ము పలువరింపజేయగల బిగి, జిగి కలిగి వున్నాయికూడా.

సస్పెన్స్ చిత్రం కావడంతో కథ విప్పి చెప్పడం సబబుగా వుండదు.

ప్రధాన పాత్రలు: రమేష్, భుజంగం, కత్తుల రత్తయ్య, ప్రకాశ్, బుజ్జి.

రమేష్ ప్రతిభావంతుడైన ఇంజనీరు, భుజంగం బుసలుకొట్టే పాము. దొంగల ముఠానాయకుడు. కత్తుల రత్తయ్య పచ్చి నెత్తురు త్రాగగలనని అంటూ, దౌర్జన్యాలను నిర్జించశక్తి స్తోమతులున్న వ్యక్తి. ఇక ప్రకాష్. ఇతగాడు మొనగాళ్ళకు మొనగాడైన వాళ్ళకు మొనగాడు.

రమేష్ గీతను ప్రేమిస్తాడు. గీత సంపన్నుడైన మాధవరావు కుమార్తె. తన ఆశలు నిరాకృతిని ధరించే సమయంలో రమేష్ కత్తులబోనులో చిక్కుకుంటాడు. అయిదు లక్షలు అపహరించాడనే నేరారోపణపై జైలుకు వెళ్ళవలసిన దుర్గతి పడుతుంది.

జైలునుంచి కత్తుల రత్తయ్య సహాయంతో పారిపోయివస్తాడు. అయితే, ప్రాణాలకు అపాయం వాటిల్లుతుంది. రమేష్ ప్రాణం విలువ 50 వేలవరకు పెరుగుతుంది.

గీత సహాయంతో రహస్యజీవితం గడపడానికి ముందు చిన్న "ఆత్మహత్య" నాటకం రసవత్తరంగా జరుగుతుంది.

రమేష్‌ను నిర్దోషిగా నిరూపించడానికి అవసరమైన ఆధారం ఒక సూట్ కేసు. అది నాట్యకత్తె చేజిక్కింది. దానిని ఏవిధంగానైనా అపహరించి నిర్దోషిగా నిలబడాలని ప్రయత్నిస్తాడు.

రమేష్‌కథాగమనం పతాక స్థాయిని అందుకొంటుంది, నాట్యకత్తెను హత్యచేస్తాడు. రహస్యం రహస్యంగానే మిగిలిపోతుంది. కత్తుల రత్తయ్య పాత్రపై అపోహలు అధికమవుతాయి. అపార్థాలు అడ్డుగోడలను కట్టుకొంటాయి.

అయినా కత్తులరత్తయ్య జిత్తులు, ఎత్తులు వీటినన్నింటిని చిత్తుచేస్తాయి. హృదయాన్ని హత్తుకొనే సన్నివేశాల క్రమం ఆసక్తిదాయకంగా వుంటుంది.

కత్తులరత్తయ్యగా రంగారావు నటన తారాస్థాయికి చేరింది. నిండైన విగ్రహానికి తోడు మెక్సికన్ తొడిలపేషంఎంతో హుందా తనాన్ని ఇచ్చింది. చలం నటన కొత్తపోకడలతో మెచ్చుకోదగినదిగా వుంది.

బాలయ్య నటన కొత్తమెరుగులు దిద్దుకొంది. కృష్ణకుమారి, హరనాథ్, రావికొండలరావు, రత్న తదితరుల నటన పాత్రలకు తగినట్టుగా వుంది.

మోడర్న్ థియేటర్స్ వారి 102వ చిత్రం ఇది. దానికి ఎస్, డి. లాల్ దర్శకత్వం వహించారు. నిర్వహణ: ఆర్. సుందరం. రచన: పినిశెట్టి, పాటలు: సి. నారాయణరెడ్డి, కొసరాజు, సంగీతం: వేదా, డిస్ట్రిబ్యూటర్స్: అనిల్‌ప్రభాస్ ఎంటర్ ప్రైజెస్, విడుదల, నవయుగ.

—రామకృష్ణ

# చిత్రజ్యోతి

# తెలుగు చిత్ర వార్తలు

తారకరామ ఫిలిమ్ అనే కొత్త సంస్థ "శ్రీకృష్ణ రాయబారం" చిత్రాన్ని నిర్మించబోతున్నది. శ్రీకృష్ణ పాత్రను ఎన్. టి. రామారావు ధరిస్తారని, తక్కిన పాత్రలను కూడా ప్రసిద్ధతారలేనిర్వహిస్తారనితెలుస్తున్నది. సముద్రాల రాఘవాచార్య ఈచిత్ర రచయిత, టి. వి. రాజు సంగీత రచయిత, దర్శకుడు-కమలాకర కామేశ్వరరావు.

### అశోక మూవీస్‌వారి సాంఘిక చిత్రం

"సుమంగళి" చిత్రాన్ని నిర్మించిన అశోక మూవీస్‌వారి సాంఘిక చిత్రం మార్చినుంచి షూటింగ్ కార్యక్రమంలో పడనున్నట్టు తెలుస్తున్నది. ప్రత్యగాత్మ దర్శకత్వంలో తయారయే ఈ చిత్రంలో సావిత్రి, సూర్యకాంతం ముఖ్యభూమికలు ధరిస్తారని, చిత్రములో ప్రధానమయిన బాలపాత్రను ధరించడానికి అన్వేషణ జరుగుతున్నదని, కొంతమంది దృష్టిలో వున్నారని, వారిలో ఒకరిని త్వరలోనే నిర్ణయిస్తామని చిత్ర సహకార నిర్మాత టి.వి.ఎస్ శాస్త్రి చెప్పారు. శరత్‌బాబు నవల ఈచిత్రాధారం కాగా, మద్దిపట్లసూరి మాటలు వ్రాస్తున్నారు. కె.వి మహాదేవన్ సంగీత దర్శకత్వం వహిస్తాడు.

* * * *

ఇదే చిత్రాన్ని ఒలింపిక్ పిక్చర్స్‌వారు హిందీలో నిర్మిస్తున్నారు. ప్రత్యగాత్మ దర్శకత్వం వహిస్తున్నారు. హిందీలో ఈయన కె. పి. ఆత్మ అని పేరు పెట్టుకున్నారు. నూతన్, శ్యామా, లలిత పవార్, లతాసిన్హా, ధుమాల్ మున్నగువారు తారాగణంలో వుండగా, లక్ష్మీకాంత్ ప్యారీలాల్ సంగీత దర్శకత్వం వహిస్తున్నారు. ఇందర్‌రాజ్ ఆనంద్ మాటలు, ఆనంద్ బక్షీ పాటలు వ్రాస్తున్నారు. కళ యస్. కృష్ణారావు, ఛాయ: వి. కె. మూర్తి, ఎడిటింగ్: ఎన్, ఎం. శంకర్.

"ఆర్యమాల", జగదల ప్రతాపన్" "బీదలపాట్లు" మొదలైన చిత్రాలను నిర్మించిన, ప్రముఖ ఫిలిం పారిశ్రామికవేత్త నారాయణయ్యంగార్ ఇటీవల మద్రాసులో దివంగతులైనారు. ఆయన మృతికి సంతాప సూచకంగా స్టూడియోలన్నీ మూసివేయబడ్డాయి.

"అర్ధరాత్రి" చిత్రకథ, మాటలు, పాటలు ఆరుద్ర వ్రాశారు, కోదండపాణి సంగీత దర్శకత్వం వహిస్తున్నారు. ఛాయాగ్రహణం జె. సత్యనారాయణ నిర్వహిస్తున్నారు. చిత్రంలోని ప్రధాన భూమికలు జగ్గయ్య దరిస్తారని, ఈ కొత్త అమ్మాయి "భారతి" గారు మరో ఇద్దరు కొత్త అమాయిలు కూడా నటిస్తారని తెలుస్తున్నది నర్తకిగా పేరుబొందిన "భారతి"కి చిత్రాలలో పాత్రలు ధరించడం, అందులోను నాయిక పాత్ర ధరించడం ఇదే మొదటిసారి.

ఇంకా కొందరు కొత్త తారలు, కొత్త తీరులున్నవారు ఈ చిత్రంలో నటిస్తారని ఆరుద్ర అన్నారు. కొత్తవారు అవసరం వున్న ఈ సమయంలో ఇలా కొత్తవారిని ప్రోత్సహిస్తున్న సంస్థ అధినేతను, దర్శకుని పెద్దలంతా అభినందించారు.

### గెస్ట్ స్టార్స్ చిత్రం

నాగేశ్వరరావు, సావిత్రి ప్రధాన భూమికలు ధరిస్తున్న విజయ చాముండేశ్వరివారి (ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పణ) "నవరాత్రి" చిత్రంలో "గెస్టు తారలు"గా గుమ్మడి, జగ్గయ్య, రమణారెడ్డి, సూర్యకాంతం, కృష్ణకుమారి, జమున, రేలంగి, గిరిజ, జయలలిత, ఛాయాదేవి, హేమలత మున్నగు ప్రముఖ తారలంతా కనిపించనున్నారట.

అన్నపూర్ణావారి "ఆత్మ గౌరవం"లో కాంచన, నాగేశ్వరరావు

హైదరాబాద్, జనవరి 15 —కృష్ణా జిల్లా పామర్రు వాస్తవ్యుడు 30 సంవత్సరాల వయస్సు గల లక్ష్మయ్య అనే కార్మికుడు ఇటీవల ఇక్కడ మహాబ్ టాంక్ రోడ్‌లో వేగంగా వెడుతున్న లారీ కింద ప్రమాదవశాత్తు పడి వెంటనే మరణించాడు.

లక్ష్మయ్య పామర్రు నుంచి ఇక్కడకు ఏదైనా పని చూసుకునేందుకు వచ్చి, రోడ్డును దాటుతుండగా ఈ దారుణ ప్రమాదం సంభవించింది.

## కోర్టు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకు స్టేషనరీ సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు యీ క్రింద నంతకము చేసిన వారిచే 24-1-66 తేదీ సాయంత్రం 5 గంటల వరకు తీసుకొనబడును. పూర్తి వివరములు, షరతులు ఈ ఆఫీసునందు పనివేళలలో తెలుసుకొనవలయును. దాఖలు కాబడిన టెండర్లు ది 24-1-66(సోమవారం) సాయంత్రం 5 గం. ల 15 నిముషములకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

సి గోవిందరావు,
సెక్రటరీ,
11-1-66. లోకల్ లైబ్రరీ అథారిటీ,
పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.


ఒక్క దమ్ముతోనే నమ్ముతారు
ఎండకు
నంబర్ టెన్ సిగరెట్లనే
కావాలంటారో
వందలాది నగరాల్లో, పట్టణాల్లో
అంతే కాదు
వేలాది గ్రామాల్లో
ఉండే
లక్షలాది ప్రజలు
రోజూ
కాల్చి ఆనందిస్తున్నారు
కోటానుకోట్ల
నంబర్ టెన్ సిగరెట్లు




☆ గోల్డెన్ వర్జీనియా = అధిక రుచి

## ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ హెల్త్ వీక్ ఎగ్జిబిషన్ 1966.

వార్షిక ఆరోగ్యవారోత్సవ ప్రదర్శన భద్రాచలం రోడ్డు రైల్వేస్టేషను కొత్తగూడెం కాలరీస్ (పోస్టు) స్టేడియం గ్రౌండ్సులో ఫిబ్రవరి మూడవ తేదీ నుంచి ప్రారంభమవుతుంది. మరియు ఈ ప్రదర్శనము 10 రోజులపాటు జరుగుతుంది.

వ్యాపార, విద్యా మరియు ఇతర సంస్థలు పాల్గొనవచ్చు. 10' × 10' కొలతలుగల ప్రతి స్టాల్‌కు పది రూపాయల నామినల్ చార్జి వసూలుచేయబడుతుంది. స్టాల్స్ కేటాయింపుకు దరఖాస్తులను కార్యదర్శులచే స్వీకరింపబడుటకు ఆఖరు తేదీ 1966 జనవరి 25 వ తేదీ.





ప్రతి గుటకలో

దీని నిషాయొక్క ఆనందమును పొందండి



ఎల్లప్పుడు దీనినే త్రాగండి...




బీహైవ్ బ్రాండి

గత నూరు సంవత్సరముల నుండి ప్రజాదరణ పొందినది


# "భారత ప్రజలు శాంతినే కోరుతున్నారు: పాకిస్తాన్ వారుకూడా అంతే అని నా విశ్వాసం"

## —ప్రెసిడెంట్ అయూబ్‌కు సోవియెట్ ప్రధాని సందేశం

మాస్కో, జనవరి 15 —

సోవియెట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ నిన్న పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు ఒక టెలిగ్రాం పంపుతూ తాష్కెంట్ చర్చలలో ఆయన, కీర్తిశేషులైన ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ప్రదర్శించిన రాజనీతిజ్ఞతను ప్రశంసించినట్టు "టాస్" వార్తా సంస్థ తెలియజేసింది.

శ్రీ కోసిగిన్ ఢిల్లీనుంచి పాకిస్తాన్ భూభాగంమీదుగా కాబూలు వెళుతూ తన విమానంనుంచి ఈ టెలిగ్రాం పంపారు.

సోవియెట్ ప్రధాని తన తంతిలో ఇలా పేర్కొన్నారు:

"తాష్కెంట్‌లో మనము జరిపిన సమావేశాలు, చర్చలు గుర్తుకువచ్చి నేనెంతో సంతోషిస్తున్నాను.

"పాక్ రాష్ట్రాధినేతలైన మీరు, కీర్తిశేషులైన భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి తాష్కెంట్ ప్రకటనపై అమోద ముద్ర వేయడంలో రాజకీయ విజ్ఞతను ప్రదర్శించారు. మీరు సమష్టి కృషి ద్వారా పాకిస్తాన్, ఇండియాలమధ్య శాంతికి, ఇరుగు పొరుగు రాష్ట్రాలమధ్య స్నేహపూర్వక సంబంధాలకు పునాదులు వేశారు.

"శాంతి పటిష్ఠతకై మీరు చేసిన సమష్టి కృషి ఇండియాలో ఎంతగా హర్షణీయమైనదో మేము ఢిల్లీలోవున్న రోజు చూశాము. ఈ కృషి పాకిస్తాన్ ప్రజలకు కూడాఅంతగా ఆదరణీయమైనదని మేము విశ్వసిస్తున్నాము".

## 'ఇండియాపట్ల రష్యా వైఖరి ఎన్నటికీమారదు'

### మాస్కో వెడుతూ సోవియెట్ ప్రధాని హామీ

### శ్రీ కోసిగిన్‌తో శ్రీ నందా, శ్రీ స్వర్ణసింగ్‌ల భేటీ

న్యూఢిల్లీ, జనవరి 15 —

ఇండియా పట్ల రష్యా వైఖరి "ఎన్నటికి మారబోదని" సోవియెట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్ నిన్న తిరిగి పునరుద్ఘాటించారు.

సోవియెట్ వైఖరికి మౌలికమైన అంశాలను శ్రీ కోసిగిన్ నిన్న మధ్యాహ్నం మాస్కోనుండి బయలుదేరి వెళ్ళడానికి పూర్వం పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ వివరించారు.

ఉభయ దేశాల మధ్య పరస్పర అవగాహన, స్నేహం బలీయ మొనర్చడమే రష్యా విధానం అని ఆయన వివరించారు.

భారత ప్రజలు "అత్యంత విశ్వాస పాత్రమైన మిత్రులు"గా రష్యా పరిగణిస్తున్నదని శ్రీ కోసిగిన్ అన్నారు.

విమానాశ్రయంవద్ద శ్రీ కోసిగిన్‌కు వీడ్కోలు యిచ్చిన వారిలో ప్రధాని శ్రీ నందా, విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ వున్నారు.

శ్రీ కోసిగిన్‌తో శ్రీ నందా, శ్రీ స్వర్ణసింగ్‌లు పదినిమిషాలసేపు గడిపారు.

తనతో తీసుకెడుతున్న ముఖ్యమైన ప్రభావం "ఇండియా శాంతిని వాంఛించినదని, అందరితోను శాంతియుతంగా జీవించాలని కాంక్షించినదనే" విషయంగా శ్రీ కోసిగిన్ ప్రస్తావించారు.

ఇండియాకు అనేక క్లిష్టసమస్యలున్నాయని తనకుతెలుసునని, అయితే వాటిని పరిష్కరించుకొనగలదనే దృఢ విశ్వాసం తన కున్నదని సోవియెట్ ప్రధాని అన్నారు.

మిత్రులైన ఇండియా ప్రజల పరమవ సోవియెట్ ప్రజలు సర్వదా విలబడగలరని శ్రీ కోసిగిన్ అన్నారు.

విజయవాడ, జనవరి 15— ప్రధాని శాస్త్రి మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తపరుస్తూ, వల్లభి బాడ్జీలను ధరించి బుధవారం నాడు ఇక్కడ భగత్‌సింగ్ సేవాదళం అర్ధరాత్రి ఊరేగింపు జరిగినది.

ముఖ్య వీధుల గుండా ఊరేగింపు నడచినది. దానికి శ్రీ రామారావు నాయకత్వం వహించారు.

## రష్యా సందర్శనకు రాష్ట్రపతికి ఆహ్వానం

న్యూఢిల్లీ, జనవరి 15— వీలు కలిగినప్పుడు రష్యా సందర్శించవలసినదిగా సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్ రాష్ట్రపతిని ఆహ్వానించారు.

మాస్కోకు నిన్న బయలుదేరడానికి పూర్వం రాష్ట్రపతిని కలుసుకున్న సందర్భంలో శ్రీ కోసిగిన్ ఈఆహ్వానాన్ని అందజేసినట్టు తెలుస్తున్నది.

1964, సెప్టెంబర్‌లో రాష్ట్రపతి రష్యాను సందర్శించారు.

## రికార్డును అధిగమించిన సింద్రీ ఫ్యాక్టరీ ఉత్పత్తి

న్యూఢిల్లీ, జనవరి 15—సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ 1965 సంవత్సరంలో ఎన్నడూ సాధించ వంతటి ఉత్పత్తిని సాధించింది.

పాత ఫ్యాక్టరీ, విస్తరించబడిన ఫాక్టరీలు, ఈ సంవత్సరం 1,37,788 టన్నుల అమోనియాను ఉత్పత్తి చేశాయి. 1965లో ఎక్కువలో ఎక్కువ1,36,000 టన్నుల ఉత్పత్తిని సాధించాలనుకున్నారు.

నైట్రోజన్ ఉత్పత్తి 92,887 టన్నులు ఇదికూడా యింతకు ముందు కంటే ఎక్కువే యూరియా ఉత్పత్తి 20,019 టన్నులు, ఇది కూడా యింతకు ముందు కంటే ఎక్కువే. అమ్మోనియం సల్ఫేట్ ఉత్పత్తి 3,33,995 టన్నులు. 1957 తరువాత ఇంతటి ఉత్పత్తి ఎప్పుడూ జరగలేదు.

## ఇండియా-బ్రిటన్ సంబంధాలలో క్షీణదశ

### లండన్‌లో ప్రతిపక్ష నాయకుని వివరణ

### ప్రధాని విల్సన్ ప్రకటనపట్ల నిరసన

లండన్, జనవరి 15—

ఇండియా, బ్రిటన్‌ల మధ్య సంబంధాలు తీవ్రంగా జెడిసిపోయినట్టు ఆసియాలో 20 వేల మైళ్ళ పర్యటించి తిరిగి వచ్చిన ప్రతిపక్షనాయకుడు ఎడ్వర్డ్ హీత్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య చెలరేగిన సంఘర్షణ సందర్భంలో ప్రధాని విల్సన్ చేసిన వ్యాఖ్యానాలను ఆయన ఇందుకు కారణంగా ఆరోపించారు.

పాకిస్తాన్ చాంబ్ రంగంలో ప్రవేశించిన పిదప ఇండియా అంతర్జాతీయ సరిహద్దును అతిక్రమించినందుకు విల్సన్ విచారం వ్యక్తపరచిన ప్రకటనను శ్రీ హీత్ అన్యాపదేశంగా ప్రస్తావించారు.

అయితే తన ప్రకటనలో పాకిస్తాన్‌కు అనుకూల ప్రస్తావన లేదని బ్రిటిష్ ప్రధాని వాదన.

శ్రీ హీత్ మొన్న రాత్రి లండన్ తిరిగి వచ్చారు. వియత్నాం యుద్ధం దీర్ఘకాలం కొనసాగగలదని అన్నారు. యుద్ధం తీవ్రస్థాయిని అందుకొనే ప్రమాదం వున్నదని అన్నారు.

వియత్కాంగ్‌దళాలు విజయాన్ని సాధింపలేదనే భావం సుస్పష్టంగా వ్యక్తమయ్యే పర్యంతం ఉత్తర వియత్నామ్ అమెరికా శాంతి ప్రతిపాదనల పట్ల సుముఖత చెల్లించదని శ్రీ హీత్ అన్నారు.

రొడీషియా సంక్షోభం పరిష్కారానికి బలప్రయోగం చేయాలనే వత్తిడి ఇండియాలో తనకువ్యక్తీకరించడం జరుగలేదనిఅన్నారు.

ఆసియా ఆర్థిక సమస్యలనుఆయన ప్రస్తావించి, ఇండియా తీవ్రమైన ఆహారకొరతను ఎదుర్కొంటున్నదని, 140 లక్షల టన్నుల ఆహారధాన్యాల కొరత రావచ్చునని అన్నారు. క్షామం నివారణకు పచ్చిమ రాజ్యాలు పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలను అమలు జరపవలసిన అవసరత వున్నదని అన్నారు.

## విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం : విద్యాకమిషన్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 15— విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం గురించి విద్యా కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి తాత్కాలిక నివేదికను సమర్పించినట్టు వచ్చినవార్తలు యదార్థంకాదని విద్యాకమిషన్ ప్రతినిధి నిన్న ప్రకటించారు.

## భూటాన్‌లో తొలి విమానాశ్రయం నిర్మాణం

కలకత్తా, జనవరి 15—భూటాన్‌లో ఛంగ్‌దుంకా విమానాశ్రయం నిర్మాణం చురుకుగాసాగుతున్నది. భూటాన్‌లో విమానాశ్రయం నిర్మించడం ఇదే ప్రథమం.

ఎయిర్ వైస్ మార్షల్ మాల్సె ప్రయోగాత్మకంగా విమానాన్ని స్వయంగా విమానాశ్రయంలో దించారు.

## వేములవాడలో త్యాగరాజ వర్ధంత్యుత్సవాలు

వేములవాడ, జనవరి 15—ఇక్కడి శ్రీ భీమేశ్వర దేవాలయంలో శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యాన 11వ తేదీన శ్రీ త్యాగరాజ వర్ధంత్యుత్సవాలు ప్రారంభమయాయి. వీటి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అమ్మకం పన్ను వసూళ్ళ బడ్జెటు అంచనాలను అయిదుకోట్ల మేరకు మించి జరగగలవని ఆర్థికమంత్రి శ్రీ ఎస్. కె. ముఖర్జీ తెలియజేశారు.

## పరదీప్ రేవులో అమెరికా ఆహార ధాన్యాల దిగుమతి

### పరిశీలనార్థం ఈ నెల 17న నిపుణుల బృందం రాక

భువనేశ్వర్, జనవరి 15—అమెరికా ఆహారధాన్యాల సరఫరా పథకం క్రింద భారత దేశానికి పప్పు ఆహారధాన్యాలను సరఫరా దిగుమతి చేసుకోడానికి ఒరిస్సాలోని పరదీప్ రేవు ఎంత వరకు ఉపయోగపడగలదో పరిశీలించడానికి ఈ నెల 17వ తేదీ పదిమంది నిపుణులు గలిగిన ఒక ఆహార బృందం ఇక్కడకు రానున్నది.

ఈ బృందం వెంట భారత ప్రభుత్వానికి చెందిన అయిదుగురు ఉన్నతాధికారులు ఉంటారు.

(3 వ పేజీ తరువాయి)

చైనా భూతం వెనకనుంచి తప్పించుకొనడానికి పాకిస్తాన్ సందుకోసం చూస్తుంటే, తాష్కెంట్ ప్రకటన అందుకు మహదవకాశంగా పనికివస్తుంది. చైనీస్ జోక్యాన్ని ఉపయోగించుకుని కాశ్మీర్‌ను బలప్రయోగం ద్వారా కబళించడం సాధ్యమని పాకిస్తాన్‌లో భావించేవారు ఇంకా ఎవరైనావుంటే అది విచారకరమే. కాశ్మీర్‌కు సంబంధించినంతవరకు అది ఇండియాలో అంతర్భాగమనే తమవైఖరిలో మార్పులేదని. దానిపై చర్చించవలసినదేమీలేదని సోవియెట్ ప్రధాని శ్రీ శాస్త్రికి గట్టిగా హామీ ఇచ్చారు. వచ్చే కొలదివారాలలో పాకిస్తాన్ అంతర్యం ఎట్లావున్నదీ విశదమవుతుంది. ఈ లోగా తాష్కెంట్ ప్రకటనకు, దానిపై సంతకాలు పెట్టిన ఇద్దరిలో ఒకరు మరణించినప్పటికీ-యావద్భారత జాతి కట్టుబడి వుండవలసిందే.

("హిందూ" సౌజన్యంతో)

## ధరవరలు

### అపరాలు

విజయవాడ, జనవరి 15—

| | |
|---|---|
| కందులు కొత్త 100 కి॥ గ్రా॥ | 66.00 |
| కందులు పాతవి | 65.00 |
| మినుములు | 77.00 |
| పెసలు కొత్తవి | 84.00 |
| పెసలు పాతవి | 84.00 |
| కనగలు | 144.44 |
| వేరుశనగకాయ | 108.69 |
| వేరుశనగనూనె | 329.80 |
| వేరుశనగ పప్పు | 157.50 |

### నియ్యం ధరలు

| | |
|---|---|
| పంబర్లు (కిచిడి) 100 కి॥గ్రా॥ | 78.02 |
| అక్కుళ్లు | 69.45 |

### ధాన్యం ధరలు

| | |
|---|---|
| అక్కుళ్లు 75 కి॥ గ్రా॥ | 29.25 |
| పంబర్లు (కిచిడి) | 35.25 |

### బలియన్ మార్కెట్

| | |
|---|---|
| పెండి 1 కిలో మీ | 330.00 |
| .. 10 గ్రాములు | 3.40 |

### కొబ్బరికాయలు [1000]

| | |
|---|---|
| విజయవాడలో కొత్తవి | 400.00 |
| పాతవి | 420.00 |
| పాంకొల్లులో కొత్తవి | 370.00 |
| పాతవి | 410.00 |
| అమలాపురం పాతవి | 400.00 |
| కొత్తవి | 360.00 |

### మద్రాసు మార్కెట్

మద్రాస్, జనవరి 15 —

| | |
|---|---|
| వేరుశనగనూనె క్లోజింగ్ | 330.00 |
| ఆముదం నూనె | 265.00 |
| వేరుశనగపప్పు | 123.00 |
| వేరుశెనగపిండి | 38.50 |

పశ్చిమపాలెం సంఘం బొంబాయిలోని ఆంధ్రులందరు శ్రీ శాస్త్రి మృతికి సంతాపాన్ని వెలిబుచ్చినట్టు బొంబాయివార్త.



తాష్కెంట్‌లో పల్లవించిన శాంతిశాఖ

(టైమ్స్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో)

[OA-65/5/47]

మాతృదేశ రక్షణకోసం మీ బంగారాన్ని అర్పించండి. పవిత్రము చేయబడి, మెరుగు పెట్టబడి, శుభ్రపరచబడి మీ బంగారం మీకు 15 సంవత్సరముల తరువాత తిరిగి యివ్వబడుతుంది.

## మీ దేశానికి సేవచేయండి - బంగారు బాండ్లు కొనండి

మీరు పెట్టెలో దాచిపెట్టిన బంగారం నిరుపయోగము. బంగారు బాండ్లలో పెట్టబడిగా పెట్టిన బంగారము దేశానికి ఉపయోగపడుతుంది. ప్రభుత్వంవద్ద మీ బంగారం ఉంటే అంటే యంత్రాంగములారసు, ముడి సరుకులకు, రక్షణ పరికరములకు, అత్యంత అవసరమైన విదేశీ మారక ద్రవ్యమునుమాట.

### ప్రశ్నలేమీ అడుగబడవు

మీరు బంగారాన్ని, బంగారు నాణాలను, బంగారు నగలను, బంగారు బాండ్లలోనికి మార్చుకొంటే, మీరు ఆ బంగారాన్ని ఎలా సంపాదించారు అని మిమ్మలను ఎవరూ అడగరు. స్వర్ణ నియంత్రణ ఉత్తర్వు క్రింద గాని, కస్టమ్స్ రెగ్యులేషన్స్ క్రింద గాని ఎట్టి చర్య తీసుకొనబడదు.

### బంగారు బాండ్లనుండి ఆదాయం

మీరు ప్రతి సంవత్సరం 10 గ్రాముల మేలిమి బంగారానికి (ఒక తులం అంటే 11.66 గ్రాములు) రెండు రూపాయల చొప్పున సంపాదిస్తారు. (ఒక కాసు ఎనిమిది గ్రాములు తూగుతుంది). మీ పాతకాలపు నగలపైన యింత యితరము అయిన బంగారు వస్తువులపైన, రాబడిని సంపాదించడానికి ఈ సువర్ణావకాశాన్ని వినియోగించండి.

### నగలకూలికి పరిహారం

మీరు బంగారు బాండ్లకొరకు ఆభరణములను యిచ్చి ఉంటే, మీరు నగలను చేయించుకొందుకు అయిన కూలికి పరిహారంగా, 10 గ్రాముల మేలిమి బంగారానికి 3 రూ. చొప్పున ఇవ్వబడుతుంది. మీరు బంగారు బాండ్లను బంగారు ఆభరణములను యిచ్చిగాని, లేక ప్రకటించిన బంగారాన్ని యిచ్చికాని కొని ఉంటే, మీకు 15 సంవత్సరముల తరువాత యివ్వబడే బంగారాన్ని మీరు ఎన్ని కాండ్లు చొప్పు రూపంలో కైనా మార్చుకొని నగలను చేయించుకొనవచ్చును.

### సెక్యూరిటీగా బంగారు బాండ్లు

బంగారు బాండ్లను సెక్యూరిటీగా పెట్టి మీరు వ్యాయములనుండి సొమ్మును రీసుకొనవచ్చును.

### పన్నులనుండి మినహాయింపు

బంగారు బాండ్లనుండి వచ్చిన ఆదాయంపై రాబడి పన్ను విధించబడదు. బంగారు బాండ్లను సంపదపన్ను పరిధిలోనికి రావు. బంగారు బాండ్లను అమ్మబడిన పన్నే లాభాలు పన్నులనుండి మినహాయించబడుతాయి. మొట్టమొదట బంగారు బాండ్లు కొన్న వారికి ఒక సంవత్సరంలో 5000 గ్రాముల వరకు, బహుమతి పన్ను విధించబడదు. (సుమారు 429 తులాలు) 50,000 గ్రాముల వరకు (సుమారు 4,288 తులాలు) బంగారంపెట్టిన బాండును మొట్టమొదటిసారి వారసుడు పొందేటప్పుడు ఎస్టేటు సుంకము విధించబడదు.

### బంగారు బాండ్లు ఎక్కడ దొరుకుతాయి?

బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూరు, మరియు న్యూఢిల్లీలలో ఉన్న రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలయాలలోను, మరియు స్టేటు బ్యాంకుయొక్క బ్రాంచీలన్నింటిలోను, దాని అనుబంధ కార్యాలయాలలోను బంగారు బాండ్లు దొరకుతాయి.

### దేశానికి సహాయంచేయండి

మీ దేశముయొక్కయు, మీకు ప్రియమైన వారి యొక్కయు భవిష్యత్తు, మీరు యిప్పుడు బంగారు బాండ్లలోనికి మార్చుకొనే బంగారపు మొత్తము మీదే ఆధారపడి ఉంటుంది. దేశ సేవారంగంలో పని చేయడానికి మీ బంగారాన్ని వినియోగపరచండి.

ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వంచే ప్రకటింపబడినది

మీకు ప్రియమైన వారి కొరకు మీ బంగారాన్ని దాచండి

# ఢిల్లీలో కోసిగిన్‌తో శ్రీ హంఫ్రీ చర్చలు

## వియత్నాంపై ప్రధానంగా జరిగినవట

న్యూఢిల్లీ, జనవరి 15 —

అమెరికా వైస్-ప్రెసిడెంట్ హ్యూబర్ట్ హంఫ్రీ మొన్న రష్యా ప్రధాని కోసిగిన్‌ను సోవియెట్ రాయబారి నివాస భవనంలో కలుసుకొని సుదీర్ఘమైన చర్చలు జరిపారు.

వీరి చర్చలలో వియత్నాం సమస్య ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినట్టు పరిశీలకులు భావిస్తున్నారు. చర్చలు నిర్మాణాత్మకంగా, సద్భావ వాతావరణంలో జరిగినట్టు హంఫ్రీ చర్చల అనంతరం విలేకరుల ప్రశ్నలకు జవాబుగా పేర్కొన్నారు.

అరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు హుస్సేన్ ఎల్‌షాఫీ ప్రధాని నందాలతో హంఫ్రీ జరిపిన చర్చలలో కూడా వియత్నాం సమస్య ప్రస్తావకు వచ్చినట్టు తెలుస్తున్నది. హంఫ్రీ మొన్న జరిపిన అన్ని చర్చలకు ఆయనతో పాటు అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్, ఢిల్లీలోని అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ కూడా హాజరైనారు.

అమెరికా చేసిన శాంతి ప్రతిపాదనలపట్ల హనోయ్ వైఖరిని హంఫ్రీకి అరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు తెలియజేశారని భావించబడుతున్నది. ఎల్ షాఫీ రెండు మూడు రోజుల క్రితం కైరోలోని ఉత్తర వియత్నాం రాయబారితో చర్చలు జరిపినట్టు కైరో వార్తలు సూచిస్తున్నాయి. గత వారాంతంలో అమెరికా సలహా రాయబారి అవెరెల్ హారిమన్ ప్రెసిడెంట్ నాసర్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

వియత్నాం సమస్యకు చర్చల మార్గం ద్వారా పరిష్కారాన్ని సాధించడానికి అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ వంశిద్ధతను వ్యక్తంచేసినట్టా? మొన్న జరిగిన హంఫ్రీ ఎల్‌షాఫీ చర్చలకు ప్రత్యేక ప్రాధాన్యత వున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

### ప్రధాన సమావేశం

వియత్నాం సమస్యపై ప్రెసిడెంట్ జాన్సన్ ప్రత్యేక దూతలకు, వివిధదేశాల నాయకులకు మధ్య జరుగుతున్న చర్చలలో నేడు కోసిగిన్, హంఫ్రీల మధ్య జరిగిన సమావేశం అత్యంత ప్రధానమైనదని పరిశీలకులు భావిస్తున్నారు.

### తాష్కెంట్ ప్రకటన

తాష్కెంట్ ప్రకటనపై కూడా హంఫ్రీ కోసిగిన్‌లు తమ అభిప్రాయాలను పరస్పరం తెలియజేసుకొని వుండవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు.

### హంఫ్రీ స్వదేశ ప్రయాణం

అమెరికా వైస్ ప్రెసిడెంట్ హ్యూబర్ట్ హంఫ్రీ మొన్నసాయంత్రం స్వదేశానికి తిరిగి వెళ్ళారు. విమానాశ్రయంలో ఆయన ఒక ప్రకటన చేస్తూ, మీ ప్రజలలోను, ఈ మహత్తర జాతిలోను పెరిగిన విశ్వాసంతో నేను స్వదేశానికి తిరిగి వెడుతున్నాను. మీరు అనేక విత్తులను జాగ్రత్తగా ఎదుర్కొన్నారు. ధైర్యంతో, ఆశాభావంతో వాటన్నింటిని అధిగమించగలిగారు" అన్నారు.

ఇక్కడి ప్రశాస్త్యమ్యం, ప్రశాస్త్యమ్యానికి చెందిన రాజకీయ వ్యవస్థలు అనియాశకాక, మొత్తం ప్రపంచానికి ఆశాజనకమైనవని ఆయన అన్నారు.

భారతదేశం నాశిస్తున్న ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధిపట్ల ఆయన సంతృప్తిని ప్రకటించారు.

కోసిగిన్‌తో తన చర్చలపై విలేకరుల ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ, "తాము ప్రయోజనాత్మకమైన, సద్భావపూరితమైన చర్చలని జరిపామని అన్నారు.

ఈ చర్చల ఫలితంగా వియత్నాంలో శాంతిస్థాపనావకాశం ఉగ్రపడినదా అని మరొక విలేకరి ప్రశ్నించగా ఈ చర్చల విషయంలో తాను చెప్పదలచినది ఇప్పుడే చెప్పానని హంఫ్రీ అన్నారు.

లాల్‌బహదూర్ శాస్త్రి అంత్యక్రియల సందర్భంలో ఈ ఉభయనాయకులు ఢిల్లీ వచ్చారు. వీరు రాష్ట్రపతిభవనంలో బస చేస్తున్నారు. నేటిమధ్యాహ్నం వీరు ఢిల్లీలోని రిపబ్లిక్ రాయబారి బెడెడోవ్ ఇంటికివచ్చి చర్చలు జరిపారు

## పార్టీ నాయకుని ఎన్నిక సమస్య

### ముఖ్య మంత్రులతో శ్రీ కామరాజ్ చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 15 — శ్రీ శాస్త్రి స్థానానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుని ఎన్నిక వారం రోజులలోగా జరుగుతుందని తాను ఆశిస్తున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ మొన్న ఇక్కడ అన్నారు.

మొన్నటివరకు శాస్త్రిలకుముఖ్యమంత్రులు పార్టీ ప్రముఖులు ఆయనను కలిసుకొని, నాయకత్వం సమస్యపై తమ తమ అభిప్రాయాలను వివరించడం జరిగింది.

### ముఖ్యమంత్రుల అభిప్రాయం

కొత్త నాయకుని ఏకగ్రీవంగా ఎన్నుకొనడం సాధ్యపడ్డ పక్షంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్టీలోని ప్రముఖులు అభిప్రాయపడుతున్నట్టు శ్రీ కామరాజ్ విలేకరుల ప్రశ్నలకు జవాబుగా పేర్కొన్నారు.

ఏకగ్రీవ ఎన్నికను సాధించడానికి ఏ పద్ధతిని అనుసరించాలన్న విషయాన్ని నిర్ణయించవలసిన బాధ్యత కాంగ్రెస్ కార్యవర్గానిదేనని, తాను ముఖ్యమంత్రులలోను పార్టీ నాయకులలోను జరిపిన చర్చలలో, వ్యక్తుల పేర్లను గురించిన ప్రస్తావన రాలేదని శ్రీ కామరాజ్ అన్నారు.

తాను ఎవరినో సమర్థించగలనని వార్తానం చేసినట్టు వార్తలను ఆయన ఖండించి, ఏ ఒక్కరినీ తాను వ్యతిరేకించడంలేదని శ్రీ కామరాజ్ స్పష్టం చేశారు.

లాల్‌బహదూర్ శాస్త్రి స్థానే నాయకుని ఏకగ్రీవంగా ఎన్నుకొనిదానికి సాధ్యంచేసే విధానాన్ని మాత్రమే కాంగ్రెస్ కార్యవర్గం సూచించగలదని, వాస్తవానికి నాయకుని ఎన్నుకొనవలసిది పార్లమెంటరీ పార్టీయేనని ఆయన అన్నారు.

పార్లమెంట పార్టీ సమావేశం ఏర్పాటుకో ఎటువంటి అవసరం కాదన్న అభిప్రాయంతో రేపు జరిగే కార్యవర్గ సమావేశానికి పార్టీ చీఫ్‌విప్ శ్రీ సత్యనారాయణ సిన్హాను, పార్టీ ఉపనాయకులైన శ్రీ గోపాల్ రెడ్డి, శ్రీ ఎస్. ఎం. ఘోష్‌గార్లను శ్రీ కామరాజ్ రేపటి కార్యవర్గ సమావేశానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు.

ప్రస్తుతం ఢిల్లీలోవున్న పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ సభ్యులు 10 రోజులవరకు ఢిల్లీలోనే వెళ్ళవద్దకోమని నోటీసులను వంపడం జరిగింది. ఇతర చోట్లలోవున్న పార్టీసభ్యులను వచ్చేకొలది రోజులలో ఇక్కడకు పిలిపించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### ముఖ్యమంత్రుల చర్చలు

నేటి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం పూర్తి కాగానే అస్సాం ముఖ్యమంత్రి బాలిహా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్, శ్రీ అతుల్యఘోష్, శ్రీ ఫక్రుద్దీన్‌లు సమావేశమై నాయకత్వ సమస్యపై చర్చలు జరిపారు.

ఆ తరువాత నాయకుని ఎన్నిక విషయంలో బహుజనాభిప్రాయాన్ని నిర్ణయించడానికి అనుసరించవలసిన విధానాన్ని గురించి వీరు శ్రీ కామరాజ్‌కు కొన్ని ప్రతిపాదనలు సమర్పించినట్టు తెలుస్తున్నది.

శ్రీ కామరాజ్‌ను మొన్న కలుసుకున్నవారిలో రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మద్రాసు, పశ్చిమ బెంగాల్, మైసూరు, అస్సాం, ఒరిస్సా, కాశ్మీర్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, శ్రీయుతులు జగ్జీవన్‌రాం, ఎ. పి. జైన్, సంజీవయ్య, సత్యనారాయణ సిన్హా, గోపాల రెడ్డి, సయ్యద్ అలీ జహీర్, అనంతశయనం అయ్యంగార్, శ్రీమన్నారాయణ, కదీమ్ చౌదురి, మహమ్మదాలీ (మైసూరు పి. సి. సి. అధ్యక్షులు, జీవరాజ్ మెహతా, ధ్యుత్‌దయాళ్ శర్మ (పంజాబ్ పి.సి.సి. అధ్యక్షులు), వి. కె. కృష్ణమీనన్ ప్రభృతులు వున్నారు.

## మంగోలియా ప్రధానితో బ్రెజ్నెవ్ చర్చలు

మాస్కో, జనవరి 15—సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నెవ్ మంగోలియా రాజధాని ఉలన్ బేటర్‌లో మంగోలియా ప్రధానితో చర్చలను ప్రారంభించినట్టు "టాస్" వార్తాసంస్థ మొన్న ప్రకటించింది.

## తాష్కెంట్ ప్రకటన అమలు సమస్య

### కేంద్ర మంత్రివర్గ సమావేశంలో పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 15 —మొన్న ఇక్కడ జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తాష్కెంట్ ప్రకటన అమలుకు సైకానవలసిన చర్యలపై పరిశీలన జరిగింది.

స్వర్గీయ శాస్త్రితో పాల్గొన్న రక్షణమంత్రి చవాన్, విదేశాంగమంత్రి స్వర్ణసింగ్‌కూడా మంత్రివర్గ సమావేశానికి హాజరైనారు.

ప్రధాని నందాను నిన్న యుగోస్లావ్ ఉపాధ్యక్షుడు వాలా నెడిక్, పశ్చిమ జర్మనీమంత్రి షీల్, మొరాకో రాజు ప్రత్యేక ప్రతినిధి అహమద్ బెలాఫ్రి, ఫ్రాన్సు మంత్రులయిన జోక్, జపాన్‌చక్రవర్తి ప్రత్యేకదూత నాకాపునడా నేడు లాంఛనంగా ప్రధాని నందాను కలుసుకొని శ్రీ శాస్త్రి మృతికి సంతాపాన్ని తెలిపారు.

శ్రీ నందా నిన్న సోవియెట్ ప్రధాని కోసిగిన్‌ను కూడా కలుసుకున్నారు.

## శ్రీమతి లలితా శాస్త్రికి పెన్షన్ సౌకర్యం

న్యూఢిల్లీ, జనవరి 15 — స్వర్గీయ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సతీమణి శ్రీమతి లలితా శాస్త్రికి నెలకు వెయ్యి రూపాయల చొప్పున పెన్షన్ ఇవ్వాలని కేంద్ర మంత్రి వర్గం సంకల్పించింది.

పిల్లల చదువుకోసమై ఢిల్లీలోనే వుండిపోవాలని ఆమె నిర్ణయించుకునే పక్షంలో తక్కువ అద్దెతో ప్రభుత్వం ఆమెకు గృహ వసతి కూడా కల్పిస్తుంది.

ఆమె పిల్లలలో మైనర్లకు ఒక్కొక్కరికి నెలకు నూరు రూపాయల చొప్పున స్కాలర్‌షిప్ యివ్వాలని కూడా కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిర్యాణానికి సంతాపం తెలియచ్చడానికి, దేశానికి ఆయన చేసిన గణనీయమైన సేవకు జోహార్లర్పించడానికి కేంద్ర మంత్రి వర్గం మొన్న సమావేశమైంది.

## "శాంతికోసం ఆత్మార్పణ చేసిన మహనీయుడు"

### శ్రీశాస్త్రికి కాంగ్రెసువర్కింగ్ కమిటీ జోహార్లు

న్యూఢిల్లీ, జనవరి 15 —

శాంతి కృషిలో మహత్తర విజయాన్ని సాధించిన తరుణంలోనే తమ ప్రియతమ నాయకుని, ప్రగాఢమైన గౌరవాభిమానాలుగల తమ ప్రధానమంత్రిని భారతీయులు కోల్పోవడం అత్యంత దారుణమైన, విషాదభరితమైన దుర్ఘటన అని కాంగ్రెసు వర్కింగు కమిటీ మొన్నఇక్కడ జరిపిన సమావేశంలో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి శ్రద్ధాంజలిఘటిస్తూ తీర్మానించింది.

తీర్మానం రెండు పేజీలు వున్నది.

పాకిస్తాన్‌తో సుస్థిరమైన శాంతి, సామరస్యాలను నెలకొల్పుకొనడానికి శక్తివంతవలేకుండా కృషి చేయాలన్న కృతనిశ్చయంతో ప్రధాని శ్రీ శాస్త్రి తాష్కెంట్ వెళ్ళారు. తాష్కెంట్‌లో ఆయన సాధించిన విజయం యావద్భారతావని సాధించిన విజయమని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లకు గౌరవప్రదమైన, న్యాయసమ్మతమైన ప్రాతిపదికపై శాంతిని సాధించడం శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రధానలక్ష్యమని, అందుచేత ఈలక్ష్యానికి అనుగుణంగా రూపొందించబడిన తాష్కెంట్ ఒప్పందం సమర్థనగా అమలు జరిగేటట్టు చూడడమే ఆయన స్మృతికి నిజమైన చిహ్నమని పేర్కొన్నారు.

పదహేను నిమిషాలు మాత్రమే నిర్వహించబడిన ఈ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అధ్యక్షత వహించారు.

ప్రధాని శ్రీ గుల్జారీలాల్‌నందా వర్కింగ్ కమిటీ సభ్యులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశానికి హాజరైనారు. తీర్మానాన్ని ఆమోదించే ముందు సమావేశంలోని వారందరు శ్రీ శాస్త్రిని సంస్మరిస్తూ నిముషంసేపు మౌనం వహించారు.

శ్రీ లాల్‌బహదూర్ నిర్యాణంవల్ల ఒక జ్యోతి అంతర్ధానమైనదని, దేశం ఒక స్వాతంత్ర్యవీరుని, శాంతిజీవుని, ఒక నాత్త ప్రధానిని, సామాన్యుని పెన్నిధిని కోల్పోయిందని తీర్మానంలో అభివర్ణించారు.

పొరుగుదేశాలతో స్నేహ సంబంధాలు నెలకొల్పుకొనడంపట్ల శ్రీ శాస్త్రి విశేష ప్రాధాన్య మిచ్చారని, నేపాల్, సింహళం బర్మాలతోగల స్నేహసంబంధాలు పటిష్ఠం కావడానికి ఆయన విశేషకృషి చేశారని తీర్మానంలో పేర్కొన్నారు.

ఉదాత్తుడైన, నిరాడంబరుడైన, అణకువ కల్గినవారిలో ఒక మహానాయకునికి, దేశం అత్యంత క్లిష్టస్థితిలోవున్న తరుణంలో ధైర్య సాహసాలతోను, దీక్షతోను, వజ్రసంకల్పంతోను ప్రజలను సమైక్యంతో ముందుకు నడిపించిన మహానాయకునికి ఈ సమావేశం జోహార్లర్పిస్తున్నదని పైతీర్మానంలో పేర్కొన్నారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఏ ఆదర్శాల కోసం, విజయంకోసం జీవించి, అనుక్షణం నాసాలో ఆ ఆదర్శాలకోసం జాతి యావత్తుతోటి కృషి చేయడమే ఆయన స్మృతికి సముచిత చిహ్నం కాగలదని తీర్మానించారు

## సోవియెట్ పౌరుల శ్రద్ధాంజలి

మాస్కో, జనవరి 15— భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అంత్యక్రియలకు సంబంధించిన వార్తలను సోవియెట్ పత్రికలు మొన్న ప్రముఖంగా ప్రచురించాయి.

తాష్కెంట్ శిఖరాగ్ర సభ జయప్రదం కావడానికి శ్రీ శాస్త్రి చేసిన మహత్తర కృషిని సోవియెట్ పత్రికలన్నీ కొనియాడినవి.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రావ్దా" ఢిల్లీ రాయబారిమైదానంలో జరిగిన శాస్త్రి సంస్మరణ సభలో సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్ ప్రసంగం పూర్తిపాఠాన్ని పత్రిక శీర్షికక్రింద ప్రచురించింది.

సోవియెట్ సైనికదళాల పత్రిక "రెడ్ స్టార్" మార్షల్ బగ్రమ్యాన్ నాయకత్వానగల సోవియెట్ రక్షణ ప్రతినిధివర్గం, మాస్కోలోని భారత రాయబార కార్యాలయంలో భారత సైనిక, నౌకాదళ వ్యవహారాల శాఖోద్యోగి బ్రిగేడియర్ హరిసింగ్‌కు శ్రీ శాస్త్రి నిర్యాణంపట్ల గాఢ సంతాపాన్ని వ్యక్తంచేసినట్టు తెలియజేసింది.

శ్రీ లాల్‌బహదూర్ అన్తమయాత్రకు తమకు తీరనిలోటుగా సోవియెట్ ప్రజలు భావిస్తున్నారని ఈ పత్రిక వ్రాసింది.

భారత ప్రధాని మృతిపట్ల తమ గాఢసంతాపాన్ని తెలుపుతూ సోవియెట్ పౌరులు నుంచి విద్యార్థుల నుంచి మాస్కోలో భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్‌కు అసంఖ్యాకంగా టెలిగ్రాంలు వచ్చాయి.

వందలాది మాస్కో పౌరులు భారత రాయబార కార్యాలయానికి వచ్చి శ్రీ లాల్ బహదూర్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.

## శ్రీమతి ఇందిరా గాంధి, మురార్జీలమధ్య పోటీజరిగే సూచన

ఏకగ్రీవంగా కొత్తనాయకుని ఎన్నిక కొరకు కాంగ్రెస్ అధ్యక్షుడు, పార్టీలోని యితర నాయకులు యత్నిస్తున్న ఇరువురి సూచనలనుబట్టి పార్టీ నాయకత్వానికి మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీల మధ్య పోటీ సంభవమని పార్టీవర్గాలద్వారా తెలుస్తున్నది.

శ్రీ నందా, శ్రీ చవాన్‌ల పేర్లను ప్రతిపాదిస్తున్న అభ్యర్థులను శ్రీమతి ఇందిరా గాంధీ బలపరిచేవలసిందిగా కోరుతున్నట్టు వారు ఈ వర్గంవారు అన్నారు.

శ్రీ మురార్జీదేశాయ్ పేరు తప్పనిసరిగా ప్రతిపాదించాలని ఆయనను బలపరచేవారు సిద్ధమయిందగా, శ్రీమతి ఇందిరా గాంధీని బలపరచేవారుకూడా ఆమె పేరును ప్రతిపాదించి తీరాలన్న కృతనిశ్చయంతో వున్నారు.

నిన్నటివరకు అంతర్మంతర్ర్ధ్వనిని కాంగ్రెసు అధ్యక్షులతో సహా పెక్కుమంది ప్రముఖ కాంగ్రెసు నాయకులు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖ కాంగ్రెసు వాదులు వచ్చి ఆయనతో చర్చలు జరుపుతూనే వున్నారు.

శ్రీ మురార్జీదేశాయ్ కూడా అనుకోకుండా శ్రీ కామరాజ్‌ను కలుసుకున్నారు.

### నాయకత్వం స్వీకరించడానికి శ్రీ కామరాజ్ వైముఖ్యం

నిన్న వర్కింగ్ కమిటీ సమావేశం తర్వాత మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కలుసుకుని పార్టీ నాయకత్వం వహించవలసిందిగా ఆయనను కోరారని తెలుస్తున్నది.

వారిలో ఒకరు తర్వాత పి. టి. ఐ విలేకరితో మాట్లాడుతూ, ఈ సూచనకు కామరాజ్ అంగీకరించలేదన్నారు.

అయితే కొత్తనాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిపించడానికి యత్నించవలసిందిగా ముఖ్యమంత్రులు ఆయనను కోరారు.

పార్టీ నాయకుని ఎన్నికను ఏకగ్రీవంగా జరిపించగలనని తాను ఆశిస్తున్నట్టు శ్రీ కామరాజ్ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ఏకాభిప్రాయ సాధనకు మీరెంతవరకు యత్నించగలరని ప్రశ్నించగా "ఢిల్లీకి దక్షిణం వరకు" అని కామరాజ్ సమాధానమిచ్చారు

నాయకత్వానికి మీ దృష్టిలో ఏవైనా పేర్లు వున్నాయా అని ప్రశ్నించగా ఏమీలేవని కామరాజ్ జవాబిచ్చారు.

"నేను ఈ విషయంలో ఇతరుల అభిప్రాయాలు మాత్రమే తెలుసుకుంటాను" అని ఆయన అన్నారు.

### పోటీకే మురార్జీ నిర్ణయం

నాయకుని ఎన్నిక జరగవలసిన జనవరి 19 వ తేదీవరకు మీ అభిప్రాయం మారదా? అని విలేకరులు ప్రశ్నించగా ఎన్నికముగిసేవరకు తన వైఖరి మారదని శ్రీ మురార్జీ జవాబిచ్చారు.

శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన్ని తాము బలపరుస్తున్నట్లు ముఖ్యమంత్రులు అతుల్యఘోష్ ద్వారా పంపిన సందేశాన్ని వివి, ఆయనతో చర్చల అనంతరం శ్రీ దేశాయ్ విలేకరుల గోష్ఠిలో పైవిధంగా అన్నారు.

మురార్జీని కలుసుకున్నవర్గాన విదేశ విలేకరులు శ్రీ అతుల్యఘోష్‌ను ప్రశ్నించగా ముఖ్యమంత్రుల నిర్ణయాన్ని తెలియజేస్తానే తాను వెళ్ళానని, ఆయన అభిప్రాయాన్ని తిరిగి తాను ముఖ్యమంత్రులకు తెలియజేయడంలేదని అన్నారు.

ఏకగ్రీవ ఎన్నిక సాధ్యమని ఇంకా మీరు భావిస్తున్నారా? అని విలేకరులు ప్రశ్నించగా, 19వతేదీ వరకు ఆ విధంగానే ఆశిస్తు ఆ లక్ష్యసాధనకే కృషి చేయగలనని శ్రీ అతుల్యఘోష్ అన్నారు.

### శ్రీమతి ఇందిరకు పశ్చిమబెంగాల్ సమర్థన

కలకత్తా, జనవరి 15 — కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి పోటీ అంటూ జరిగితే పశ్చిమబెంగాల్ శ్రీమతి ఇందిరా గాంధిని బలపరచగలదని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడిక్కడ చెప్పారు.

ఏమైనప్పటికి పార్టీ నాయకుని ఏకగ్రీవంగా ఎన్నుకొనడం సముచితమని తానుభావిస్తున్నానన్నారు.

## "నవీన చిత్రకారులు పెక్కు అజంతాలను సృష్టించాలి"

### హైదరాబాద్ సభలో మంత్రి శ్రీ నరసింహారావు ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 13—కలంకారీ పద్ధతితో వస్త్రముపై శ్రీ కె. రామమూర్తి (కోరా) చిత్రించిన తైలవర్ణ చిత్రాల ప్రదర్శనకు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పి. నరసింహారావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈప్రదర్శనను ప్రారంభిస్తూ, నవీన చిత్రకారులు అజంతాలాంటి చిత్రాలను సృష్టించాలని అన్నారు.

ఈ చిత్రాలను చిత్రించిన చిత్రకారుడు శ్రీ రామమూర్తి మద్రాసుకు చెందిన వారు ఈ తైలవర్ణ చిత్రాలకు ఉపయోగించిన రంగులన్నిటినీ శ్రీ రామమూర్తి స్వయంగా తయారు చేసుకున్నారు. వస్త్ర మూలికల జల్లరసాలు, కాఫీ, టీ డికాషన్‌లతో ఈ రంగులను వారు తయారు చేశారు. చిత్రకారుని కృషిని మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ప్రశంసించారు.

## రాష్ట్రంలో మూడు చక్కెర ఫ్యాక్టరీల ఉత్పాదకశక్తి పెంపుదలకు అనుమతి

### 19 పరిశ్రమల స్థాపన, విస్తరణకు లైసెన్సులు

హైదరాబాద్, జనవరి 15—

రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపనకు లేక వున్న పరిశ్రమల విస్తరణకు కడచిన సెప్టెంబర్ నుంచి సంవత్సరాంతంవరకు 19 లైసెన్సులను జారీచేయడం జరిగింది.

చెల్లూరు (తూర్పుగోదావరిజిల్లా) సీతానగరం (శ్రీకాకుళం). ఏటికొప్పాక (విశాఖపట్నం జిల్లా)లలోని చక్కెర ఫ్యాక్టరీల విస్తరణకు లైసెన్సులు మంజూరైనవి సీతానగరం ఫ్యాక్టరీలో 600 టన్నుల నుంచి 800 టన్నులకు మిగిలిన రెండు ఫ్యాక్టరీలలో వెయ్యి నుంచి 1500 టన్నులను దాటి ఉత్పాదక శక్తి పెరిగే విధంగా విస్తరణకు లైసెన్సులు మంజూరైనవి.

తిరుపతి, అనోలిలోని ప్రతిభిల్లులలో కడుళ్ళసంఖ్య 12 వేలనుంచి 25 వేలవరకు పెంచడానికి లైసెన్సులు మంజూరైనవి రామగుండంలో 12 వేల కడుళ్ళతో కొత్తమిల్లు స్థాపనకు కూడా లైసెన్సు మంజూరైనది.

హైదరాబాద్‌లోని ఆల్విన్స్ సంస్థ 12 వేల మరనాళ్ళను తయారుచేయడానికి, ఎవిన్‌నగర్ (హైదరాబాద్) పారిశ్రామిక వాటిలోని నాలుగు యూనిట్లు ఔషధాలు, ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్లు మొదలైనవాటి తయారీకి లైసెన్సులు పొందాయి.

ఏటా 900 టన్నుల మేరకు అనుబంధాహార పదార్థాల తయారీకి కూడా ఒక బొంబాయి సంస్థకు లైసెన్సు ఇవ్వబడింది.

కరైకాల్‌లో బుధవారంనాడు జరిగిన సర్వపక్ష సభ శ్రీ శాస్త్రి మృతికి సంతాపాన్ని వ్యక్తంచేస్తూ తీర్మానించినట్టు వార్త.

## త్యాగి రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

జమ్మూ-కాశ్మీర్‌లో అక్రమంగా ప్రవేశించిన వారి ఉదాహరణకు పాకిస్తాన్ హామీ యివ్వకుండా హాట్‌స్ప్రింగ్ రంగం నుంచి సైన్యాయుధ దళాలను ఉపసంహరించాలని కర్తవ్య చేసే బాధ్యతలో తాను భాగస్వామి కాజాలనన్నారు.

తాష్కెంట్ ప్రకటనలోని కొన్ని షరతులు 1965 వ సంవత్సరం సెప్టెంబరు నెలనుంచి ప్రభుత్వం, కాంగ్రెస్‌పార్టీ అనుసరిస్తున్న వైఖరికి అనుగుణంగా లేవని ఆయన పేర్కొన్నారు.

### ప్రభుత్వం ప్రకటన

శ్రీ మహావీర్ త్యాగి జనవరి 15వ తేదీ మధ్యాహ్నం నుంచి పునరావాస శాఖమంత్రి పదవినుంచి తప్పుకొన్నట్టు ఒకపత్రికా ప్రకటన వెలువడింది.

వర్కస్, గృహనిర్మాణ శాఖమంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా తాత్కాలికంగా పునరావాస శాఖను కూడా నిర్వహించగలరని ఈ ప్రకటన పేర్కొన్నది.

## నాయకత్వం సమస్య

(1 వ పేజీ తరువాయి)

వర్కింగ్‌కమిటీ సభ్యులు. కాంగ్రెసు నాయకులు యత్నించగలరన్నారు.

వారిలో కృషి ఫలించకపోతే కాంగ్రెసుపార్లమెంటరీపార్టీ ఈ నెల 19 వ తేదీన సమావేశమై రహస్య బ్యాలెట్‌ద్వారా కొత్తనాయకుని ఎన్నుకొన గలదన్నారు.

ఏకగ్రీవంగా నాయకుని ఎన్నికజరిగే దిశగా కృషిచేయడంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రముఖపాత్ర వహించగలరని భావిస్తున్నా ఇందుకోసం ఉపసంఘమేదీ ఏర్పాటుకాలేదని పార్టీ ప్రతినిధి వివరించారు.

కొత్త నాయకుని ఎన్నిక విషయంలో అభ్యర్థులపేర్లు ఏవీ వర్కింగ్ కమిటీ సమావేశంలో చర్చకు రాలేదని ఆయన అన్నారు.

కొత్త నాయకుని ఎన్నిక విధానాన్ని గురించి ఆ ప్రతినిధి వివరిస్తూ అభ్యర్థులు ఇద్దరికంటె హెచ్చుగా వున్న పక్షంలో మొదటి యాభై వంతులపైగా ఓట్లువచ్చిన వ్యక్తి ఎన్నిక కాగలరన్నారు.

అభ్యర్థులలో ఎవరికీ మొదటి 50 వంతుల కంటె హెచ్చుఓట్లు రాకపోతే అభ్యర్థుల జాబితానుంచి అందరికంటె తక్కువ ఓట్లు వచ్చిన వారి పేరును తొలగించి తిరిగి ఓటింగ్ తీసుకుంటారు.

మొదటి యాభైవంతులపైగా ఎవరో ఒక అభ్యర్థికి మెజారిటీ వచ్చేవరకు ఈ విధానాన్ని కొనసాగిస్తారు.

ఈ సారి అనుసరించబడబోయే ఎన్నికవిధానం గతసారి శ్రీ శాస్త్రి ఎన్నిక సందర్భంలో అనుసరించిన విధానంవంటిదేనా అన్న ప్రశ్నపై విభిన్నాభిప్రాయాలు వ్యక్తమైనవి.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సదాశివన్ మాట్లాడుతూ ఈసారి ఎన్నిక విధానం గతసారి అనుసరించిన విధానం వంటిదేనని విస్పష్టంగా పేర్కొనకపోయినా ఈ ఎన్నికను కూడా ఏకాభిప్రాయ సాధన ద్వారా జరిగే ఎన్నికగానే పేర్కొనవచ్చునన్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి లలో ఒకరైన శ్రీ కె. వి. వర్మ మాట్లాడుతూ ఈసారి ఎన్ని కలు జరిగినా గతసారి అనుసరించిన దానికి భిన్నమైనదన్నారు.

కిందటిసారి ఎన్నికలో సభ్యుల అభిప్రాయం ఎలావుందో తెలుసుకొనవలసిందని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ శ్రీ కామరాజ్‌ను కోరినదని, ఈసారి ఏకాభిప్రాయసాధన కృషిలో కాంగ్రెసు అధ్యక్షుడు ప్రముఖపాత్ర వహించినా మరింత విస్తృతంగా సంప్రతింపులు సాగగలవని అన్నారు.

ఈసారి ముందే పోటీని నివారించడం గాని, లేదా తప్పనిసరిగా పోటీ జరగాలని కోరడంగాని జరగడం లేదన్నారు.

ఏకాభిప్రాయ సాధనకు సభ్యులతో సంప్రతింపులు సాగించే సమిత్రు శ్రీయుతులు కామరాజ్, నందా, మురార్జీదేశాయ్, జగజీవన్ రామ్‌లతో వర్కింగ్ కమిటీ ఉపసంఘాన్ని నియమించిందా అని ఒక విలేకరి అడిగారు.

దీనికి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి సమాధానమిస్తూ ఇందుకు ఏ ఒక్కరిపైన బాధ్యత వుంచలేదని, ఇది కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు, ముఖ్యమంత్రుల సమష్టి బాధ్యత అని అన్నారు.

నిన్న వర్కింగ్ కమిటీ సమావేశం అయిన వెంటనే పెక్కుమంది ముఖ్యమంత్రులు శ్రీ కామరాజ్‌ను కలుసుకున్నారు.

వారిలో శ్రీయుతులు వి. పి. నాయక్, మోహన్‌లాల్ సుఖాడియా, డి. పి. మిశ్రా, కె. బి. సాహే లున్నారు.

నిన్న శ్రీయుతులు మురార్జీదేశాయ్, సి. సుబ్రహ్మణ్యం, తులసేశ్వర్, అతుల్యఘోష్‌లు కూడా విడి విడిగా శ్రీ కామరాజ్‌ను కలుసుకుని చర్చలు జరిపారు.

### పార్టీ సభ్యులకు సర్క్యులర్

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి స్థానంలో కొత్త నాయకుని ఎన్నుకొనే ని

# శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి లక్షలాది ప్రజల అశ్రుతర్పణం



శాంతివనం సమీపంలో శ్మశానవాటికకు శ్రీ శాస్త్రి భౌతికకాయంతో చేరిన బ్రహ్మాండమైన ఊరేగింపు

[పై చిత్రం] శ్రీ శాస్త్రి భౌతిక కాయంపై పుష్పగుచ్ఛాలు వేస్తున్న [illegible] గౌర వాంజలి ఘటిస్తున్న రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని [illegible]

[ప్రక్కచిత్రం] జనపథ్, నివాసంలోని గృహంలో శ్రీ శాస్త్రి భౌతిక కాయంపై పుష్పహారం వుంచుతున్న సోవియట్ ప్రధాని కోసిగిన్

[పై చిత్రం] రామలీలా మైదానంలో జరిగిన బహిరంగ సభలో శ్రీ శాస్త్రి గుణగణాలను ప్రస్తుతిస్తున్న హ్యూబర్ట్ హంఫ్రీ.

హంఫ్రీయే మరొక దృక్కోణంనుంచి

[క్రిందిచిత్రం] శ్రీ శాస్త్రి అంత్యక్రియలను దర్శిస్తున్న కోసిగిన్, రాధాకృష్ణన్, హంఫ్రీలు

## ఆఫ్ఘన్‌రాజుతో శ్రీ కోసిగిన్ చర్చలు

మాస్కో, జనవరి 15— ఆఫ్ఘన్ రాజు మహ్మద్ జహిర్‌షాలో సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్ కాబూల్‌లో నిన్నరాత్రి సంప్రదింపులు జరిపారు.

శ్రీ కోసిగిన్ కాబూల్‌లో ఎన్నిరోజు వుండేది తెలియ రాలేదు. ఇండియానుంచి మాస్కోవెడుతూ శ్రీ కోసిగిన్ నిన్న ఇక్కడకు వచ్చారు.

1964-65 లో తిరుపేంద్రం స్థాంపుల ఉత్పత్తి కేంద్రంలో 1043.93 లక్షల విలువగల స్థాంపులను, స్థాంపు పేపర్లను తయారు చేసినట్టు అధికారుల అంచనా.

## శ్రీ. శాస్త్రి అస్థి నిమజ్జన కార్యక్రమం

25వ తేదీన సంగంలో ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 15— శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అస్థి నిమజ్జన కార్యక్రమం 25వ తేదీన "సంగం" వద్ద జరుగుతుంది.

24వ తేదీన పవిత్ర అస్థికలను తీసుకుని ప్రత్యేక రైలు ఇక్కడ నుంచి అల్లాబాద్ బయలుదేరు తుంది. ఖుర్జా, తుండ్లా, యట్వా, కాన్పూర్, ఫతేపూర్, మీర్జాపూర్ మొదలయిన ప్రాంతాలలోప్రజలు తమ శ్రద్ధాంజలిని ఘటించడానికీవీలుగా రైలు ఆగుతుంది. 26వ తేదీ ఉదయం అల్లాబాద్ చేరుతుంది. 27వ తేదీన కాశీలో గంగానదిలో కూడా అస్థిని మజ్జన కార్యక్రమం జరుగుతుంది అందు వల్ల 27వ తేదీన ప్రత్యేక రైలు అక్కడికి వెళుతుంది.

## తాష్కెంట్‌లో శ్రీ శాస్త్రికి కడపటి వీడ్కోలు చిత్రం

మాస్కో, జనవరి 15— తాష్కెంట్‌లో స్వర్గీయ ఇండియాప్రధాని శ్రీ శాస్త్రి అంతిమ యాత్రకు సంబంధించిన వార్తా చిత్రాని మాస్కోలో అన్ని సినిమా హాలులలో ప్రదర్శనకు విడుదల చేశారు.

తాష్కెంట్ ప్రజలు సంతప్తహృదయులై చరమ వీడ్కోలు యిచ్చిన దృశ్యాలను చిత్రీకరించారు.

విమానాశ్రయంలో శాస్త్రి భౌతికదేహం వుంచిన శవ పేటికను ప్రధాని కోసిగిన్, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌లు విమానం వద్దకు విచారవదనాలతో మోసుకొని పోతున్న దృశ్యం హృదయాన్ని చలింప జేస్తున్నది.

ఇండియా రాయబార కార్యాలయానికి రష్యా అధ్యక్షులు, ఇతర అగ్ర నాయకులు వచ్చి సంతాపం వ్యక్తం చేసిన సన్నివేశం కూడా చేర్చారు.

కేరళ ప్రజలకు అరు ఔన్సుల నిమ్యాం దేవన్ సాధనతై జనవరి 26వ తేదీ నుంచి అమరణ నిరాహారదీక్ష ప్రారంభించడానికి నిశ్చయించుకున్నట్టు మాజీ కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ జనార్దనన్ ప్రకటించారు.

సత్యగౌరి - కాకినాడ
13-1-66 నుండి
ప్రదర్శింపబడుచున్నది.
రోజుకు 3 ఆటలు
శలవురోజులలో 4 ఆటలు

20th ELIZABETH TAYLOR
JOSEPH L. MANKIEWICZ
CLEOPATRA
RICHARD BURTON · REX HARRISON
క్లియోపాట్రా

10 వారం
జెమినీ వారి
మహత్తర తెలుగు చిత్రం
ఆడబ్రతుకు

దర్శకత్వం
దేవులపల్లి రాధాకృష్ణయ్య
సంగీతం, విశ్వనాథన్-రామమూర్తి
పాటలు, సినారె, ఆరుద్ర, శ్రీశ్రీ, [illegible]
మాటలు, ఆచార్య ఆత్రేయ
నిర్మాత
ఎస్. ఎస్. వాసన్

Printed and Published by K. L. N. Prasad at
Andhra Printers Ltd., VIJAYAWADA-2
Editor : Narla Venkateswara Rao